ప్రజలకు అందుబాటులో ఉంటూ సమయపాలన పాటించండి-ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి 4


# నిజం చెపుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక


చౌటుప్పల్ లో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేయాలి 3

సూర్యాపేట | శుక్రవారం | 02-08-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 159 | పేజీలు: 4 | వెల: రూ.1/-

# ఎస్సీ,ఎస్టీ వర్గీకరణకు సుప్రీం ఆమోదం

- ఉపకులాల వర్గీరణను సమర్థించిన ధర్మాసనం
- రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం ఉందని వెల్లడి
- ఏడుగురు సభ్యుల సిజెఐ ధర్మాసనం సంచలన తీర్పు



న్యూఢిల్లీ,ఆగస్ట్1( నిజం చెపుతాం న్యూస్ )

ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు చారిత్రక తీర్పును వెల్లడించింది. ఎస్సీల ఉపవర్గీకరణకు రాష్ట్రాలకే అధికారం ఉందని, వారికే అవకాశం ఇవ్వాలని సర్వోన్నత న్యాయస్థానం తన తీర్పులో చెప్పింది. ఎస్సీ వర్గీకరణ చెల్లుబాటుపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. ఎస్సీ వర్గీకరణ అంశంపై ఈ ఏడాది ఫిబ్రవరిలో సుప్రీంకోర్టులో 3 రోజుల పాటు విచారణ జరిగింది. వర్గీకరణ సమర్థనీయమేనని నాడు కేంద్ర ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. సుదీర్ఘ వాదనల తర్వాత ఫిబ్రవరి 8న తీర్పును రిజర్వు చేసిన సుప్రీంకోర్టు.. తాజాగా నిర్ణయాన్ని వెల్లడించింది.. విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోసం ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అవసరమని చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల ధర్మాసనం 6:1 నిష్పత్తితో తీర్పును వెల్లడించింది.. దీనివల్ల ఎస్సీ ఎస్టీలోని వెనుకబడిన ఉప కులాలకు లబ్ధి చేకూరుతుందని అభిప్రాయపడింది. వర్గీకరణతో సమానత్వానికి భంగం వాటిల్లదని.. జస్టిస్ చంద్రచూడ్ పేర్కొన్నారు. వర్గీకరణతో ఆర్టికల్ 14లోని సమానత్వ హక్కుకు భంగం వాటిల్లదు.. వర్గీకరణ అనేది ఆర్టికల్ 341/2కి ఉల్లంఘన కాదు .. ఆర్టికల్ 15, 16లో వర్గీకరణ వ్యతిరేకించే అంశాలూ లేవని తెలిపారు. ఎస్సీ, ఎస్టీల్లో క్రిమిలేయర్‌ను గుర్తించడానికి రాష్ట్రాలు.. ఒక నిర్దిష్టమైన విధానాలు తీసుకురావాలని.. జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. కాగా..వర్గీకరణపై 2 దశాబ్దాల క్రితం ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు పక్కకుపెట్టింది. ఈ క్రమంలో ఎస్సీ, ఎస్టీ

రిజర్వేషన్ల ఉప వర్గీకరణపై సుప్రీంకోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది. విద్యా సంస్థల్లో ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన రిజర్వేషన్లను ఉపవర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందని అత్యున్నత న్యాయస్థానం స్పష్టంచేసింది. ఈమేరకు 2004లో ఐదుగురు సభ్యులు ఇచ్చిన తీర్పును తాజాగా విస్తృత ధర్మాసనం పక్కనబెట్టింది. 6:1 మెజారిటీతో సీజేఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం తుది తీర్పు వెలువరించింది. తాజా తీర్పును అనుసరించి ప్రభుత్వాలు దీనిపై తదుపరి మార్గదర్శకాలు రూపొందించుకోవాలని సూచించింది. వ్యవస్థాగతంగా ఎదుర్కొంటున్న వివక్ష కారణంగా ఎస్సీ,ఎస్టీ వర్గాల వారు పైకి రాలేక పోతున్నారు. ఒక కులంలో ఉపవర్గాలు చేసేందుకు రాజ్యాంగంలోని 14వ అధికరణ అనుమతి కల్పిస్తుంది. అందుకే 2004 నాటి ఈవీ చిన్నయ్య తీర్పును మేం వ్యతిరేకిస్తున్నాం. రాష్ట్రాలు ఉపవర్గీకరణ చేసుకునేందుకు అనుమతి కల్పిస్తున్నాం' అని సీజేఐ ధర్మాసనం స్పష్టంచేసింది. అణగారిన వర్గాల వారికి మరిన్ని ప్రయోజనాలు కల్పించేందుకు రిజర్వ్‌డ్ కేటగిరీలో రాష్ట్రాలు ఉప వర్గీకరణ చేసుకోవచ్చని కోర్టు వెల్లడించింది. ధర్మాసనంలో దీనికి అనుకూలంగా ఆరుగురు న్యాయమూర్తులు తీర్పు చెప్పగా.. జస్టిస్ బేలా ఎం.త్రివేది మాత్రం ఉప వర్గీకరణ సాధ్యం కాదంటూ వ్యతిరేకించారు.ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ కోటా రిజర్వేషన్లలో 50శాతాన్ని వాల్మీకి, మజహబీ సిక్కు సామాజికవర్గాలకు తొలి ప్రాధాన్యంగా ప్రత్యేకిస్తూ 2006లో పంజాబ్ ప్రభుత్వం చట్టం తీసుకొచ్చింది. అయితే, ఎస్సీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణ చెల్లదంటూ పంజాబ్, హరియాణా హైకోర్టు 2010లో తీర్పు వెలువరించింది. ఈవీ చిన్నయ్య వర్సెస్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేసులో సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం 2004లో వెలువరించిన తీర్పును ఉల్లంఘించేలా పంజాబ్ చట్టం ఉందని హైకోర్టు అభిప్రాయపడింది. షెడ్యూల్డ్ కులాల జాబితాలోకి ఏదైనా సామాజిక వర్గాన్ని చేర్చాలన్నా, తొలగించాలన్నా పార్లమెంటుకు మాత్రమే అధికారం ఉంటుందని, రాష్ట్రాల శాసనసభలకు కాదని ఈవీ చిన్నయ్య కేసులో సుప్రీంకోర్టు 2004లో తీర్పు చెప్పింది. దాన్నే పంజాబ్, హరియాణా తమ ఉత్తర్వులో హైకోర్టు ప్రస్తావించింది. దీంతో, హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ పంజాబ్ ప్రభుత్వం అప్పట్లో సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అనంతరం దీనిపై మరో 22 పిటిషన్లు దాఖలయ్యాయి. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ కూడా ఇందులో వ్యాజ్యదారుగా ఉన్నారు. ఈ పిటిషన్లను విచారించిన అయిదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం.. 2020లో ఈ వివాదాన్ని విస్తృత ధర్మాసనానికి బదిలీ చేసింది. దీనిపై సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం ఈ ఏడాది ఆరంభంలో విచారణ జరిపి తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా ఉపవర్గీకరణ చేసుకొనేలా రాష్ట్రాలకు అనుమతినిస్తూ గురువారం కీలక తీర్పు వెలువరించింది. విచారణ సమయంలో కేంద్రం కూడా ఎస్సీ,ఎస్టీలో ఉపవర్గీకరణను సమర్థించింది. ఈ నేపథ్యంలో ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ విజయం కోసమే 30 ఏండ్లుగా పోరాటం చేస్తున్నామన్నారు. ఈ క్రమంలో చాలా మంది తమ ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. ఉద్యమాలను దెబ్బతీసే కుట్రలు ఎన్నో జరిగాయని విమర్శించారు. అయినా సహనం కోల్పోకుండా పట్టుదలతో పోరాటం చేసి విజయం సాధించామని తెలిపారు. 1994లో ప్రకాశం జిల్లా ఈదుమూడిలో వర్గీకరణ ఉద్యమాన్ని ప్రారంభించామన్నారు.



## మూడు దశాబ్దాల పోరాటానికి దక్కిన విజయం

- అమరులైన మాదిగ పోరాటా యోధలకు అంకితం
- ఈ తీర్పుతో న్యాయం మా వైపు ఉందని రుజువైంది
- పోరాటంలో సహకరించిన అందరికీ మా కృతజ్ఞతలు
- మీడియా ముందు భావోద్వేగానికి గురైన మందకృష్ణ

న్యూఢిల్లీ,ఆగస్ట్1(( నిజం చెపుతాం న్యూస్ )

: ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల ఉపవర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును మాదిగ పోరాట సమితి అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ స్వాగతించారు. కీలక తీర్పు ఇచ్చిన న్యాయమూర్తులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ విషయంలో ప్రధానమంత్రి మోదీ, హోంమంత్రి అమిత్‌షా, వెంకయ్యనాయుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఎపి సిఎం చంద్రబాబు ఇలా చాలామంది సహాయం చేశారని గుర్తు చేశారు. ఈ విజయం కోసమే 30 ఏళ్లుగా పోరాటం చేశాం. ఎందరినో ఉద్యమకారులను కోల్పోయామన్నారు. అయినా పట్టువదలకుండా ఉప వర్గీకరణ సాధించుకున్నామని అభిప్రాయపడ్డారు. ఈ ఉద్యమాన్ని నీరుగార్చేందుకు చాలా మంది ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. అయితే ఇది ఒకరి గెలుపో ఇంకొకరి ఓటమో కాదన్నారు. దళితుల అభివృద్ధి కోసం అందరూ కలిసి రావాలని మందకృష్ణ పిలుపునిచ్చారు. రానురాను ప్రభుత్వ రంగాల్లో వర్గీకరణ పరిధి తగ్గిపోతుందని అది పెంచేందుకు అందరి నాయకులు కృషి చేయాలని అభిప్రాయపడ్డారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణకు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విద్యాసంస్థల్లో ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన రిజర్వేషన్లను ఉప వర్గీకరణ చేసే అధికారం.. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందని సుప్రీంకోర్టు తీర్పును వెలువరించింది. 6:1 మెజారిటీతో సీజేఐ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం ఈ తీర్పును వెల్లడించింది. వర్గీకరణచేసే వెసులుబాటు రాష్ట్రాలకు ఉండాలని సుప్రీం స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తీర్పుపై ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ స్పందిస్తూ భావోద్వేగానికి లోనయ్యారు. మీడియా ఎదుటే ఆయన కంటనీరు పెట్టుకున్నారు. 'మా 30 ఏళ్ల పోరాటానికి న్యాయం జరిగింది. సుప్రీంకోర్టు తీర్పు న్యాయాన్ని బతికించింది. ఈ పక్రియ వేగవంతానికి ప్రధాని నరేంద్ర మోదీ చొరవ తీసుకున్నారు. వర్గీకరణ చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కు ప్రత్యేక ధన్యవాదాలు. ఈ విజయాన్ని అమరులకు అంకితం ఇస్తున్నాం. రిజర్వేషన్ల సిస్టమ్ ఇప్పుడు రెండో అడుగు వేయబోతుంది. తెలుగు రాష్ట్రాల్లో వర్గీకరణ అనివార్యం. వర్గీకరణకు సంబంధించిన జీవోలు వచ్చిన తర్వాతే ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలి. ఉద్యోగ నోటిఫికేషన్లు సరిచేసుకోవాల్సిన అవసరం ఉంది.



## శ్రీశైలం ప్రాజెక్టులోకి వరద ప్రవాహం


**పదిగేట్లు ఎత్తి నీటి విడుదల**

శ్రీశైలం,ఆగస్ట్1( నిజం చెపుతాం న్యూస్ )

ఎగువ ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద భారీగా పెరుగుతున్నది. గంట గంటకు వరద ఉధృతి మరింత పెరుగుతూ వస్తున్నది. ప్రస్తుతం ప్రాజెక్టు పది గేట్లను 15 అడుగుల వరకు ఎత్తి 3,76,670 క్యూసెక్కుల నీటిని అధికారులు దిగువకు వదులుతున్నారు. దాంతో వరద నాగార్జున సాగర్ వైపు వెళ్తున్నది. జూరాలా, సుంకేశుల జలాశయాల నుంచి డ్యామ్‌కు ఇన్‌ఎ÷-లో కొనసాగుతున్నది. శ్రీశైలం జలాశయానికి ప్రస్తుతం 3,95,162 క్యూసెక్కుల ఇన్‌ఎ÷-లో ఉండగా.. అవుట్ ఎ÷-లో 4,36,902 క్యూసెక్కులుగా నమోదైంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 884.40 అడుగులుగా ఉన్నది. జలాశయం పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 215.807 టీఎంసీలు.. ప్రస్తుతం జలాశయంలో 212.4385 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. కుడి, ఎడమగట్టులోని జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో కరెంటు ఉత్పత్తి కొనసాగుతున్నది. మరో వైపు ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో శ్రీశైలం పరిసరాలన్నీ పర్యాటకులతో కిక్కిరిసిపోతున్నాయి. డ్యామ్ అందాలను చూసేందుకు పర్యాటకులు భారీగా తరలివస్తున్నారు. దాంతో ఘాట్ రోడ్లన్నీ వాహనాలతో నిండిపోయాయి.

## ఎస్సీవర్గీకరణను స్వాగతిస్తున్నాం

- సుప్రీం తీర్పుతో సామాజిక న్యాయం గెలిచింది
- టిడిపి సామాజిక న్యాయానికి కట్టుబడి ఉంది
- రాయలసీమను రతనాల సీమగా మారుస్తా
- సాగునీటి సమస్యలు లేకుండా సంపద సృష్టిస్తా
- శ్రీశైలం పర్యటనలో ఎపి సిఎం చంద్రబాబు వెల్లడి
- స్వామి అమ్మవార్లను దర్శించుకున్న చంద్రబాబు
- కృష్ణమ్మకు జలహారతి పట్టిన సిఎం



నంద్యాల,ఆగస్ట్1( నిజం చెపుతాం న్యూస్ ) ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు సుప్రీంకోర్టు సమర్థించింది. సామాజిక న్యాయం టీడీపీ సిద్ధాంతం. 2024 ఎన్నికల్లో టికెట్ల విషయంలో సామాజిక న్యాయం పాటించాం. ఈ ప్రభుత్వం అందరిది. అందరికీ న్యాయం జరగాలి. జీరో పావర్టీ కింద ఉన్నపేదలను పైకి తీసుకు రావడమే నా లక్ష్యం. రూ.33 వేల కోట్లు ఖర్చు చేసి పింఛన్లు పంపిణీ చేస్తున్నాం. దోచుకోవడం, దాచుకోవడం, విధ్వంసం చేయడం వైసీపీ నైజం. రెండు నెలల్లో ఏమి చేశారని వైసీపీ అంటోంది. నేనేమి చేశానో ప్రజలకు తెలుసు. సిద్దేశ్వరం దగ్గర కృష్ణానదిపై బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి నీటి సమస్య పరిష్కరిస్తా అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. కర్నూలు జిల్లా సున్నిపెంటలో నిర్వహించిన 'మన నీరు-మన సంపద' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సుప్రీం తీర్పుపై స్పందించారు. సామాజిక న్యాయం, దామాషా ప్రకారం ప్రతి వర్గానికి న్యాయం చేయడం తెదేపా సిద్ధాంతం. గతంలో వర్గీకరణకు సంబంధించి ఏబీసీడీలుగా కేటగిరీ తీసుకొచ్చాను. అందరికీ న్యాయం జరగాలి. ఎన్నికల్లో టికెట్ల కేటాయింపు కూడా అలాగే చేశాం. ఈ ప్రభుత్వం అందరిది.. మీ అందరివాడిగా ఉంటా అని చంద్రబాబు తెలిపారు. గత ప్రభుత్వం నీటిపారుదల ప్రాజెక్టులను పట్టించుకున్న పాపాన పోలేదని సీఎం విమర్శించారు. ప్రాజెక్టులకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని చెప్పారు. రాయలసీమను రతనాల సీమగా మార్చే బాధ్యత తనదని చెప్పారు. సంపద సృష్టితో పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. శ్రీశైలాన్ని దివ్యక్షేత్రంగా అభివృద్ధి చేస్తామని చంద్రబాబు నాయుడు తెలిపారు. గురువారం నాడు శ్రీశైలంలో ముఖ్యమంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా సున్నిపెంటలో ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో సీఎం ప్రసంగించారు. ఏపీకి మంచి రోజులొచ్చాయని అన్నారు. రానున్న రోజుల్లో కూడా ప్రజలు మంచిగా ఉండాలని భ్రమరాంబ మల్లికార్జున స్వామిని కోరుకున్నానని చెప్పారు.

## సైబరాబాద్‌కు దీటుగా బెగరికంచ

- స్కిల్ యూనివర్సిటీతో కొత్త నగరం
- హెల్త్, స్పోర్ట్, ఇతర కంపెనీలకు హబ్‌గా మారుస్తాం
- స్కిల్ వర్సిటీ శకుస్థాపనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



రంగారెడ్డి,ఆగస్ట్1( నిజం చెపుతాం న్యూస్ )

తెలంగాణ ప్రభుత్వం మరో కొత్త నగరాన్ని నిర్మించనుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. గత పాలకులు హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌ను నిర్మిస్తే.. బెగరికంచను నాలుగో సిటీగా ఈ ప్రభుత్వం నిర్మించనుందని చెప్పారు. ఈ ప్రాంతాన్ని హెల్త్, స్పోర్ట్, ఇతర కంపెనీలకు హబ్‌గా మారుస్తామన్నారు. అనేక పరిశ్రమలను ఇక్కడి తీసుకొస్తామని ప్రకటించారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి శంకుస్థాపన సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో 57 ఎకరాల్లో రూ.150 కోట్ల వ్యయంతో వర్సిటీ నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం విలువైన భూముల్ని ప్రభుత్వానికి ఇచ్చారని, ఇక్కడ వర్సిటీ నిర్మించి అభివృద్ధి ఫలాలను ప్రజలకు అందిస్తామని చెప్పారు. యువతకు నైపుణ్య శిక్షణ ఇప్పించి.. ఉద్యోగం కల్పించే బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు. తెలంగాణ సమాజం ఎదుర్కొన్న ప్రధాన సమస్య నిరుద్యోగమని, పట్టభద్రులైన వారిని ఈ స్కిల్ యూనివర్సిటీ ద్వారా నైపుణ్యం కలిగిన వ్యక్తులుగా మార్చనున్నట్లు చెప్పారు. ఔటర్ రింగ్‌రోడ్డు, ఎయిర్‌పోర్టుతో హైదరాబాద్ రూపురేఖలు మారిపోయాయని, రంగారెడ్డి జిల్లాలో భూముల విలువ పెరిగిందని సీఎం అన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి శ్రీధర్‌బాబు, సీఎస్ శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్? హయాంలో ఓఆర్ఆర్ నిర్మించడం వల్లే ఈ ప్రాంతంలో భూముల ధరలు పెరిగాయన్నారు. రైతుల త్యాగాలకు ఫలితం ఉండాలంటే ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలన్నారు. లక్షలాదిమంది విద్యార్థులభవిష్యత్‌కు బాట వేస్తామన్నారు.

## ఎస్సీ సర్టిఫికెట్ పొందుట గురించి ...

నిజం చెపుతాం :సూర్యాపేట

దున్నపోతు ప్రసవించిందంటే దొడ్లో కట్టివేయి అన్న సామెత మన సూర్యపేట ఎమ్మార్వో ఆఫీస్ పనితీరు అలా ఉన్నది అసలు విషయానికి వస్తే ఎస్సీ సర్టిఫికెట్ పొందుట గురించి కర్పూరం ప్రణవ్వర్ధన్ కర్పూరం ప్రత్యూషవర్ధన్ తండ్రి కర్పూరం హర్షవర్ధన్ వీరు బీసీ కులానికి చెందినవారని సూర్యాపేట పట్టణ ప్రజలందరికి సు పరిచితులు వీరు సూర్యాపేట అంజలి స్కూల్లో ఏడవ తరగతి వరకు విద్యను అభ్యసించి బి సి డి కుల ధ్రువీకరణ పత్రంతో చదివి ఉన్నత చదువులకై

రిజర్వేషన్ అడ్డుపెట్టుకొని మెడికల్ సీట్ కొరకు ఎనిమిదో తరగతి నుండి తప్పుడు కుల ధృవపత్రాలతో ఎస్సీ సర్టిఫికెట్ పొంది ప్రణవ్వర్ధన్ ఎంబిబిఎస్ సీట్ రిజర్వేషన్ కోటాలో పొందడం జరిగింది ఇట్టి విషయంపై తెలంగాణ ఎస్సీ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుండమల్ల మల్లేష్ సూర్యాపేట జిల్లా కలెక్టర్ గారికి విచారణ చేపించి ఎస్సీ సర్టిఫికెట్ రద్దు పరచి ఎస్సీ కులానికి న్యాయం చేయవలసినదిగా ఆరు నెలలు క్రితం కోరనైనది అప్పుడున్న జిల్లా కలెక్టర్ వెంకట్రావు అప్పుడు ఉన్నఅడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి గారికి ఎంక్వయిరీ చేసి 30రోజులలో నివేదిక ఇవ్వవలసిందిగా ఆదేశాలు ఇచ్చినారు కానీ నేటికీ ఆరు నెలలు దాటింది ఇంతవరకి ఆ విచారణ ఎక్కడ ఏసిన గొంగడి అక్కడే ఉన్నట్టు నిమ్మకు నీరెత్తినట్టు ఉన్నది ఇప్పుడికి విచారణ కొనసాగుతుంది దీనిపై కలెక్టర్ స్పందించి విచారణ త్వరగా పూర్తి చేయవలసిందిగా కోరుకుంటూన్నారు

## నేడు భారత సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు నందు ఏడుగురు జడ్జిలతో కూడిన ధర్మాసనం ఎస్సీ వర్గీకరణ పై వెలువరించిన తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేసిన కౌన్సిలర్ చింతలపాటి భరత్ మహాజన్...



సూర్యాపేట ఆగస్టు 1 నిజం చెపుతా%శీ% న్యూస్ :

30 ఏళ్ల నాడు ఒక జాతి తమకు న్యాయంగా పొందాల్సిన హక్కుల వాటా విషయంలో జరిగిన అన్యాయానికి వ్యతిరేకంగా ఈ సమాజంలో ఎదుర్కొంటున్న అసమానతల, వివక్షలను దాటుకుంటూ తమ జాతిని జాగృతం చేసి ధర్మపోరాటానికి సిద్ధం చేసిన మహానేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఏర్పడ్డ ఎమ్మార్పీఎస్ రిజర్వేషన్ పోరాట సమితి నేడు ఏ హక్కుల కోసం పోరాడుతుందో అది సమంజసమే అని ఎస్సీ వర్గీకరణలో ఉప కులాలకు తమ జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని ఆ కల్పించే హక్కును రాష్ట్ర ప్రభుత్వాలు, ఏ రాష్ట్రాలకు ఆ రాష్ట్రాలు చట్టాలు చేసుకునే విధంగా నేడు సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పును మాదిగ మరియు ఉపకులాల జాతి భావితరాలకు భవిష్యత్తుకు ఇదొక మైలురాయని సూర్యాపేట 17 వ వార్డు కౌన్సిలర్ చింతలపాటి భరత్ మహాజన్ తెలిపారు. ఈ తీర్పు పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుతీర్పు కనుగుణంగా అన్ని ప్రభుత్వ ఉద్యోగాలలో, విశ్వవిద్యాలయాల్లో, విద్యాసంస్థల్లో రిజర్వేషన్ అమలు విషయంలో ఎలాంటి ఆలస్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఈ ఉద్యమ ప్రస్థానంలో తన బాల్యం నుంచి చూస్తూ వస్తున్న అనేక సంఘటనలు, పరిస్థితుల్ని నెమరు వేసుకుంటూ ఈ ఉద్యమానికి మద్దతు తెలిపిన సబ్బండ వర్గాల పౌర సమాజానికి, రాజకీయ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఉద్యమంలో అమరులైన వీరులను గుర్తు చేసుకుంటూ పాల్గొన్న నాయకులకి, కార్యకర్తలకి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు.

## తల్లిపాల వారోత్సవాల పోస్టర్ ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట్ ఆగస్టు 1 నిజం చెపుతా%శీ% న్యూస్ :

తల్లిపాల ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరికి తెలియజేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం కలెక్టర్ ఛాంబర్ లో పోషణ అభియాన్ లో భాగంగా తల్లిపాల వారోత్సవాల పోస్టర్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా మహిళ శిశు వికలాంగుల మరియు వయో వృద్ధుల సంక్షేమం వారి ఆధ్వర్యంలో తేదీ 1%ర్% ఆగస్టు 2024 నుండి 7%ష్ట్ర% ఆగస్టు 2024 వరకు తల్లిపాల వారోత్సవములు

అంతరాలను తొలగించి తల్లిపాల ప్రాముఖ్యతను చాటుదాం-

రాష్ట్రంలో ని ప్రభుత్వ మరియు ప్రైవేటు ప్రసూతి ఆసుపత్రులలో ప్రసవించే తల్లులకు సహకరించి తల్లిపాల ప్రాముఖ్యతను ప్రోత్సహిద్దాం

అనే నినాదముతో నిర్వహించబడుతున్నదని దీనిలో భాగంగా మహిళ గర్భం దాల్చినప్పటి నుండి ప్రసవనంతరం వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తల్లిపాల ప్రాముఖ్యత పోషకాహారం మొదలైన వాటిపై వార్డ్, గ్రామ అలాగే మండల స్థాయిలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడుతుందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా మహిళ శిశు సంక్షేమ అధికారి నరసింహారావు,షెడ్యూల్ కులాల సంక్షేమ అధికారి లత, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## శ్రీ షిరిడి సాయినాధునికి ప్రత్యేక పూజలు



రాజాపేట,ఆగస్టు1 (నిజంచెపుతాం)

ఆషాడమాసం చివరి గురువారం కావడంతో రాజపేట మండల కేంద్రంలోని మహిమాన్విత శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో గురువారం సాయంత్రం శ్రీ షిరిడి సాయినాధునికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఉదయం దీపారాధన తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టగా సాయంత్రం కాగడ హారతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులతోపాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## ఉద్యమాల దిక్సూచిలు కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి,కామ్రేడ్ హరికిషన్ సింగ్ సూర్జిత్



సిపిఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్

ఆలేరు ఆగస్టు 1 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల సీపీఎం పార్టీ ఆద్వర్యంలో సీపీఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ హరికిషన్ సింగ్ సూర్జీత్,కాచం కృష్ణ మూర్తిల వర్ధంతి సందర్భంగా ఆలేరు మండల కేంద్రం లో వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ మాట్లాడుతూ హరికిషన్ సింగ్ సుర్జిత్ మరియు కృష్ణమూర్తి భారతదేశంలో జరిగిన అనేక ప్రజా ఉద్యమాలకు దిక్సూచిగా నిలిచారని తెలంగాణ ప్రాంతంలో వెట్టిచాకిరికి,దొరల అఘాయిత్యాలకు వ్యతిరేకంగా నిలబడి పోరాటాలు నిర్మించిన వ్యక్తి కృష్ణమూర్తి అని అన్నారు.ఈ ప్రాంతంలో దొరలు వ్యవసాయ కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్న తరుణంలో,దొరలకు వ్యతిరేకంగా నిలబడి వ్యవసాయ కార్మికుల కూలీలు పెంచాలని కళారూపాల ద్వారా ప్రజలను చైతన్య పరుస్తూ ఉద్యమాలు నిర్మించారని,వారి పోరాట స్ఫూర్తి తో సమాజంలో దోపిడీకి గురవుతున్న అణగారిన వర్గాల కొరకు,దోపిడి రహిత సమాజ నిర్మాణం కోసం సీపీఎం శ్రేణులు ,అభిమానులు పనిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి సూదగాని సత్యరాజయ్య,సింగిల్ విండో మాజీ చైర్మన్ మొరిగాడి చంద్ర శేఖర్,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి జూకంటి పౌలు,మండల కార్యదర్శి వర్గ సభ్యులు నల్ల మాస తులసయ్య,పిక్క గణేష్,బొమ్మ కంటి లక్ష్మి నారాయణ,గనగాని మల్లేష్,గ్యార భాస్కర్,రాచ మల్ల సిద్దులు,దండు ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలో పెత్తనానికి కృషి చేయాలి



మునుగోడు ఆగస్టు 01 (నిజం చెబుతాం): మునుగోడు మండలం.కచలాపురం గ్రామంలో గ్రామ శాఖ సమావేశం నాగం సత్తిరెడ్డి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గురుజరామచంద్రన్ పాల్గొని వారు మాట్లాడుతూ రాబోవు స్థానిక సంస్థ ఎన్నికల్లో గతంలో లాగానే మన పట్టు నిలుపుకోవాలని స్థానిక సంస్థలలో ప్రజాప్రతినిధులను గెలిపించుకోవడానికి ప్రతి కార్యకర్త ఇప్పటినుండే కృషి చేయాలని వారు అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని ఉపాధి కూలీలకు పెండింగులో ఉన్న బిల్లులు సకాలంలో ఇవ్వాలని రైతులు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర ఇస్తూ అదనంగా క్వింటాలుకు 1000 రూపాయల బోనస్ ఇవ్వాలని వారి డిమాండ్ చేశారుఈ సమావేశంలో గ్రామ శాఖ కార్యదర్శి. చిరగొని శంకర్.సహకార దర్శులు గురజా ఎల్లయ్య పెద్ద మామిడి జానయ్య సర్పంచ్ గురజ అరుణ శాఖ సభ్యులు పాల్గొన్నారు...

## మాదిగ ఉపకులాల రిజర్వేషన్ చేయాలని సుప్రీంకోర్టు తీర్పు

-30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం ఎంతోమంది మాదిగ అమరవీరుల త్యాగఫలమే ఈ తీర్పు



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 01(నిజం చెపుతాం)

మాదిగ ఉపకులాల రిజర్వేషన్ చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రజక సంఘాల సమన్వయ కమిటీ రాష్ట కోఆర్డినేటర్ వడ్డెబోయిన శ్రీధర్ గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ..."మాదిగల రిజర్వేషన్ కల సహకారం అయినవేళ"మాదిగల చిరకాల కోరిక ఆకాంక్ష నెరవేరిన వేళ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం ఎంతోమంది మాదిగ అమరవీరుల త్యాగఫలం....మాదిగ, మాదిగ ఉపకులాల రిజర్వేషన్ చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది అని మీ పోరాటానికి నిదర్శనం అని రజక సంఘాలా తరుపున వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## చౌటుప్పల్ లో సబ్ కోర్ట్ ఏర్పాటు చేయాలని అఖిలపక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం

చౌటుప్పల్,ఆగస్టు01 (నిజంచెబుతాం):

చౌటుప్పల్ డివిజన్ లో సబ్ కోర్టు ఏర్పాటు చేయాలని రామన్నపేటలో సబ్ కోర్టును ఏర్పాటు చేస్తూ వెలువడిన జీవో 50ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో గురువారం అఖిలపక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం సిపిఎం పార్టీ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి బండారి నరసింహ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొని,మాట్లాడుతూ.. యాదాద్రి భువనగిరి జిల్లాలోని రెవెన్యూ డివిజన్లో చౌటుప్పల్ రెండవ స్థానంలో ఉందన్నారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్,కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్,బిజెపి మున్సిపల్ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ కార్యదర్శిగుణమోని వెంకటేష్,టిడిపి పట్టణ అధ్యక్షులుసుర్వి జంగయ్య గౌడ్,సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, నాయకులు పబ్బు రాజు గౌడ్,ఎండి పాషా, బూరుగు కృష్ణారెడ్డి, గుజ్జుల సురేందర్ రెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు బడుగు లక్ష్మయ్య,ముత్యాల భూపాల్ రెడ్డి,సాయిలు, ఆలే చిరంజీవి,ఐలు జిల్లా ఉపాధ్యక్షులు తడక మోహన్,సహాయ కార్యదర్శి ఎండి ఖయ్యూం,నల్ల పర్వతాలు యాదవ్, రాజపేట వెంకటేశం, బొడ్డు అంజిరెడ్డి,చెరుకు లింగస్వామి,కాసుల వెంకటేశం,డివైఎఫ్ఐ నాయకులు పల్లె మధు,యాట వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి 18వ వర్ధంతి



చౌటుప్పల్,ఆగస్టు01 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ మండల కేంద్రంలోని కందాల రంగారెడ్డి భవనంలో కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి 18 వ వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు మాట్లాడుతూ భూమికోసం,భుక్తి కోసం,పేద ప్రజల విముక్తి కోసం తెలంగాణ సాయుధ రైతంగ పోరాటంలో అలుపెరగని పోరాటం నిర్వహించిన యోధుడు కృష్ణమూర్తి అని కొనియాడారు. చిన్నతనం నుండే వామపక్ష భావజాలు అలవర్చుకొని పేదల ప్రజల సమస్యల కోసం గ్రామ గ్రామాన తిరిగి ప్రజలను చైతన్యపరచిన నాయకుడని అన్నారు.పార్టీ పటిష్టత కోసం జీవితాన్ని త్యాగం చేసిన త్యాగమూర్తి కృష్ణమూర్తి అని అన్నారు.వ్యవసాయ కూలీల సమస్యలపైకూలి పోరాటాలు నడపడంలో కీలకపాత్ర పోషించారని అన్నారు.కామ్రేడ్ కృష్ణమూర్తి ఆశయ సాధనకు కృషి చేస్తామని అన్నారు.ఈ వర్ధంతి కార్యక్రమంలో సిఐటియ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా,జిఎంపిఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నరసింహ, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధుకృష్ణ,నాయకులు బొడ్డు అంజిరెడ్డి,యాట బాలరాజు,జక్కిడి రమణారెడ్డి,తీగుళ్ల శ్రీనివాస్,బోయ యాదయ్య,మన్నె సాలయ్య,ప్రకాష్,జక్కిడి అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా కలల పండుగను జయప్రదం చేద్దాం



సమగ్ర సాంస్కృతిక విధానం కోసం పోరాడుదాం

తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్ద శ్రీనివాస్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 01(నిజం చెపుతాం)

తెలంగాణ ప్రజా నాట్యమండలి యాదాద్రి భువనగిరి జిల్లా సమితి సమావేశం జిల్లా కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షులు బుషపాక నరసింహ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్ద శ్రీనివాస్ ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్ర సాధనకై జరిగిన ప్రతి పోరాటంలో ప్రజానాట్యమండలి కళాకారులు ఆటపాట మాటలతో జనాన్ని ఉత్తేజపరిచి ప్రజా పోరు యాత్రను నడిపి తెలంగాణ రాష్ట్ర సాధనలో అగ్రగామిగా నిలిచిందన్నారు తెలంగాణలో నిజాంకు వ్యతిరేకంగా గ్రామీణ ప్రాంతంలో ప్రజలను ఒక తాటిమీద నడిపించి తెలంగాణ రైతాంగ పోరాటంలో పాల్గొనేలా సమీకరించింది

దాదాపు 400 సంవత్సరాల పైగా చరిత్ర కలిగిన హైదరాబాదు నడిబొడ్డున ఆగస్టు 7వ తేదీన తెలంగాణ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ప్రజా కలల పండుగను కళాకారులను కలుద్దాం సమగ్ర సాంస్కృతిక విధానాన్ని కోరుదాం అంటూ రవీంద్రభారతిలో పెద్ద ఎత్తున ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ సంస్కృతి కండ్లకు కట్టేలాగా కళారూపాల ప్రదర్శనలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు గారు తోపాటు తదితరులు పాల్గొంటారని తెలియజేశారు. ప్రతి నియోజకవర్గంలో మినీ ఆడిటోరియం నిర్మించాలని వృత్తి కళాకారులకు అర్హులైన వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏషాలఅశోక్ భువనగిరి పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్ ప్రజా నాట్యమండలి కళాకారులు ఇంజ హేమలత పిట్టల శంకర్ కట్ల యాదగిరి చౌదరి సోమ నరసయ్య కూర రాములు సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మహిళ ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ క్షమాపణ చెప్పాలి

తాజా మాజీ జెడ్పిటిసి తోటకూరి అనురాధ బీరయ్య

యాదగిరిగుట్ట,ఆగస్టు1(నిజంచెపుతాం) శాసనసభలో సీఎం రేవంత్ రెడ్డి



మహిళ ఎమ్మెల్యేల పట్ల అత్యంత అవమానకరంగా ప్రవర్తించారని ,ఇదేనా తెలంగాణాలో ఇందిరమ్మ రాజ్యమని మాజీ జడ్పీటీసీలు తోటకూరి అనురాధ,కర్రె కమలమ్మ, పార్టీ మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కళ్లెం స్వాతిలు అన్నారు.యాదగిరిగుట్ట పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డితో పాటు తెలంగాణ మహిళా సమాజానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.సబితా ఇంద్రారెడ్డి,సునీతా లక్ష్మారెడ్డి లు,నిత్యం ప్రజలకు సేవ చేసే గుణం వారిలో ఉందని, అలాంటి మహిళ నేతలను ఇంత చులకనగా మాట్లాడటం సిగ్గు చేటన్నారు. ఇందిరమ్మ రాజ్యమని, మహాలక్ష్మి పథమని అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ఇలా అవమాన పరిచి మాట్లడటం తెలంగాణలోని మహిళా సమాజాన్ని అంతా కించపరచడమే అని పేర్కొన్నారు. కేసీఆర్ అధికారంలో ఉన్న పదేండ్లు మహిళలకు మంచి గౌరవం ఇచ్చారని గుర్తు చేశారు.అసెంబ్లీలో మహిళ ఎమ్మెల్యేలను అవమానించిన సీఎం రేవంత్ రెడ్డి అదే అసెంబ్లీలో క్షమాపణ చెప్పాలని,లేకుంటే రాబోయే రోజుల్లో మహిళలమంతా కలిసి గుణపాఠం చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆవుల మమత సాయి,కోఆప్షన్ సభ్యురాలు రిజ్వానాయాకూబ్ తదితరులు ఉన్నారు.

# మందకృష్ణ మాదిగ కు పాలాభిషేకం



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు1(నిజం చెపుతాం).

గత 30 సంవత్సరాలుగా ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ విషయంలో అలుపెరుగని పోరాటం చేసిన శ్రీ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారి పోరాట ఫలితంగా ఈరోజు అనగా 01 ఆగస్టు 20 24 నాడు సుప్రీంకోర్టు సంచలనతీర్పు ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ విషయంలో అనుకూలంగా రాష్ట్రాలకు ఎస్సీ, ఏబిసిడి వర్గీకరణ చేసుకునే దిశగా అధికారం ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పుని స్వాగతిస్తూ ఈ 30 ఏళ్ల ఉద్యమాన్ని అలుపెరగకుండా కొనసాగించిన మాన్యశ్రీ మందకృష్ణ గారి పోరాట పటిమను ఉద్ఘాటిస్తూ ఆయనకు పాదాభివందనాలు తెలియజేస్తూ మరియు ఇట్టి ఉద్యమంలో 30 ఏళ్లుగా అన్న వెంట తోడు ఉండి పోరాడిన ప్రతి ఒక్క మాదిగ జాతి బిడ్డకు పేరుపేరునా శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం అమరులైన మాదిగ జాతి ముద్దుబిడ్డలకు నివాళులు ఘటిస్తూ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మిర్యాలగూడ 35 వ వార్డు కౌన్సిలర్ శ్రీ కొమ్ము శ్రీనివాస్

# మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం




చౌటుప్పల్,ఆగస్టు01 (నిజంచెబుతాం): రాష్ట్రాల వారీగా ఎస్సీ వర్గీకరణను అమలు చేసుకోవచ్చని సుప్రీంకోర్టులో అనుకూల తీర్పు వచ్చిన సందర్భంగా గురువారం చౌటుప్పల్ మండల కేంద్రంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఎమ్మార్పీఎఫ్ ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎఫ్ వ్యవస్థాపకులు, సామాజిక ఉద్యమ నాయకులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, టపాకాయలు పేల్చి, ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్నారు.అనంతరం విజయోత్సవ ర్యాలీ తీశారు.ఈ సందర్భంగా బోయ లింగస్వామి మాదిగ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి మందకృష్ణ మాదిగ అని, ఇలాంటి వ్యక్తి మాదిగ జాతిలో పుట్టడం మాదిగ జాతికి ఒక గొప్ప వరమని అన్నారు.ఎస్సీ వర్గీకరణ కోసం అనుకూలంగా తీర్పు ఇచ్చిన సుప్రీంకోర్టుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎఫ్ సీనియర్ నాయకులు బోయ రామ చందర్, బోయ దేవేందర్, ఊదర వెంకటేష్ మహాజన్,ఊదరి నరసింహ,సుక్క అర్జున్,బక్క శ్రీనాథ్, చింతల సాయిలు, ఊదరి నరసింహ, ఆరుట్ల లింగస్వామి దొనకొండ కృష్ణ, ఊదరి శ్రీనివాస్,ఎర్ర శంకర్,బద్రి బాలరాజు,బద్రి గాలయ్య,ఊదరి ఉపేందర్,ఊదరి శ్రీకాంత్,బోదుల గణేష్,ఎర్ర పెంటయ్య, గ్యార సుధాకర్, ఆరుట్ల యాదగిరి, దర్శనం నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ లో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేయాలి



బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఊడుగు శ్రీనివాస్ గౌడ్

చౌటుప్పల్,01ఆగస్టు (నిజంచెబుతాం):

చౌటుప్పల్ లో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేయాలని కోర్టు ముందు ధర్నా కార్యక్రమం10వ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా బార్ సోసియేషన్ అధ్యక్షులు ఊడుగు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అశాస్త్రమైనటువంటి జీవో నెంబర్ 50 రద్దు చేయాలని గత పది రోజులుగా శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తున్నామని అన్నారు.ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి సమస్య పరిష్కార దిశగా కృషి చేయాలని కోరారు. అన్ని రకాలుగా సౌకర్యాలు ఉన్నటువంటి చౌటుప్పలలో కాదని రామన్నపేటలో ఏర్పాటు చేయడం వల్ల కక్షిదారులకు అన్ని రకాలుగా ఇబ్బందులు గురవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి రాపోలు వేణు, ఉపాధ్యక్షులు తాడూరి పరమేష్,సహాయ కార్యదర్శి జిల్లా రమేష్, కోశాధికారి పి.మహిపాల్ రెడ్డి,ఎగ్జిక్యూటివ్ మెంబర్ అల్లి స్వాతి,జక్కర్తి శేఖర్,సీనియర్ న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి, ఎలమోని శ్రీనివాస్, బాల్యం వెంకట చలపతి,తడక మోహన్,ఎస్ఆర్. బిక్షపతి,వాకిటి నరసింహారెడ్డి,పి. బిక్షమయ్య,కానుగు వెంకటయ్య,పాల పరమేష్,వీరెందర్, బడుగు శ్రీకాంత్,ఎండి ఖయ్యాం పాషా, డి.శ్రీశైలం, సత్యనారాయణ, అవ్వారు చైతన్య, జ్యోతి,భరత్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం



సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 1 (నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం నారాయణపురం గత కొద్ది రోజుల క్రితం బిజెపి సీనియర్ కార్యకర్త నూతి సైదులు తల్లి నూతి నత్తమ్మ,అనారోగ్యంతో మృతి చెందారు,వారి కుటుంబాన్ని బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గూడూరు మంజునాథ్ రెడ్డి,పరామర్శించి 50 కేజీల బియ్యం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి నిరుపేదలకు నా వంతుగా సహాయ సహకారాలు చేయడానికి నేను ముందుంటానని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు వంగరి రఘు, బద్దం నరేష్,మారసాని సాయి రాపర్తి నవనీత్,బొంగు మధు, పాలకుర్ల సాయి,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ వర్గీకరణ అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పునీయడం హర్షనియం

హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి కురుమ



చౌటుప్పల్,ఆగస్టు01 (నిజంచెబుతాం):

ఎస్సీ,ఎస్టీ వర్గీకరణలో రిజర్వేషన్లను అమలు చేసేటటువంటి బాధ్యతని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేసిన సుప్రీంకోర్టు ఉత్తర్వులను సమర్థిస్తున్నామని, ఈ తీర్పుని ప్రజాతీర్పుగా గౌరవిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నామని తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు,లాయర్స్ ఫోరం పర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,చౌటుప్పల్ కోర్ట్ బార్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కుర్మ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు ఈ తీర్పు గురించి మాట్లాడుతూ భారత దేశంలో అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ఏడు సభ్యులతో ఏర్పాటైన ధర్మాసనం 6:1 నిష్పత్తితో ఎస్సీ,ఎస్టీ వర్గీకరణలో రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలను దారి చేస్తూ తీర్పుని వెలువడించడమనేది చాలా హర్షించదగ్గ విషయమని,ఈ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వాలన్నీ ఏకగ్రీవంగా ఆమోదించి బడుగు బలహీన వర్గ ప్రజలైన ఎస్సీ,ఎస్టీ వర్గీకరణను ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా అమలు చేయాలని కోరుకుంటున్నామని తెలియజేశారు.

# బీఆర్ఎస్ మహిళ ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలి



మహిళలను అవమానించడమేనా ప్రజా పాలన అంటే

బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్

రాజాపేట,ఆగస్టు1 (నిజం చెపుతాం)

శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళ ఎమ్మెల్యేల పట్ల అత్యంత అవమానకరంగా ప్రవర్తించారని, ఇదేనా తెలంగాణాలో ఇందిరమ్మ రాజ్యమని రాజపేట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ అన్నారు. రాజపేట గాంధీ చౌరస్తాలో పార్టీ శ్రేణులతో కలిసి నిరసన వ్యక్తం చేసి ముఖ్య మంత్రి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డితో పాటు తెలంగాణ మహిళా సమాజానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి ప్రస్తుతం ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులుగా రాష్ట్రానికి సేవలందించారని .రాష్ట్రంలో ఎంతో హుందాగా ఉంటు,నిత్యం ప్రజలకు సేవ చేసే గుణం వారిలో ఉందని, అలాంటి మహిళ నేతలను ఇంత చులకనగా మాట్లాడటం సిగ్గు చేటన్నారు.ఇందిరమ్మ రాజ్యమని అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ఇలా అవమాన పరిచి మాట్లడటం తెలంగాణలోని మహిళా సమాజాన్ని అంతా కించపరచడమే అని పేర్కొన్నారు. తాజా మాజీ జెడ్పిటిసి గోపాల్ గౌడ్, మండల సెక్రెటరీ జనరల్ సంధిలా భాస్కర్ గౌడ్, బెలిదే వీరేశం, రామిండ్ల నరేందర్, కాకల్ల కమలాకర్, మోత్కుపల్లి బాలకిషన్, గంధమల్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ కృష్ణమూర్తి గారి స్ఫూర్తితో భూ పోరాటాలను కొనసాగిస్తాం...



**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 01(నిజం చెపుతాం)

భాంచన్ దొర నీ కాళ్ళు మొక్కుతానన్న బక్కజిక్కిన పేదలతో బంధుకూలు పట్టించి దొరలను,జాగిరి దారులను తరిమి కొట్టి దున్నేవాడికి భూమిని పంచి వేలాది గ్రామాలను, ప్రజలను విముక్తి చేసిన నాటి తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి గారి 18వ వర్ధంతి స్ఫూర్తితో భూ పోరాటాలను కొనసాగిస్తామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ తెలియజేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భువనగిరిలోని జిల్లా కార్యాలయంలో కామ్రేడ్ కృష్ణమూర్తి గారి 18వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ...ఆనాడు కృష్ణమూర్తిగారు భూమిలేని పేదలందరికీ భూమి దక్కాలని పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి పోరాడి భూమి పంచినాడని నేడు పాలకులు అనేక చట్టాల్లో మార్పులు తెచ్చి మళ్ళీ భూస్వాములకు వివిధ రకాలుగా వందల ఎకరాల భూములను కట్టబెడుతున్నారని విమర్శించారు. నూటికి 50% పైగా పేదలకు నేటికీ సెంటు భూమి లేదని అన్నారు. ఉండడానికి ఇల్లు లేదు, దున్నుకొని జీవించడానికి సాగు భూమి లేదు, చనిపోతే బొంద పెట్టడానికి కూడా ఆరడుగుల స్థలముకు నోచుకోని నిరుబాగ్య నిరుపేదలు వేలాది మంది ఉన్నారని వీరందరికీ ప్రభుత్వాలు మిగులు భూములు పంచాలని డిమాండ్ చేశారు. మళ్లీ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తోటల పేరుతో, ఫామ్ హౌస్ ల పేరుతో వందలాది ఎకరాలు సమకూర్చుకుంటున్నారని మరి గతంలో తీసుకొచ్చిన భూ సీలింగు చట్టాన్ని ఎందుకు అమలు చేయడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కొందరేమో సెంటు భూమి లేక బాధపడుతుంటే కొందరేమో వందలాది ఎకరాలు భూమిని అనుభవిస్తున్నారని ఇది ఎట్లా కరెక్ట్ అని ప్రశ్నించారు. కామ్రేడ్ కృష్ణమూర్తి గారి స్ఫూర్తితో యాదాద్రి భువనగిరి జిల్లాలో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధానికి వ్యతిరేకంగా, మిగులు భూముల పంపకం కోసం, ఇండ్ల స్థలాల కోసం ప్రజలని సమీకరించి పోరాటాలు కొనసాగిస్తామని నర్సింహ తెలియజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొండా అశోక్ జక్కుల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసినా ఎమ్మార్పీఎస్ మండల కమిటీ



ఆలేరు ఆగస్టు 1 (నిజం చెపుతాం)

సుప్రీం కోర్టులో ఎస్సీ వర్గీరణకు అనుకూలంగా తీర్పు వచ్చినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా అలేరు పట్టణ కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి బాంబులు కాల్చి సంతోషం వ్యక్తం చేసిన ఎమ్మార్పీఎస్ మండల కమిటీ సభ్యులు.30 సం. ల పోరాట ఫలితం,ఎంతోమంది అమరుల త్యాగ ఫలితం,మాదిగ,మాదిగ ఉపకులాల చిరకాల కోరిక నెరవేరిందని ఎమ్మార్పీఎస్ ఆలేరు మండల అధ్యక్షులు బైరపాక సురేష్ మాదిగ అన్నారు.ఈ కార్యక్రమనికి జిల్లా ఉపాధ్యక్షుడు సంగి స్వామి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో కందుల స్వామి,ముద్ధేపాక రత్నాకర్, ముద్దెపాక కృష్ణ,ముద్దేపాక శ్రీను,బాకి శ్రీను,మాజీ సర్పంచ్ కిషన్,గ్యార లాజర్,జంగ జాన్,గ్యార భాస్కర్,సాంసన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకం ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మంద శంకర్



యాదగిరిగుట్ట, ఆగస్టు1(నిజంచెపుతాం)

సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ కు అనుకూలంగా తీర్పు వెలువరించిన నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో డాక్టర్ అంబేద్కర్, జగ్జివన్ రామ్ విగ్రహాలకు పులామాలలు వేసి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ.గత 30 సంవత్సరాలు సుదీర్ఘంగా మాదిగ మాదిగఉపకులాలు అందరూ కలసి మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ లను ఏ బి సి డి లుగా వర్గీకరణ చేయాలని ఎన్నో పోరాటాలు నిరసనలు ధర్నాలు రాస్తోరోకోలు చేశామన్నారు చివరికి జేలు జీవితాలు అనుభవించమని అన్నారు ఎన్నోరోజుల పోరాట ఫలితమే ఈ రోజు సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మంద శంకర్,గుట్ట మున్సిపల్ కౌన్సిలర్ బూడిద సురేందర్,జిల్లా కార్యదర్శి బూడిద జానీ, మండల అధ్యక్షులు సుంచు ప్రేమ్,పట్టణ అధ్యక్షులు ఆకారపు లక్ష్మీ నారాయణ,%శ్రీ% సీనియర్ నాయకులు గుర్రం మహేందర్, గుడెపు మధు,నర్సింగ్,మటూరి శివ, నవీన్,సుంచు బాబు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి చౌటుప్పల్ మండలం విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం

చౌటుప్పల్,ఆగస్టు01 (నిజంచెపుతాం):



భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మండలం విస్తృతస్థాయి చౌటుప్పల్ మండల అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్ అధ్యక్షతన చౌటుప్పల్ మండల పరిధి నేలపట్ల గ్రామంలోని రాయల్ ఫంక్షన్ హాల్ లో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా డా:కాసం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త పార్లమెంటు ఎన్నికలలో బిజెపి గెలుపు కోసంమరోసారి నరేంద్రమోడీ ప్రధానమంత్రి కావాలని తెలంగాణ రాష్ట్రం నుంచి ఎనిమిది మంది పార్లమెంటు సభ్యులను గెలిపించి లోక్ సభకు పంపించారని,అదే స్ఫూర్తితో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక సర్పంచ్ స్థానాలను దక్కించుకునే విధంగాప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు.జరగబోయే ప్రతి ఎన్నికలలో బిజెపి పార్టీ ప్రజాక్షేత్రంలో ముందుండి పోరాడాలని కార్యకర్తలకు ఉత్తేజాన్ని కల్పించారు. అదేవిధంగా రాష్ట్ర నాయకులు కడగంచి రమేష్ మాట్లాడుతూ ప్రతి బిజెపి కార్యకర్త ఇప్పటినుండి ప్రాణాలిక బద్ధంగా పనిచేస్తూ తెలంగాణ రాష్ట్రంలో వచ్చే శాసనసభ ఎన్నికల్లో అధికారాన్ని దక్కించుకునే విధంగా పనిచేయాలని కోరారు.ఈ సమావేశానికి హాజరైన ఇన్చార్జి కర్నాటి ధనుంజయ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో బూతు స్థాయిలో పార్టీని బలోపేతం చేస్తేనే పార్టీవిజయం సాధిస్తుందన్నారు.ఈ సమావేశంలో మునుగోడుఅసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు రమనగోని శంకర్,కార్యదర్శులు బత్తుల జంగయ్య గౌడ్,ఆలే చిరంజీవి, అధికార ప్రతినిధి కైరంకొండ అశోక్,పట్టణ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి,ఏం. భూపాల్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి ఎల్. పాండు,కోశాధికారి శ్రీధర్ నాయకులు,శ్రీను రెడ్డి, దాన్ రెడ్డి,వెంకట్ రెడ్డి, శ్రీను, వై.కృష్ణ,నూనె మాధవి,స్వప్న,రమేష్, జంగయ్య,సురేందర్ రెడ్డి రాజశేఖర్ పాల్గొన్నారు.

# సిసి రోడ్డు నిర్మాణ పనులు పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు



చౌటుప్పల్,ఆగస్టు01 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని బంగారిగడ్డ సంతోషిమాత టెంపుల్ పక్కన నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను గురువారంమున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ ఎంపీపీ చిక్క నరసింహ,ఆవుల యేసుదాస్,ఎండీ ఏజాస్,రాకేష్ రెడ్డి,కరీం,అంజయ్య తదితర కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉంటూ సమయపాలన పాటించండి-ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 1(నిజం చెపుతాం)

గత కొద్ది రోజులుగా దామరచర్ల మండలంలో విష జ్వరాలు అధికమై ప్రజలు అనారోగ్యంతో బాధపడుతుండడంతో విషయం తెలుసుకున్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి .. డి ఎం హెచ్ ఓ గారిని సంప్రదించి ఈరోజు దామరచర్ల మండల పరిధిలో గ్రామీణ వైద్యులు, మరియు అధికారులతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.. ఈ కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. వైద్యులు , అధికారులు సమయపాలన పాటించడం లేదు ఉదయం 6 గంటల వరకు ప్రారంభం అవ్వాల్సిన కార్యక్రమాన్ని 8 గంటలకు ప్రారంభం చేశారు.. లిగ్రామాల్లో ప్రజలు వ్యవసాయ పనుల రీత్యా ఉదయం 9 తర్వాత అందుబాటులో ఉండరు కావున అందరూ ఉదయం 6 గంటల వరకు వైద్య సేవలు ప్రారంభించాలి తెలియజేసాము ... నిత్యం ఎలాగో ప్రజలకు అందుబాటులో ఉండరు కనీసం ఎలాంటి క్లిష్ట సమయంలో ఐనా బాధ్యతగా ఉంటూ సమయపాలన పాటించండి అని వారి పై మండిపడ్డారు .. అలాగే ఈ విష రోగాలకు కారణమవుతున్న దోమల నివారణ ఎలా చేయాలి.. ప్రజలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అవగాహన వైద్యులు మరియు గ్రామ సెక్రటరీలు కలిసి ప్రజలకు కల్పించాలి .. అందరం కలిసి పనిచేస్తేనే ప్రజలకు సేవలు అంధించగలము అని అన్నారు... అలాగే ప్రజలు అందరూ ఈ ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని .. అలాగే విష జ్వరాల నియంత్రణలో మీరు కూడా బాధ్యతగా ఉండాలని అన్నారు..కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## రైతుల్ని మోసం చేసిన కేంద్ర బడ్జెట్ - బంటు వెంకటేశ్వర్లు



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 1(నిజం చెపుతాం). తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పిలుపుమేరకు కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ కాపీని దగ్ధం చేస్తున్న తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య 2024 25 సంవత్సరానికి ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్ రైతులను వ్యవసాయ రంగాన్ని పూర్తిగా మోసం చేసే విధంగా ఉన్నది వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్ట పెట్టేందుకు పూనుకున్నది రైతు వ్యతిరేకంగా ఉన్నా బడ్జెట్ను సహావరించాలని తెలంగాణ రాష్ట్ర రైతుసంఘ నాయకులు డిమాండ్ చేసినారు ................ . కేంద్ర ప్రభుత్వం మోసపూరిత వైఖరిని నిరసిస్తూ ఈరోజు మిర్యాలగూడ మండలం యాదగిరి పల్లి గ్రామంలో రైతులను కలుపుకొని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ను కాపీలను దగ్ధం చేయటం జరిగిందని వారన్నారు రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవే చెందుతూ ఈ బడ్జెట్ పూలుకోలేదు పైగా ఎరువులు ఇస్తున్న సబ్సిడీలో కోత పెట్టేందుకు పూనుకున్నది అని వారు పేర్కొన్నారు 14 వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధరలను పెంచామని ఆర్థిక మంత్రిగారు ప్రకటించారు కానీ స్వామినాథను కమిటీ సిఫారసును ప్రకారంగా రైతులు పెట్టిన పెట్టుబడికి 50% కలిపి మద్దతు ధర నిర్ణయించాలని కొనుగోలు చట్టబద్ధత కల్పించాలని వారన్నారు కార్పొరేట్లకు లక్షల కోటు రాయితీలు ఇస్తూ ప్రభుత్వం దేశంలో సగం మందికి పైగా ఉపాధి చూపిస్తుందని వ్యవసాయ రంగానికి నిధులు కేటాయించేందుకు కూడా సిద్ధం కావడం లేదని రుణమాఫీ ప్రస్తావని తీసుకురాలేదని వారన్నారు అన్నారు కేంద్రంలో ప్రవేశ పెట్టిన మూడు నల్ల చట్టాలను పూర్తిస్థాయిలో రద్దు చేయాలని వారన్నారు తెలంగాణ రాష్ట్రానికి విభజన హామీలు ఏ ఒక్కటి అమలు చేసేందుకు పూలుకోలేదని వారన్నారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు ఎర్రబోతు పద్మ రైతులు కన్న కంటి శీను బంటు రామస్వామి టీ లక్ష్మయ్య వెంకన్న రవి నాగయ్య బిక్కం సాబ్ గువ్వల వెంకటయ్య చింతమల రాములు రవీంద్ర చారి తదితరులు పాల్గొన్నారు

## శీతల తండ లో తల్లిపాల వారోత్సవాలు



తిరుమలగిరి( సాగర్) ఆగస్టు 1(నిజం చెప్తాం న్యూస్)

. గురువారం శీతల తండలో తల్లిపాల వారో. త్సవాల సందర్భంగా ఏ ఎన్ ఎం కే సరిత మాట్లాడుతూ బాలింతలకు మరియు గర్భిణీలకు తల్లిపాల గురించి వివరించడం జరిగింది.. గర్భిణీ స్త్రీలు మంచి పౌష్టికాహారం ఆకుకూరలు, కూరగాయలు, గుడ్లు, పాలు, దుంపలు ఆహారంగా తీసుకోవాలని మరియు బాలింతలు పుట్టిన బిడ్డకు గంటలోపే తల్లి ముర్రుపాలు పట్టిస్తే ఎన్నో లాభాలు ఉంటాయని తద్వారా శిష్యుల రోగ నిరోధక శక్తి పెరిగి సంపూర్ణంగా ఆరోగ్యంగా ఉంటారని బాలింతలకు సూచించడం జరిగింది. అంగన్వాడి టీచర్ సుజాత పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



మునుగోడు ఆగస్టు 01(నిజం చెపుతాం) :మునుగోడు మండలం చికటిమమిడి గ్రామంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ద్వారా మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు లబ్ధిదారులైన మేకల అంజిరెడ్డి, జీడిమెట్ల రాజేశ్వరి, పగిలి రమేష్, దేశరాజు వెంకటేశ్వరరావులకు సీఎం రిలీఫ్ పండు చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, మాజీ సర్పంచ్ తాడికొండ సైదులు, పాలకూరి యాదయ్య, వైఎస్ ఎంపీపీ అనంత స్వామి, మాధగోని రాములు, శిరస్సు మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు...

## సి.యం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తూ నిరసన మరియు దిష్టిబొమ్మ ఊరేగింపు.. -బి ఆర్ ఎస్



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 1 (నిజం చెపుతాం)

తెలంగాణ ఆడబిడ్డలు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ మహిళా శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డిల పైన ముఖ్యమంత్రి చేసిన నీచమైన వ్యాఖ్యలకు నిరసనగా భగ్గుమన్న మిర్యాలగూడ బి ఆర్ ఎస్. రేవంత్ రెడ్డి వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ ఆడబిడ్డలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ నిరసనగా మిర్యాలగూడ పట్టణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ ఊరేగించిన మిర్యాలగూడ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు. నిన్న జరిగినటువంటి అసెంబ్లీ సమావేశంలో సీనియర్ మాజీ మంత్రివర్యులు,ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినటువంటి మహిళా ఎమ్మెల్యే, ప్రస్తుత మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీమతి. సబితా ఇంద్రా రెడ్డి గారిపై సభలో ఇష్టానుసారంగా కించపరిచే విధంగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి అలాగే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలకు గాను ఈరోజు మిర్యాలగూడ నియోజకవర్గ పరధిలో మిర్యాలగూడ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జ్ %డ% మాజీ ఎమ్మెల్యే శ్రీ. నల్లమోతు భాస్కర్ రావు గారి ఆధ్వర్యంలో నిరసన తెలిపి సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను ఊరేగించడం జరిగింది. ఈ యొక్క నిరసన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి, మాజీ రైతు బంధు జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, తాజా మాజీ జెడ్పీటీసీ అంగోతు లలిత హాతీరాం నాయక్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎండి. ఇలియాస్, మాజీ జిల్లా బి ఆర్ ఎస్ మహిళా నాయకురాలు ఎండి. షెహనాజ్ బేగం, బి ఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి ఎండి. షోయబ్, మహిళా కౌన్సిలర్లు కుర్రా చైతన్య, తిరుమలగిరి స్వర్ణలత వజ్రం, పట్టణ బి ఆర్ ఎస్ మహిళా అధ్యక్షురాలు %డ% కార్యదర్శి పెంద్య0 పద్మ, కోదాటి రమా, సీనియర్ నాయకులు సందేశీ ఆంజనేయ రాజు, మన్నెం శ్రీనివాస రెడ్డి, పల్నాటి జానకి రెడ్డి, రమావత్ చంటి, మాలవత్ రవీందర్ నాయక్, నరేష్, అయిలేని రామకృష్ణ, ఫయాజ్, గుర్రాల శ్రీకాంత్, నల్లగ0తుల నాగభూషణం, రాంబాబు, లావూరి శ్రీను నాయక్, ధనావత్ శంకర్ నాయక్, బచ్చు సాయన్న, దుర్గా ప్రసాద్, బి ఆర్ ఎస్ కార్యకర్తలు, బి ఆర్ ఎస్ పార్టీ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రధాని మోడీ- పెదమాం భరత్



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 1(నిజం చెపుతాం). గత ఎంతో కాలంగా వర్గీకరణ కోసం ఎదురుచూస్తున్న ఎస్సీ ఉపకులాల కు ఎన్నికల సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ గారు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నారని బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పెదమాం భరత్ అన్నారు ఈరోజు సుప్రీంకోర్టు వర్గీకరణకు అనుకూలంగా ఇచ్చిన తీర్పు సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎస్సీ ఉప కులాల వర్గీకరణకు ఉన్న అడ్డంకులు తొలిగేలా ఏడుగురు సభ్యులతో కొంతకాలం క్రితం కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని ఆ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా నేడు సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం సంతోషకర విషయం అని గత 30 ఏళ్లుగా వర్గీకరణ కోసం పోరాడుతున్న మందకృష్ణ మాదిగ పోరాటానికి మరియు ఎస్సీ ఉపకులాలకు ఎంతో కాలంగా ఉన్న వర్గీకరణ సమస్య పరిష్కారం అవుతున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు మరియు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రధాని నరేంద్ర మోడీ గారికి ధన్యవాదాలు తెలిపారు

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ టేకుమట్ల నగేష్ జన్మదిన వేడుకలు



ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో

సంస్థాన్ నారాయణపురం,ఆగస్ట్1 (నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మునుగోడు నియోజకవర్గం కన్వీనర్ టేకుమట్ల నగేష్,జన్మదిన వేడుకలు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఆధ్వర్యంలో ఘనంగా చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పరిధిలో కాంగ్రెస్ ప్రభుత్వ కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు విస్తృతంగా శిరోవేస్తున్న నగేష్,ను అభినందించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ల సంఘం ఫోరం అధ్యక్షులు అమ్మనబోయిన లింగయ్య యాదవ్,నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి,గట్టుపల్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రావుల రమేష్ రవి,యువజన నాయకులు జంగిడి నాగరాజ,గంజి ఎన్నారెడ్డి,చిలువేరు వేణు, తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఎన్నికల సమీక్షా సమావేశం



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 1(నిజం చెపుతాం)

మిర్యాలగూడ పట్టణం రాజీవ్ భవన్ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతన నూకల వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షతన యూత్ కాంగ్రెస్ ఎన్నికల సమీక్షా సమావేశంలో పాల్గొన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ వార్డ్ కౌన్సిలర్లు, ఇన్చార్జిలు, మాజీ సర్పంచులు లతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టాన పెద్దలు ఏ నిర్ణయం తీసుకున్నా దానికి తామంతా కట్టబడి ఉంటామని ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది.

## తెలుగు హిందీ సోషల్ అధ్యాపకులను నియమించాలని ధర్నా -ఎస్ఎఫ్ఐ



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు1(నిజం చెపుతాం)

మిర్యాలగూడ పట్టణంలో ప్రభుత్వ గౌట్ పాఠశాలకు తెలుగు, హిందీ, మరియు సోషల్ అధ్యయనాల టీచర్లను తక్షణమే నియమించాలని ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో %=ఋా% కార్యాలయం ముందు ధర్నా జరిగింది. ఈ ధర్నా ద్వారా ఎస్ఎఫ్ఐ సభ్యులు పాఠశాలలో టీచర్లు లేనందున విద్యార్థులు తగిన విధంగా విద్యను అందుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వారు మండిపడ్డారు. తెలుగు, హిందీ, మరియు సోషల్ అధ్యయనాల టీచర్లు లేకపోవడంతో పాఠశాలలో విద్యార్థులకు పూర్తిస్థాయి పాఠాలు అందడం లేదని, ఇది వారి భవిష్యత్తుకు హాని కలిగించవచ్చని ఎస్ఎఫ్ఐ నాయకులు పేర్కొన్నారు. ఈ విషయంపై వెంటనే చర్యలు తీసుకొని టీచర్లను నియమించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ ధర్నా ద్వారా ఎస్ఎఫ్ఐ విద్యార్థుల ప్రయోజనాలను కాపాడేందుకు, వారికి మంచి విద్యను అందించేందుకు వెంటనే ఉపాధ్యాయులను నియమించాలని లేకుంటే ధర్నా ఉధృతం చేస్తామని హెచ్చరించారు

## మార్కెట్లోకి వస్తున్న నకిలీ విత్తనాలను గుర్తించి నియంత్రించాలి -సుకెత అన్వేష్ రెడ్డి



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు1(నిజం చెపుతాం).

రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ రైతుల సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సమయంలో ఏ విత్తనములు వాడాలి ఏ ఎరువులు వాడాలి అనే విషయాన్ని వారితో చర్చించి ఉన్నతాధికారులతో మాట్లాడడం జరిగింది. మార్కెట్లోకి వస్తున్నటువంటి నకిలీ విత్తనాలని పసిగట్టి వాటిని నిర్మూలించాలని అధికారులను సూచించారు. రైతు ఈ దేశానికి వెన్నుముక లాంటి వ్యక్తి రైతు మంచిగా ఉంటే దేశం పచ్చగా ఉంటుందని ఆయన రైతుల ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. గిడ్డంగుల సంస్థలను ఎరువుల సంస్థలను పర్యవేక్షించడం జరిగింది..ఈ కార్యక్రమం లో డిసిసి అధ్యక్షులు కెతావత్ శంకర్ నాయక్ గారు, నల్గొండ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి గారు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి గారు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిళ్ల శ్రీనివాస్ గారు, తమ్ముడబోయిన అర్జున్ గారు , తలకొప్పుల సైదులు గారు, దామరచర్ల మండల అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ గారు,కౌన్సిలర్లు14 వ వార్డు కౌన్సిలర్ గంధం రామకృష్ణ గారు,20 వ వార్డు కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి గారు, బత్తుల సాయి ప్రసన్న గారు,సంబంధిత ఆఫీసర్లు %ఎష్ట్ర%.కృష్ణవేణి గారు, సంధ్యారాణి గారు, ఆదినారాయణ రెడ్డి గారు, వినయ్, నరసింహారెడ్డి గారు, ఇతర ఆఫీస్ సభ్యులు మరియు వార్డు ఇన్చార్జులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది

## నూతన పంచాయతీ సెక్రటరీగా ధనావత్ ఝాన్సీ



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు1(నిజం చెపుతాం).

నూతనంగా బాధలాపురం గ్రామ పంచాయతీ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరిస్తున్న ధనావతు ఝాన్సీ స్వాగతం పలుకుతున్న కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు గాదేనబోయిన హరితెజాకృష్ణ గౌడ్ గ్రామ పెద్దలు మరియు గ్రామ అంగనవాడి టీచర్ గడపంగి సునీత ఆశ వర్కర్ అవురెళ్ళ రాణి సిబ్బంది ఆమె మాట్లాడుతూ బాధలపురం డెవలప్మెంట్ కోసం తన వంతుగా ఊరు అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని గ్రామ పెద్దలు యువకులు సాహసాకరం అందిస్తే బాధల పురం గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆమె వెల్లడించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బేగంపేట హై స్కూల్ కి బ్యాండు అందజేసిన సామాజికవేత్త జెల్లా పరమేష్ గౌడ్



రాజాపేట,ఆగస్టు1( నిజం చెపుతాం) రాజపేట మండలం బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కి సామాజికవేత్త జెల్లా ఫౌండేషన్ చైర్మన్ పరమేష్ గౌడ్ గురువారంబ్యాండు,డ్రమ్స్ అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభ మరియు అధ్యాపకులు పరమేష్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు నగేష్,సుధగాని రాజు, శిఖ కృష్ణ, నరేష్, కమలాకర్,ప్రసాద్,బాలస్వామి, గణేష్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సాయిదాస్ కు నివాళులు అర్పించిన నల్లమోతు భాస్కర్ రావు



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 1(నిజం చెపుతాం)

మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ గ్రామానికి చెందిన కేతినేని సాయిదాస్ గాయి నిర్యాణం అదే గ్రామములో గల కె ఎస్ ఏ గార్డెన్స్ లో జరిగినది. సాయిదాస్ నిర్యాణానికి మిర్యాలగూడ మాజీ శాసన సభ్యులు శ్రీ. నల్లమోతు భాస్కర్ రావు గారు మరియు తిప్పన విజయసింహ రెడ్డి గార్లు పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. వారి వెంట దామరచర్ల తాజా మాజీ జెడ్పీటీసీ అంగోతు లలిత హాతీరాం నాయక్, భోగవిల్లి వెంకటరమణ చౌదరి, వీటి డెయిరీ సత్యనారాయణ, శ్రీరామ్ మరియు సాయిదాస్ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

నిజం చెపుతాం
Nijam Cheputham తెలుగు దినపత్రిక



## ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి బీజెపి అధ్యక్షులు దాచేపల్లి రాజు



రాజపేట, ఆగస్టు 1( నిజంచెపుతాం) ఏలాంటి షరతులు లేకుండా రుణమాఫీ అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ రాజాపేట మండల అధ్యక్షులు దాచేపల్లి రాజు అన్నారు. గురువారం రాజపేటలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఏడు నెలలు గడిచినప్పటికీ నూతన రేషన్ కార్డులు ఇవ్వకుండా కాలయాపన చేయడం వల్ల సంక్షేమ పథకాలు ప్రజలు నష్టపోతున్నారు. వెంటనే నూతన రేషన్ కార్డులు ఇవ్వాలని, ఎలక్షన్స్ కు ముందు పాస్ పుస్తకం ఉన్న ప్రతి రైతుకు రెండు లక్షలు రుణమాఫీ చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గాండ్ల నర్సింగరావు, టౌన్ ఇంచార్జ్ చలమలపల్లి లక్ష్మణ్ కిసాన్ మోర్చా సీనియర్ నాయకులు కృష్ణ మాజీ ఉపసర్పంచ్ బూరుగు శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు ప్రారంభమైన నేత్ర పరీక్షలు



పార్వతీపురం ఆగస్టు 1, (నిజం చెపుతాం ప్రతినిధి) : రాష్ట్ర వ్యాప్తంగా గురువారం నుండి పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలు కార్యక్రమం లో భాగంగా జిల్లాలో ప్రారంభమైన ప్రభుత్వ మరియు ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ విజయ పార్వతి ఆదేశాల మేరకు జిల్లా అందత్వ నివారణ అధికారి డాక్టర్ సుకుమార్ బాబు ఆధ్వర్యంలో జిల్లాలో పనిచేస్తున్న నేత్ర వ్కైద్య అధికారులు, నేత్ర వ్కైద్య సహాయకులు ద్వారా నేత్ర పరీక్షలు చేస్తున్నట్లు, ఈ రోజు జిల్లాలో ఎనిమిది పాఠశాలల్లో నేత్ర పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమం రెండు నెలలు పాటు నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా అందత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి డా. జీరు నగేష్ రెడ్డి తెలిపారు. దృష్టి దోషం వున్న విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా కళ్ళజోల్లు పంపిణీ చేస్తామని అలాగే నేత్రాలకు సంబంధించి ఎటువంటి శస్త్ర చికిత్సలు ( మెల్లకన్ను, గాయాల వలన వచ్చే కేటరాక్ట్) అవసరమైతే వారికి ఉచితంగా ప్రభుత్వ మరియు కార్పొరేట్ ఆసుపత్రులలో చికిత్సలు చేయనున్నట్లు తెలిపారు.

## కృష్ణమూర్తి సేవలు ను గుర్తించి సన్మానించిన ఐఆర్పి డబ్ల్యూ ఏ డైరెక్టర్ పి.కె. ప్రకాష్




పార్వతీపురం ఆగష్టు 1, ( నిజం చెపుతాం ప్రతినిధి) : పార్వతీపురం టౌన్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కోమిరి కృష్ణమూర్తి (హెడ్ కానిస్టేబుల్-1273) చేస్తున్న సేవలకు మెచ్చి పార్వతీపురం మన్యం జిల్లా ఐఆర్పి డబ్ల్యూ ఏ డైరెక్టర్ పి.కె. ప్రకాష్ ఆధ్వర్యంలో దుస్సాలువా కప్పి, మెమెంటో అందజేసి అత్యంత ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మెన్ మంచిపల్లి శ్రీరామ మూర్తి , వైద్యులు యాల్ల. వివేక్, రెడ్ క్రాస్ సభ్యులు జనార్ధన్, శ్రీనువాసు రావు,నిరాశ్రయుల వసతి గృహ సిబ్బంది గణేష్, జానీ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ సీఎం ని కలిసినా అనంతపురం ఎమ్మెల్యే




.శ్రీ సత్యసాయి జిల్లా, మడకశిర నియోజకవర్గం, గుండుమల గ్రామంలో నేడు సామజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి స్వాగతం పలకిన అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ గారులి

అనంతరం ఉమ్మడి అనంతపురం జిల్లా శాసనసభ్యులు, టీడీపి నాయకులతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి కార్యక్రమాలలో పాల్గొన్న అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ గారు...



అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే గౌరవనీయులు దగ్గుపాటి వెంకటేశ్వర్ ప్రసాద్ అన్నగారి ఆదేశాల మేరకు పెన్షన్ పంపిణీ లో భాగంగా స్థానిక 12వ డివిజన్ పరిధిలోని సచివాలయ సిబ్బందితో కలిసి పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో 12వ డివిజన్ తెలుగుదేశం నాయకులు కౌడికి మధు , గోపాల్, కొండన్న, మళ్ళీ, పమ్మి తెలుగుదేశం కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది



)అనంతపురం అర్బన్ హౌసింగ్ బోర్డ్ కాలనీ నందు ఒకే కుటుంబానికి చెందిన చెవిటి మూగ వాళ్ళు అయినటువంటి ఆరు మంది కుటుంబ సభ్యులకు నేడు ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ గారి చేతులు మీదుగా అక్షరాల 36 వేల రూపాయలు పెన్షన్ అందించడం జరిగింది...

## విద్యార్థులు తొలిమెట్టు లోనే లక్ష్యాన్ని ఎంచుకోవాలి. .. ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర



పార్వతీపురం ఆగష్టు 1, ( నిజం చెపుతాం ప్రతినిధి) : విద్యార్థులు బాగా చదువుకుంటేనే జీవితం లో ఉన్నత స్థాయి లో ఉండే అవకాశం ఉంటుంది అని ఎమ్మెల్యే విజయ చంద్ర అన్నారు. పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రభుత్వం అందజేసిన నోట్ పుస్తకాలు, బ్యాగులను అందజేశారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుకుంటే మంచి ఉద్యోగం సంపాదించి వారి కుటుంబం మొత్తం ఆర్థికంగా నిలదుక్కునేందుకు అవకాశం ఉంటుందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో విద్యార్థులకు నాణ్యమైన విద్య ఇతర సౌకర్యాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని పేర్కొన్నారు. గత వైకాపాలనలో ఇంటర్ విద్యార్థులకు పుస్తకాలు అందించిన పరిస్థితి లేదని పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తక్షణం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలతో పాటు నోట్ పుస్తకాలు బ్యాగులు అందించేందుకు చర్యలు చేపట్టారని వాటిని అందించడం చాలా ఆనందంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామారావు, ఉపాధ్యాయ సిబ్బంది, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## డిప్యూటీ డిఎంహెచ్ఓగా జగన్మోహన్ రావు

పార్వతీపురం, ఆగస్టు 1(నిజం చెపుతాం ప్రతినిధి) : డిప్యూటీ డిఎంహెచ్ఓగా డా. టి. జగన్మోహన్ రావు గురువారం బాధ్యతలను చేపట్టారు. ఇంత వరకు డా. జగన్మోహన్ రావు జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ (డిఐఓ) గా, జిల్లా మలేరియా అధికారిగా (డిఎంఓ) జిల్లాలో సేవలందించారు. పార్వతీపురం మన్యం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కె. విజయ పార్వతి ఆదేశాల మేరకు గురువారం పార్వతీపురం మన్యం జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓగా బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా డా. జగన్మోహన్ మాట్లాడుతూ గిరిజనులకు ప్రభుత్వం నిర్దేశించిన ఆరోగ్య కార్యక్రమాల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందేలా మరియు సాధించవలసిన లక్ష్యాలను ముందంజలో తీసుకుపోవడానికి కృషి చేస్తానని చెప్పారు. జిల్లా ప్రాథమిక వైద్యుల సంఘం అధ్యక్షులు డా. పి ఎల్ రఘుకుమార్, వైద్యాధికారులు, సిబ్బంది అభినందనలు తెలియజేశారు.



## పెన్ పహాడ్ నూతన ఎంపీఓగా సంజీవయ్య



పెన్ పహాడ్ ఆగస్టు 1 నిజం చెపుతాం:

పెన్ పహాడ్ మండల నూతన ఎంపీవోగా దాసరి సంజీవయ్య గురువారం బాధ్యతలు స్వీకరించినారు. వీరు గతంలో ఆత్మకూర్ ఎస్ మండల ఎంపీవోగా విధులు నిర్వహించి బదిలీపై పెన్ పహాడ్ ఎంపీఓగా విచ్చేసినారు. మరియు పెన్ పహాడ్ నూతన సూపరింటెంటుగా బాధ్యతలు స్వీకరించిన జి ప్రసాద్ వీరు ఆత్మకూరు ఎస్ నుండి బదిలీపై వచ్చినారు. పెన్ పహాడ్ మండల సూపరెంటెడ్ గా విధులు నిర్వహించిన వలియాద్ బేగం జిల్లా పరిషత్ కార్యాలయానికి బదిలీపై వెళ్ళినారని ఎంపీడీవో జన్జనాల వెంకటేశ్వరరావు తెలిపినారు.

## సమస్యల పరిష్కారం కోరుతూ ఎంపీడీవోకి వినతిపత్రం



వినుకొండ ఆగస్టు 1 (నిజం చెపుతాం) శ్రీ భ్రమరా జెనిత్ సిటీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఓనర్స్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ఎంపీడీవో నరసయ్య, చీకటికల పాలెం పంచాయతీ కార్యదర్శి రమేష్ కు గురువారం వినతిపత్రం పత్రం అందజేశారు. జెనిత్ సిటిలో త్రాగునీరు, పారిశుధ్య నిర్వహణ, సౌకర్యాల కల్పనపై యాజమాన్యానికి లిఖితపూర్వకంగా వినతి పత్రం అందజేశారు. జెనిత్ సిటీ యాజమాన్యం తమ పట్ల కక్ష సాధింపుగా వ్యవహరిస్తున్నారని ఓనర్ సొసైటీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షురాలు ఏ రజిని, కోడూరి శేషగిరిరావు, భువనాసి శ్రీనివాసరావు, రఘు తదితరులు పాల్గొన్నారు.

## యస్ సి వర్గీకరణపై సుప్రీం తీర్పు పై హర్షం వ్యక్తం చేసిన యం ఆర్ పి యస్



మందకృష్ణ మాదిగ, ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటాలకు పాలాభిషేకం

30 సంవత్సరాల పోరాట పలితం ఈ విజయం

22 మంది మాదిగ అమరవీరుల త్యాగఫలితం

వినుకొండ రూరల్ ఆగస్టు 1 (నిజం చెపుతాం) యస్ సి వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వటం పట్ల వినుకొండ ఎంఆర్పిఎస్, ఎంఈఎఫ్ ఎంఎస్ఎఫ్ నాయకులు అంబేద్కర్ విగ్రహం సెంటర్లో మందకృష్ణ మాదిగ, ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ అన్న మరియు యం ఆర్ పి యస్ అనుబంధ సంఘాల 30 సంవత్సరాల పోరాట పలితంగా ఈ విజయం దక్కిందన్నారు. 22 మంది మాదిగ అమరవీరుల త్యాగఫలితం ఈ విజయం అని కొనియాడారు. మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ అన్నకి ఈ పోరాటంలో భాగస్వాములైన యం ఆర్ పి యస్ అనుబంధ సంఘాల నాయకులకు కార్యకర్తలకు ప్రతిఒక్కరికీ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ తరుపున మరియు ఎమ్మార్పీఎస్ ఎం ఈ ఎఫ్ అనుబంధాల సంఘాల తరపున అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఎంఈఎఫ్ నాయకులు నియోజకవర్గ ఉపాధ్యక్షులు మాచర్ల బుజ్జి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేయడంలో తమ వంతు పూర్తి సహకారాన్ని అందించిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, అమిత్ షా కి, కిషన్ రెడ్డికి వెంకయ్య నాయుడుకి ఈ విజయంలో వాదించిన లాయర్ లందరికీ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి ఆనందం పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పళ్ళమీసాల దాసయ్య, దాసరి కోటేశ్వరరావు, సంపెంగుల ప్రసాద్, కొమ్ము మరియబాబు, రాజశేఖర్, అప్పారావు, మంద వెంకటరావు, ఆశీర్వాదం, దాసరి చిన్న, కోటేశ్వరావు, ఎం ఎస్ ఎఫ్ నాయకులు నేలపట్ల శ్యాం ప్రసాద్ ఎం ప్రసాద్ , కన్ని నాగార్జున యూనివర్సిటీ స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు రావినూతల ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

## నాసిరకంగా జరుగుతున్న N S P కాలువ లైనింగ్ పనులు వెంటనే నిలిపివేయాలి : ప్రజా కళాకారుడు బాదె నరసయ్య



చింతలపాలెం, ఆగస్టు 1(నిజం చెపుతాం) :

చింతిర్యాల మేజర్ కాలువ పరిధిలో పీక్లా నాయక్ తండా దగ్గర జరుగుతున్న ఎన్.ఎస్.పి కాలువ లైనింగ్ పనులు అత్యంత నాసిరకంగా జరుగుతున్నాయని ప్రజా కళాకారుడు బాదె నరసయ్య మరియు ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నాయకులు సోమగాని నరేందర్ గౌడ్ లు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం కాలువ లైనింగ్ పనులను పరిశీలించి మాట్లాడారు. నీటిపారుదుల శాఖ అధికారుల సమక్షంలో జరగాల్సిన పనులు, ప్రైవేటు వ్యక్తుల ఆధ్వర్యంలో జరుగుతున్నాయని, నాణ్యతతో జరగాల్సిన పనులు నాసిరకంగా జరుగుతున్నాయని, కాలువ అడుగుభాగం సమానంగా చేయకుండా ఎగుడుదిగుడుగా చేస్తున్నారని, కొన్నిచోట్ల ప్యాచులు ప్యాచులుగా పనిచేయకుండా వదిలేశారని, రెండు మూడు చోట్ల కాలువ లైనింగ్ పనులు పెచ్చులు పెచ్చులుగా ఊడిపోయే పరిస్థితి ఉందని, కాలువ కట్ట మట్టి పనులు కూడా సక్రమంగా చేయట్లేదన్నారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువకు రేపు నీటిని విడుదల చేస్తే, రెండు మూడు రోజుల్లో ఈ కాలువకు నీళ్లు వచ్చే పరిస్థితి ఉందని ఇప్పటికైనా క్వాలిటీ కంట్రోల్ అధికారులు మరియు నీటిపారుదల శాఖ అధికారులు మేల్కొని తక్షణమే నాణ్యతను పరిశీలించాలని లేకపోతే ఇప్పటికే జరిగిన లైనింగ్ పనులు కొట్టుకుపోయి రైతుల పొలాలకు నీళ్లు అందక పంట నష్టపోయే దుస్థితి మరియు ప్రజాధనం దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉందన్నారు. వీరి వెంట స్థానిక వ్యక్తి సైదా నాయక్ ఉన్నారు.

## నాగార్జునసాగర్ ఎడమ కాలవకు సాగు తాగు నీటి విడుదల చేయనున్న తెలంగాణ రాష్ట్ర.భారీ నీటి పారదల శాఖామంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి...



సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల ఆగస్టు 1(నిజం చెపుతాం న్యూస్):

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాలువకు నీటి విడుదల చేయనున్న మంత్రులు

02-08-2024 నాడు నాగార్జునసాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేయనున్న రాష్ట్ర భారీ నీటిపారుదల, ఆహార మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాదఉత్తమ్ కుమార్ రెడ్డినల్లగొండ, ఖమ్మం జిల్లా లోని సాగు, తాగు నీటి అవసరాల కోసం ప్రాజెక్టు నుండి ఎడమ కాలువకు నీటిని విడుదల చేయనున్న మంత్రులు..సహచర మంత్రులు రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో పాటు బేగంపేట ఎయిర్ పోర్టు నుండి హెలికాప్టర్ లో బయలుదేరుతారు.మంత్రులతో పాటు నల్లగొండ లోక సభ సభ్యుడు కుందూరు రఘువీర్ రెడ్డి నాగార్జునసాగర్, శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి దేవరకొండ శాసనసభ సభ్యులు బాలు నాయక్, మిర్యాలగూడ శాసనసభ సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

## తల్లిపాల వారోత్సవాలు బాలింతలకు అవగాహన కార్యక్రమం.



ఆగస్టు 1 నుంచి 7 వరకు జరుగును.

నేరేడుచర్ల ఆగస్టు 1 నిజం చెపుతాం న్యూస్:

నేరేడుచర్ల పెంచికల్ దిన్న ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్లు నాగిని సీతామాలక్ష్మి అంగన్వాడి సూపర్ వైజర్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నేరేడు చర్ల పెంచికల్ దిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆగస్టు ఒకటి నుంచి ఏడు దాకా జరిగే తల్లిపాల వారోత్సవాలు బాలింతలకు తల్లిపాలు అవగాహన కార్యక్రమం నిర్వహించారు వైద్యధికారులు మాట్లాడుతూ పిల్లలకు తల్లిపాలు చాలా శ్రేయస్కరమని బాలింతల మంచి పోషక ఆహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని తల్లిపాలు పిల్లలకు మంచిగా ఉంటాయని బలంగా పుష్టిగా పెరుగుతారని పిల్లలు అంగన్వాడి సూపర్వైజర్ రాజ్యలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో హాస్పిటల్స్ స్టాఫ్ సూపర్వైజర్ ధనమ్మ వెంకటేశ్వర్లు పుష్పవతి నరసయ్య విజయ ప్రమీల నా కావేరి మౌనికలు నాగమణి హాస్పిటల్ ఏఎన్ఎంలు సరిత నాగమణి స్వరూప జానకమ్మ అంగన్వాడీ టీచర్స్ ఆశా కార్యకర్తలు బాలింతలు హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తు పదార్థాలను నివేదించాలి.




పి .ఓ .డబ్ల్యు .జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక.

నేరేడుచర్ల ఆగస్టు 1(నిజం చెపుతాం న్యూస్):

తెలంగాణ రాష్ట్రంలో మద్యం మత్తు పదార్థాలను నిషేధించాలని ఈరోజు నేరేడుచర్ల లో పోలీస్ స్టేషన్ దగ్గర నుండి చౌరస్తా వరకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ప్రజాసంఘాలైన ప్రగతిశీల మహిళా సంఘం (%ూాఔ%) పిడిఎస్యు, పి వై ఎల్, ఐ ఎఫ్ టు యు ఆధ్వర్యంలో ర్యాలీ తీసి హుజూర్నగర్ సెంటర్లో ధర్నా చేయడం జరిగింది ఈ సందర్భంగా ఈ ర్యాలీకి ముఖ్యఅతిథిగా వచ్చిన పిఓడబ్ల్యూ రాష్ట్ర కమిటీ సభ్యులు సూర్యాపేట జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మద్యం మత్తు పదార్థాలు విచ్చలవిడిగా ఎక్కడపడితే అక్కడ అమ్మడం వల్ల యువత బ్రతుకులు చల్లా చదరయ్యాయి అనేక కుటుంబాలు ఆత్మహత్యలు చేసుకున్నాయి ముఖ్యంగా యువకులు 15 సంవత్సరాల నుంచి 45 ఏళ్ల వారు మద్యం మత్తు పదార్థాలు సేవించడం వల్ల ఆక్సిడెంట్లై చనిపోయారు అతి చిన్న వయసులో గుండె జబ్బుతో చనిపోయారు, కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే డ్రగ్స్ మత్తు పదార్థాలు నిషేధిస్తామని అదేవిధంగా బెల్ట్ షాపులు ఎత్తివేస్తామని రేవంత్ రెడ్డి గారు అనేకసార్లు అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా రాష్ట్రంలో బెల్ట్ షాపులు యధావిధిగా కొనసాగుతున్నాయి మద్యం ఏరులై పారుతుంది అదేవిధంగా గంజాయి ఇతర డ్రగ్స్ రాష్ట్రంలో విలయతాండం చేస్తున్నాయి ప్రతిరోజు ఎక్కడో ఒక దగ్గర గంజాయి పట్టుకున్న కేసులు కనిపిస్తానే ఉన్నాయి. అదేవిధంగా పబ్బుల్లో డ్రగ్స్ తో పట్టుబడుతున్న యువత రోజురోజుకు ఎక్కువవుతుంది యువత జీవితాలని నాశనం చేస్తున్న డ్రగ్స్ అరికట్టి మత్తు పదార్థాలను నిషేధించి డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలను విక్రయిస్తున్న వారి పైన చట్టరీత్యా కఠినమైన శిక్షలు వేసి యువత భవిష్యత్తును కాపాడాలని కోరారు అదే విధంగా గ్రామాల్లో బెల్ట్ షాపులను పట్టణాల్లో రోడ్లమీద ఉన్న వైన్ షాపులను బార్ షాపులను తీసివేయాలని కోరారు లేనియెడల మా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, పి ఓ డబ్ల్యు హుజూర్నగర్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మి పావని, శ్యామల సత్యమ్మ మరియమ్మ పిఓఎల్ నాయకులు రజాక్, పి డి ఎస్ యు నాయకుల వినయ్ షాకీర్ గోపి రంగయ్య మాలాంబి చెన్నమ్మ విజయలక్ష్మి అరుణ బాయ్ ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ వర్గీకరణకు సుప్రీంకోర్టు సంచలన తీర్పు



దేశ చరిత్రలోనే ఎమ్మార్పీఎస్ కమిటీ సాధించిన విజయం.

ఎమ్మార్పీఎస్ నాయకుడు టిడిపి మండల అధ్యక్షుడు వెంకటయ్య

నేరేడు చర్ల ఆగస్టు 1 నిజం చెపుతాం న్యూస్:

సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వగానే శాసన సభ మీడియా పాయింట్ ఒక రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వర్గీకరణకు మద్దతు తెలిపారు.సుప్రీంకోర్టు ఎమ్మార్పీఎస్ వర్గీకరణ పట్ల స్పష్టత ఇవ్వడం ధర్మం గెలిచిందని నేరేడుచర్ల మండల టీడీపీ , కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మద్దతు తెలిపి అమలు చేయడానికి స్పష్టం చేయడం హర్షించదగ్గ పరిణామం అనీ టీడీపీ మండలాధ్యక్షులు ఇంజమూరి వెంకటయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్టీ సెల్ మండల ఆధ్యక్షులు రమావత్ పాండు నాయక్ , కాంగ్రెస్ పార్టీనాయకులు గోపగాని మారయ్య గౌడ్ సంయుక్తంగా హర్షం వ్యక్తం చేశారు

## సర్వసభ్య సమావేశం



కోదాడ, ఆగస్టు 01(నిజం చెపుతాం)

సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని కోదాడ మండల కార్పెంటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నూతన కమిటీ మొదటి సర్వసభ్య సమావేశం నిర్మించరు ఈ యొక్క కార్యక్రమా ఏఐటీసీ నాయకులు మేకల శీను పాల్గొని మాట్లాడుతూ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రతి ఒక కార్పెంటర్ ఒకటి తారీఖునారు తమ పనులు బందు చేసుకుని ఈ యొక్క సమావేశానికి హాజరు కాగలరని మరియు ఇకనుంచి పనిరేట్లు పెంచడం జరుగుతుందని అన్నారు అనంతరం కార్పెంటర్స్ యూనియన్ సభ్యులకి బహుమతులు బహుకరించారు అధ్యక్షులు రేవూరి సత్యనారాయణ చారి, ప్రధాన కార్యదర్శి నెల్లూరి భ్రమరాచారి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్ చారి అడ్లూరు అంజయ్య చారి మరియు పాలకమండలి కార్పెంటర్స్ పాల్గొన్నారు.

## మహిళా ఎమ్మెల్యేలకు ముఖ్య మంత్రి క్షమాపణ చెప్పాలి .



తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 1 నిజం చెపుతాం

శాసన సభలో మహిళా ఎమ్మెల్యేలపై రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా గురువారం మండల కేంద్రంలో నల్ల బ్యాడ్జీలు చేత బోని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ నాయకులు మాట్లాడుతూ మహిళలను అగౌరవపరిచే నీచ సంస్కృతి కాంగ్రెస్ కు ఉందని మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య విమర్శించారు. బే షరతుగా ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ నాయకులు గుండాగాని రాములు గౌడ్. గుండాగాని దుర్గయ్య మట్టిపల్లి వెంకట్ పోలేపాక సోమయ్య గోపగాని శ్రీనివాస్ మల్లెపాక వెంకన్న తడకమళ్ల రవి.. ఉప్పుల నాగమల్లు రెగటి రాములు.మనోజ్ . పుల్లూరి పరశురామ్.. నాగు నాయక్.. మల్లేశ్..తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉండడం అభినందనీయం



ఎస్సీ సెల్ జిల్లా నాయకులు చింతకుంట్ల వెంకన్న మాదిగ తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 1నిజం చెపుతాం

గత పది సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ పరిపాలనలో ఎస్సీ వర్గీకరణ అంశాన్ని మాట్లాడనటువంటి టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించిన ఎస్సీ వర్గాలు ఎప్పుడైతే కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన మొదలైన కొన్ని రోజుల తర్వాత మాజీ ఉప ముఖ్యమంత్రి మరియు ప్రస్తుత ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సమక్షంలో ఎస్సీ ఎమ్మెల్యేలు డైరెక్ట్ గా ఢిల్లీకి వెళ్లి సుప్రీంకోర్టులో త్వరగా ఎస్సీ వర్గీకరణ జరగాలని వాదనలు వినిపించినటువంటి న్యాయవాదులకు సుప్రీంకోర్టు ధర్మాసనానికి ఎస్సీ వర్గీకరణ అమలుకు ఒప్పుకున్నటువంటి కమిటీకి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను ఈరోజు నిండు అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలకు పూర్తి బాధ్యత తెలంగాణ మంత్రి వర్గము మరియు ముఖ్యమంత్రిగా నా బాధ్యత నిర్వర్తిస్తానని తెలియజేసినందుకు ముఖ్యమంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను మాట తప్పని మడమ తిప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ అంశము గత 27 సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్నది అట్టి అంశం అందుకు కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చింతకుంట్ల వెంకన్న మాదిగ ధన్యవాదాలు తెలిపారు.

## ఎమ్మెల్యే పై విమర్శలు చేస్తే ...ఖబర్దార్



కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మాచర్ల అనిల్ కాస్ట్రో

తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు1 నిజం చెపుతాం

బిఆర్ఎస్ నాయకుడు గుండ గాని రాములు గౌడ్ గడిచిన 5 సంవత్సరాల కాలంలో మండల ప్రజా పరిషత్ కొచ్చిన నిధులను తన ఇష్టారాజ్యముగా పంచుకొన్నాడు. ఒక ఎంపీపీ భర్తవై ఉండి నిరుద్యోగులకు దక్కాల్సిన పథకాన్ని దుర్వినియోగం చేసి, ఇలాంటి చవక బారు మాటలు మాట్లాడుతున్న నీ విజ్ఞతకే వదిలేస్తున్నాం.ఆర్ బి ఎస్ కే స్కీం కింద మార్చి 31 వరకు మాత్రమే వారి వాహనాలకు పర్మిషన్ ఉంది కానీ కావాలని ఆగస్టు నాటికి నడిపించుకుని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు పై విమర్శలు చేయడం సిగ్గుచేటని, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మాచర్ల అనిల్ కాస్ట్రో విమర్శించారు. దళిత నిరుద్యోగ బిడ్డలకు ఎమ్మెల్యే ఒక అవకాశం కల్పించడం తప్ప అన్ని ప్రశ్నిస్తూ, ఇందులో ఎమ్మెల్యే ప్రమేయం లేదని, జిల్లా డి ఎం హెచ్ ఓ ఆదేశాల మేరకు వాహనాన్ని పెట్టినట్టు తెలిపారు. ఎమ్మెల్యే పై తప్పుడు ఆరోపణ చేస్తే సహించేది లేదని హెచ్చరించారు

## ఎమ్మార్పీఎస్ 30 ఏళ్ల పోరాట ఫలితానికి సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పునిచ్చింది...



తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 1 నిజం చెపుతాం

ఎస్సీ వర్గీకరణ బిల్లు చట్టబద్ధమే అని భారత సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మహాజన నేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 30 ఏళ్లగా ఉద్యమాల, పోరాట ఫలితంగా నేడు %ూజ% వర్గీకరణ సాధ్యమైందని ఆయన చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, వివిధ పార్టీల చెందిన మాదిగ జాతి బిడ్డలు పాల్గొనడం జరిగింది

## కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులను చిన్న చూపు చూస్తోంది




యల్క సోమయ్య గౌడ్

హుజూర్నగర్ ఆగస్టు 01( నిజం చెపుతాం)

స్థానిక తెలంగాణ శిల్పకళ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధ సంఘం సర్వసభ్య సమావేశం హుజూర్నగర్ పట్టణ కార్యాలయంలో జరిగింది. ఈ సర్వసభ్య సమావేశం సంఘం ఉపాధ్యక్షులు పల్లపు రామకృష్ణ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వం మాదిరిగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమవుతుందని. రాష్ట్రంలో 25 లక్షల మందికి పైగా బోర్డులో పేరు నమోదు చేసుకున్న 10 లక్షల పైగా కార్మికులకు రెన్యువల్ లో లేరన, వెల్ఫేర్ బోర్డు నిధులను దుబారా ఖర్చులు చేయడం వల్ల కార్మికులకు అన్యాయం జరుగుతుందని నిధులను కార్మికుల శ్రేయస్సై మాత్రమే ఖర్చు చేయాలని రాష్ట్రంలోని రెన్యూవల్ కోల్పోయిన కార్మికులకు తక్షణమే స్పెషల్ డ్రైవ్ పెట్టి రెన్యువల్ యుద్ధ ప్రాతిపదికన చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం తమ్మిశెట్టి రాములు ఇంటి వద్ద భవన నిర్మాణ కార్మిక నూతన దిమ్మెను సంఘం పట్టణ కోశాధికారి కంచుపాటి రాంబాబు చేతుల మీదుగా ప్రారంభోత్సవం నిర్వహించి, తమ్మిశెట్టి రాములు జెండా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం సంఘం గౌరవ అధ్యక్షులు తమ్మిశెట్టి రాములు ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి వెంకన్న కోశాధికారి కంచుపాటి రాంబాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలో అడ్డాలపై మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని గతంలో ఎన్నిసార్లు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వినతి పత్రాలు ఇచ్చిన అడ్డాల మాత్రం ఏ మాత్రం పరిష్కారం కాలేదని తక్షణమే అధికారులు దృష్టి సారించి సమస్యను పరిష్కరించవలసిందిగా కోరారు.కార్మికులు వెల్ఫేర్ బోర్డు లేని ప్రతి ఒక్కరు కొత్త కార్డు తీసుకోవాలని అలాగే పాత కార్డు ఉన్నవారు సకాలంలో రెన్యువల్ చేయించుకోవాలని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చల్ల జయ కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి షేక్ ముస్తఫా టౌన్ గౌరవాధ్యక్షులు తమ్మిశెట్టి రాములు ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి వెంకన్న కోశాధికారి కంచుపాటి రాంబాబు ఉపాధ్యక్షులు పల్లపు రామకృష్ ఉప్పతల నరేష్ గోవిందు సాయి అంజయ్య వీరస్వామి పద్మ నాగేశ్వరరావు సైదులు నరేష్ వెంకటేశ్వర్లు సీతారాములు సైదులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్పెంటర్స్ సంఘం ఏకగ్రీవ ఎన్నిక

హుజూర్నగర్ ఆగస్టు 01( నిజం చెపుతాం)

హుజూర్నగర్ పట్టణంలోని లింగగిరి రోడ్ లో గల శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో పట్టణ కార్పెంటర్స్ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్పెంటర్స్ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులుగా గోధురిబ్రహ్మాచారి వర్కింగ్ ప్రెసిడెంట్ గా పెద్దోజు సూర్యనారాయణ చారి దేసుజుఉపేంద్ర చారిప్రధాన కార్యదర్శిగా కోశాధికారిగా పాలోజువీరాచారి సహాయ కార్యదర్శిగా శ్రీపాద నరసింహ చారి చింతోజు శివ సురోజు శ్రావణ్ చికాకుల హరీష్ రాగిరాజశేఖర మోత్కూరి సంపత్ప్రచార కార్యదర్శిగా జంగగిరి దుర్గా రుద్రోజు శ్రీనివాస చారి చెల్లాల శ్రీనివాసచారి బసవోజు విజయ్ గౌరవ అధ్యక్షులుగా చేపూరినరసింహ చారి, రాగి శ్రీనివాసచారి ఎన్నుకోగాఈ కార్యక్రమంలో తాళ్లూరి అనుమాచారి శ్రీపాది రంగయ్య చామర్తి నాగాచారి బంగారు బ్రహ్మాచారి గోరీరి వెంకటనారాయణ ఆనపు శ్రీనివాసచారి బసవోజు శంకర్ కేశవరపు బ్రహ్మాచారి చికాకుల రామ్మూర్తి లంకలపల్లి నరసింహ చారి చెల్లాలు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## డబ్బా గ్రామంలో ఫీవర్ సర్వే



ఇబ్రహీంపట్నం ఆగస్టు 1 (నిజం చెబుతాం) జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ సర్వే చేస్తూ చికిత్స అందిస్తు పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన అందిస్తూ నీరు నిల్వ ఉండకుండా ప్రతిరోజు వాడే నీటిలో లార్వా పెరగకుండా చూసుకోవాలని తెలియజేస్తు లార్వా నుండి డెంగ్యూ దోమ తయారై డెంగ్యూ జ్వరాలు వచ్చి అవకాశం ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర విస్తరణ అధికారి జి కృపాకర్ ఈ రాజేందర్ ఏఎన్ఎం రాజమణి ఆశ వర్కర్లు వీ రజిత బి జ్యోతి వి ఓ ఏ కె మేరీ ఆర్ గౌతమి అంగన్వాడి టీచర్ సంజీవరాణి గంగామణి పాల్గొన్నారు

## ఆడబిడ్డలపై రేవంత్ వ్యాఖ్యలకు ఖండిస్తూ పీర్జాదిగూడ బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో రేవంత్ దిష్టిబొమ్మ దహనం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 1,( నిజం న్యూస్ )బీఆర్ఎస్ పార్టీ సీనియర్ మహిళా శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డిల పైన ముఖ్యమంత్రి చేసిన నీచమైన వ్యాఖ్యలకు నిరసనగా ముఖ్యమంత్రి రేవంత్ దిష్టిబొమ్మల దహనానికి భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ...తెలంగాణ సంస్కృతిలో ఆడబిడ్డలకు ప్రత్యేక గౌరవం, స్థానం ఉందని కనీస సోయి లేకుండా ఆడబిడ్డలను నమ్ముకుంటే ఆగమైతావంటూ, ఆడబిడ్డలను నమ్ముకుంటే ముంచుతారంటూ... జీవితం బస్టాండ్ పాలవుతుందంటూ ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా తన స్థాయి మరిచి చేసిన నీచమైన వ్యాఖ్యలను ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. సీఎం వ్యాఖ్యలు కేవలం ఇద్దరు మహిళా ఎమ్మెల్యేల గురించి కాదని, తెలంగాణ మహిళలందర్నీ ఆయన అవమానించారని, మహిళలంటే కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిన్నచూపు ఇప్పుడు అందరికీ అర్థమైందని తెలంగాణలోని మహిళలందరికీ రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, మధుసూధన్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, ఏనుగు మనోరంజన్ రెడ్డి, జావీద్ ఖాన్, యూత్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డీ, బాలరాజు, యాసారం శ్రీనివాస్, జగన్ రెడ్డి, జోగి రెడ్డి,కిరణ్,కైసర్,మల్లం వెంకటేష్ గౌడ్,శ్యామల నర్సింహా,శంకర్ రావు,కళ్యాణి, ఇందిరా, మల్లిక, పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

## హబ్సిగూడ డివిజన్లో అభివృద్ధి పనులే లక్ష్యంగా కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ డివిజన్ లో సుడిగాలి పర్యటన



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 1,( నిజం న్యూస్)హబ్సిగూడ డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా కార్పొరేటర్ కక్కిరేణి చేతన మధుర నగర్ పార్క్ లో పచ్చదనం పెంపొందించడం కోసం గార్డెనింగ్, చెట్లపెంపకం, గురించి అధికారులకు తెలియజేశారు అదేవిధంగా రామంతపూర్ ప్రధాన రహదారిలో రోడ్డు డివైడర్ మధ్యలో చెట్ల కుండీలు ఏర్పాటుచేయాలని ఎల్ బి నగర్ జోన్ యుబిడి డిప్యూటీ డైరక్టర్ చంద్రశేఖర్, యబిడి ఎఈ నర్సింహ్మారావు కు తెలియజేశారు అనంతరం కామాక్షిపురం, వెంకటరెడ్డి నగర్ లో డ్రైనేజీ సమస్య ఉందని తెలపడంతో హెచ్ఎండబ్లుఎస్ ఎఈ రవీందర్ కలిసి పనులను పరిశీలించి డ్రైనేజీ సమస్య తీర్చాలని వారిని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి, కల్మకల లింగం,అంజిరెడ్డి, మల్లేష్,స్థానికులు తదితరులు పాల్గొన్నారు

## చిలకనగర్ కార్పొరేటర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 1,( నిజం న్యూస్)బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు నిన్న జరిగిన శాసనసభ సమావేశంలో మహిళ శాసనసభ్యులు పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను చిలకనగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ , హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ జరిపోతుల ప్రభుదాస్ ఆధ్వర్యంలో దహనం చేసారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉద్యమకారులు, మహిళా, కార్మిక , యువజన విద్యార్థి సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ కాశినాథ్ మందిరం విశవేశ్వరుడిని దర్శించుకుని సమావేశం లో పాల్గొన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాకేష్ షేట్కార్

సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి ఆగస్టు 01(నిజం చెపుతాం)నారాయణఖేడ్ మున్సిపల్ లో కాశీనాథ్ మందిరం నారాయణఖేడ్ నందు 300 సం,,రాల చరిత్ర గాల అతిపురాతమైనద మహిమన్వితమైన కాశీనాథ్ లోని శివలింగని దర్శించుకొని...శ్రావణమాసం విశిష్టమైనా మాసం సందర్బంగా కాశీనాథ్ మందిరంలో భక్త మహాదాంపతులచే రుద్రాభిషేకము,రుద్రాహొమం కార్యక్రమం నిర్వహించుటకు ఆలయ కమిటీ ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది
ఈ కార్యక్రమం లిరాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాకేష్ షేట్కార్ , ఎమ్మెల్యే సతీమణి పట్లోలా అనుపమ సంజీవ్ రెడ్డి , నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షేట్కార్లిపాల్గొని కాశీ విశ్వేశ్వరుడిని దర్శించుకొని తధానతారం ఆలయ కమిటీ అధ్యక్షులు భౌగి హన్మడ్లు గుప్తా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశం పాల్గొని మహారుద్ర యాగ సమహ్వాన పత్రికను ఆవిష్కరించడం జరిగింది ఆలయ ఈఓ మహారుద్రప్ప, ఆలయాకమిటి సభ్యులు సుదర్శన్ షెట్, కోటగిరి ప్రభురాజ్ షెట్, శివాజీ, షిలా నారాయణఖేడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ షెట్,ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు మాణిక్ ప్రభు, రంమందిరం చైర్మన్ హన్మడ్లు షెట్,కౌన్సిలర్ వివేకానంద మహేందర్ , కాశీనాథ్ పటేల్,సాయి చరణ్,సాయి రాఘవేంద్ర తదితరులు ఉన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి

**- మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్, పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్.**



కల్వకుర్తి కడ్తాల్ ఆగష్టు 01 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):-తెలంగాణ రాష్ట్ర నిన్న జరిగిన అసెంబ్లీ సమావేశాలలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అయినా సబితా ఇంద్రారెడ్డి ని సునీతా రెడ్డి ని మరి ఇతర బిఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేల ను కించపరుస్తూ మాట్లాడడం అత్యంత దారుణం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలను ఖండిస్తూ కడ్తాల్ మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి వెంటనే బిఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం ధర్నా రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ మాట్లాడుతూ నిన్న జరిగిన అసెంబ్లీ సమావేశాలలో సబితా ఇంద్రారెడ్డి ని అవమానపరిచే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండి ఈ చిల్లర మాటలు మాట్లాడడం తగదు అని అదే విధంగా సబితా ఇంద్రా రెడ్డి తెలంగాణ రాష్ట్ర తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేశారని తెలంగాణ రాష్ట్ర సాధన వారి భర్త ఇంద్రారెడ్డి గురించి పార్టీ స్థాపించారని తెలంగాణ రాష్ట్ర బాగోగుల గురించి కాంగ్రెస్ పార్టీలో ఆయన స్థాపించిన పార్టీని విలీనం చేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా సబిత ఇంద్రా రెడ్డి నాలుగు సార్లు ఎమ్మెల్యే అయ్యి రాష్ట్రానికి అనేక సేవా అందించారు అలాంటి సీనియర్ శాసన సభ్యురాలును అవమానపరిచే విధంగా వాక్యాలు చేయడం సమంజసం కాదని తెలిపారు తెలంగాణ ఆడపడుచులకు ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చే గౌరవం ఇదేనా గాల్లిలలో చిల్లర నాయకులు మాట్లాడే విధంగా అసెంబ్లీలో ముఖ్యమంత్రి మాట్లాడడం సిగ్గుచేటు అని ఎద్దేవ చేశారు,అదేవిధంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో మహిళా ఎమ్మెల్యేలకు సముచిత స్థానం కల్పించి మహిళా సాధికారిత కార్యక్రమాలు గత ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో చేశారని గుర్తు చేశారు. అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బేషరతు గా బిఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సువాలి పంతు,మాజీ సర్పంచులు తులసి రామ్ నాయక్,నరసింహ గౌడ్, డైరెక్టర్ సేవ్య నాయక్, వెంకటేష్, మాజీ ఎంపీటీసీలు ప్రియా, రమేష్,మంజుల, చంద్రమౌళి, నాయకులు మంగళపల్లి నరసింహ, బాలకృష్ణ,జమీర్, కృష్ణ, పాండు, వెంకటేష్,రామచంద్రయ్య, భీమన్,రమేష్,చందర్, శ్రీను, మల్లేష్, సాయి, అంజి, రవి, శ్రీకాంత్,సురేష్ ,హంజిత్, మల్లేష్,గోపాల్ ,కిషన్, శ్రీకాంత్, మహేష్,జైపాల్,జగన్, నరేష్, రతన్, సక్రు ,కోటియ,పాండు, మల్లేష్,శివ,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ పాలు అమృతం..

**- తల్లి పాల ప్రాముఖ్యత గురించి తల్లులకు వివరించాం.**

**- బిడ్డ పుట్టిన వెంబడేవచ్చే ముర్రుపాలను గంటలోపు త్రాగించాలి.**



కల్వకుర్తి పట్టణం ఆగష్టు 01 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):-పట్టణంలోని అంగన్వాడి వడ్డెర బస్తి సెంటర్లో తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. తల్లి పాల ప్రాముఖ్యత గురించి తల్లులకు వివరించారు ,బిడ్డ పుట్టిన వెంబడేవచ్చే ముర్రుపాలను గంటలోపు త్రాగించాలి. అమ్మ పాలు అమృతం వంటివి బంగారం కంటే విలువైనవి ముర్రు పాలు తాగిన బిడ్డలో గుండె జబ్బులు క్యాన్సరు బిపి తీవ్ర శ్వాసకోశ వ్యాధులు ఎలర్జీ వ్యాధులు ఎదుర్కొనే శక్తి ఎక్కువగా ఉంటుంది. తల్లిపాలు సులభంగా జీర్ణం అవుతాయి. అని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లలు చదువులో బాగా రాణిస్తారుతల్లి పాలు ఇవ్వడం వల్ల క్యాన్సరు లాంటి జబ్బులు రాకుండా కాపాడుతుంది. ఈ కార్యక్రమంలో పద్మావతి, సూపర్వైజర్ డాక్టర్ భాగ్యలక్ష్మి, ఏఎన్ఎం వరలక్ష్మి, అంగన్వాడి టీచర్స్ కృష్ణవేణి,మాధవి, ఆశ వర్కర్ అఖిల తల్లులు గర్భిణీలు పాలిచ్చే తల్లులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 01 ( నిజం న్యూస్) జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఆవరణ, సింగారం చౌరస్తా, మండలంలోని జిలాల్ పూర్ గ్రామ%శీ%లో సీజనల్ వ్యాధులపై సాంస్కృతిక కార్యక్రమాలు పల్లె జాన పదాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ వర్షాకాలంలో నీటిని వేడి చేసి చల్లార్చి వడపోసిన తర్వాత తాగాలని వారు ప్రజలను కోరారు. ఈగలు, దోమలు ముసిరిన ఆహారం తినకూడదని అదేవిధంగా ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను వాడాలని,ఇంటి పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలని కళారూపాల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు రవిశంకర్, కిరణ్, నరసింహ, బాలయ్య, చెల్లా లక్ష్మి, అరుణ, సుగుణ, రాధా జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు రాస్తారోకో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి బొమ్మ దహనం చేస్తూ నిరసన

**- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పై అసభ్యకర పదజాలంతో విమర్శలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి**





కల్వకుర్తి ఆగష్టు 01 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):-కల్వకుర్తి పట్టణంలోని జడ్చర్ల కోదాడ నేషనల్ హైవే పై మహబూబ్ నగర్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు రాస్తారోకో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి బొమ్మ దహనం చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని గత కొన్ని రోజులుగా జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో నిన్న అసెంబ్లీ సమావేశాలలో మహేశ్వరం బిఆర్ఎస్ పార్టీ మహిళా ఎమ్మెల్యేల మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పై అసభ్యకర పదజాలంతో విమర్శలు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మాటలకు వెంటనే క్షమాపణ చెప్పాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు కల్వకుర్తి నియోజకవర్గంలోని కల్వకుర్తి పట్టణం నందు రాష్ట్ర ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం చేసి, రోడ్ పైన కూర్చొని బిఆర్ఎస్ నాయకులు అందరూ నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ సత్యం, మండల పార్టీ అధ్యక్షుడు విజయ్ గౌడ్ ,మండల బిఆర్ఎస్ నాయకులు సూర్య ప్రకాష్ రావు, గోవర్ధన్ బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్, డొక్క లింగం, వట్టెపు కిషోర్, అల్లుడు కృష్ణ ,తాళ్ల సురేష్, తహెర్ అలి, షహీద్,జంగయ్య,నాగరాజు,రమేష్,భీముడు,ప్రదీప్, భగత్ సింగ్,విష్ణు,శ్రీను,సత్యం,వెంకటేష్,నగేష్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## సండ్రపల్లి వెంకటయ్య పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 1( నిజం న్యూస్)నోయాల్ ఫార్మా ఎండీ సంద్రపల్లి వెంకటయ్య పుట్టిన రోజు సందర్భంగా హబ్సీగూడ స్ట్రీట్ నంబర్ 8 లోని తన నివాసంలో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు నాగారం బాబు తదితరులు పాల్గొన్నారు.

## రామ్ రెడ్డి నగర్ లో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకస్థాపన చేసిన ఎమ్మెల్యేబండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 1,( నిజం న్యూస్ )నాచారం డివిజన్ పరిధిలోని రామ్ రెడ్డి నగర్ లో 10 లక్ష ల రూపాయల వ్యయంతో కూడిన భూగర్భ డ్రైనేజీ పనులకు స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ తో కలిసి శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ,రామ్ రెడ్డి నగర్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరంగాపూర్ రంగనాయక స్వామి ఆలయాన్ని సందర్శించి స్వామి ఆశీర్వాదాలు తీసుకున్న జిల్లా కలెక్టర్

వనపర్తి బ్యూరో 01 ఆగస్టు ( నిజం న్యూస్ ) : శ్రీరంగాపూర్ పర్యటన సందర్భంగా ఆలయాన్ని సందర్శించి శ్రీదేవి భూదేవి రంగనాయక స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ పూజారులు పూర్ణకుంభం, మేళతాళాలతో స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనం అనంతరం ఆలయ పూజారులు స్వామి వారి శేష వస్త్రాలతో ఆశీర్వచనం పలికారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ రాజేంద్ర ప్రసాద్ ఆలయం విశేషాలు వివరించడంతో పాటు శ్రీరంగాపూరు ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరచాలని కలెక్టర్ ను కోరారు. అనంతరం శ్రీరాంగాపూర్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. ప్రహరీ గోడ నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు తయారు చేసి ఇవ్వాలని అదేవిధంగా మరమ్మతు పనులు త్వరగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారిని ఆదేశించారు.

## పెబ్బేరు ఎన్ హెచ్ 44 హైవే మీద బైక్ యాక్సిడెంట్ అయి వ్యక్తి మృతి



(నిజం న్యూస్) పెబ్బేరు మండలం ఆగస్ట్ 1 పెబ్బేరు పట్టణం ఒకటో వార్డ్ చెందిన చెల్లపాడు వెంకటయ్య చంద్రమ్మ చిన్న కుమారుడు మధు 19 సంవత్సరాలు ఈరోజు మధ్యాహ్నం 12 గంటలకు సమయంలోఎన్ హెచ్ 44 ఆర్టిఏ ఆఫీస్ పని నిమిత్తం వెళ్ళ గా లారీ యాక్సిడెంట్ అయింది అతను అక్కడికక్కడే మృతి చెందడం జరిగినది

## తల్లి పాలల్లో రోగనిరోధక శక్తి అధికంగా ఉంటుంది




**- పిల్లలకు తల్లిపాలు విధిగా తాపాలి**

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

వనపర్తి బ్యూరో 01 ఆగస్టు ( నిజం న్యూస్ ) : శ్రీరంగాపూర్ పర్యటనలో భాగంగా కలెక్టర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. అక్కడే ఉన్న కొంతమంది గర్భిణులు, బాలింతలు, ఆశ వర్కర్లతో మాట్లాడారు. ఆశా వర్కర్లు, ఏ.ఎన్.యం లు ఇంటి సందర్శన చేస్తున్నారా, గర్భిణుల వద్దకు వెళ్లి సలహాలు సూచనలు ఇస్తున్నారా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ తల్లి పాల ప్రాముఖ్యతను బాలింతలకు వివరించారు. పుట్టిన బిడ్డకు గంట లోపు తల్లి పాలు తాపించాలని, తల్లి పాలలో రోగనిరోధక శక్తి అధికంగా ఉండటం వల్ల పిల్లలకు భవిష్యత్తులో చాలా రోగాల నుండి తప్పించుకోవచ్చున్నారు. గర్భిణులకు ఈ విషయాన్ని ముందే బాగా అవగాహన కల్పించాలని ఆశా వర్కర్లను సూచించారు. అనంతరం ఆసుపత్రి సమస్యల పై వైద్యులతో చర్చించారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. వ్యవసాయ శాఖ ఏ.డి.ఏ శ్రీనివాస్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి జయచంద్ర మోహన్, డా . సాయినాథ్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. పరిమళ, పెబ్బేరు తహసిల్దార్ శ్రీలక్ష్మి, ఎంపీడీఓ రవీందర్, డి. ఈ శ్రీనివాస్ , ఎ. ఈ. ఒ లు తదితరులు పాల్గొన్నారు.

# ఖని హిందూ స్మశాన వాటిక సుందరీకరణ పనులు ప్రారంభం



రామగుండం ఆగస్టు 1, నిజం చెపుతాం. పెద్దపల్లి జిల్లా:రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు గోదావరి తీరాన గల హిందూ స్మశాన వాటికలోని చెట్ల పొదలను, చెత్తాచెదారాలను తొలగించే పనులు గురువారం రోజున ప్రారంభమైనాయని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు మరియు కాంట్రాక్టర్లు తెలిపారు. హిందూ స్మశాన వాటిక మరమ్మత్తులకు దాదాపుగా ఐదు కోట్ల రూపాయలు టెండర్లు స్థానిక కాంట్రాక్టర్లకే పనులు వచ్చాయని, స్మశాన వాటికలో మునిపెన్నడు లేనివిధంగా.. అత్యాధునికంగా పనులు ఉంటాయని, రానున్న ఐదు, ఆరు నెలల లోపల హిందూ స్మశాన వాటికను సుందరంగా తీర్చిదిద్దడానికి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పలు ముఖ్యమైన సూచనలు చేశారని కాంట్రాక్టర్లు, అధికారులు తెలిపారు.

# రూల్స్ మారినాయి



**- మరణించిన వారికి ట్రాక్టర్ పెట్టడం కుదరదు.**

కురవి,నిజంచెపుతాం, ఆగస్టు,01 :నిరుపేద కుటుంబలోని మరణించిన వారి దాహన సంస్కారాల కోసం గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారా స్మశాన వాటికకు కట్టెలను తరలించడానికి గత సర్పంచ్ మానవ దృక్పథంతోని గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారా స్మశాన వాటికకు దహన సంస్కారాలకు కట్టెలు పంపించేవారు. అదే ఆనవాయితీగా గత ఐదు సంవత్సరాల నుండి కొనసాగుతుంది., నేడు అదే ఆనవాయితిని కొనసాగించవలసిన కార్యదర్శి అట్టి మరణించిన కుంటుబల పట్ల మానవ దృక్పథంతో ఉండవలసిన గ్రామ కార్యదర్శి ఉల్లంఘిసుస్తూ ప్రస్తుతం మరణించిన వారికి ట్రాక్టర్ కల్పించకుండా వ్యతిరేకిసుంది ప్రజలు బహుమాటంగానే చర్చించుకుంటున్నారు. మరణించిన కుటుంబాలకు ఆసరాగా ఉండకుండా ఆమె తీసుకునే నిర్ణయం పట్ల కురవి గ్రామస్తులు విషమాయనికి గురవుతున్నారు. పంచాయితీ కార్యదర్శి తీసుకునే నిర్ణయంతో గ్రామంలోనే తీవ్ర వ్యతిరేకతను అప్పుడే ప్రజలు చర్చించుకుంటున్నారు.,కనీసం పేదవారికి కృతజ్ఞత భావం చూపకుండా తీవ్ర విమర్శలకు పాలవుతుదాని గ్రామస్తులు ముక్తకంఠంతో అనుకుంటున్నారు.

## ఇదే విషయం బాధితులు తెలిపిన వివరాల ప్రకారం:


గత ప్రభుత్వపాలనలోని గ్రామపంచాయతీ పాలకమండలి మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని మరణించిన వ్యక్తికి గ్రామపంచాయతీ ట్రాక్టర్ దాహన సంస్కారాలకు కట్టెలు తీసుకువెళ్లాలని గ్రామ ప్రజలకు సహాయ సహకారాలు అందించారు అని బాధితులు వాపోయారు. ఆ రూల్ ప్రకారంగానే 5సం"లనుండి కురవి మేజర్ గ్రామ పంచాయతీలోని మరణించిన వ్యక్తికి జి పి ట్రాక్టర్ కట్టెలు పంపించడం జరిగింది అని అన్నారు. అదే ఆనవాయితిని పంచాయతీ సెక్రెటరీ తూట్లు పొడుస్తున్నారని కుటుంబ బాధితులు ఆరోపిస్తున్నారు. గ్రామ స్థానికులు కాని గంటి రాజు మాట్లాడుతూ.. గ్రామంలోని మరణించిన కుటుంబనికి దాహన సంస్కారాలు కట్టెలు తీసుకువెళ్లే విధంగా అందరికీ పంపించిన విధంగా మా తల్లి ఎల్లమ్మ మరణించగా మా తల్లి గారి దాహన సంస్కారాలకు జిపి ట్రాక్టర్ పంపియాలని పంచాయతి సెక్రటరీ గారిని ఫోన్ ద్వారా కోరగా పంచాయితీ సెక్రెటరీ మాకు ఎంపీఓ గారు చనిపోయిన వారికి గ్రామపంచాయతీ ట్రాక్టర్ కట్టెలకు,వాటర్ కి పెట్టొద్దని పై ఆఫీసర్ ద్వారా నివేదికలు వచ్చాయని దానివల్ల ట్రాక్టర్ పంపడం జరగదని మరణించిన కుటుంబ బాధ్యతలతో చెప్పడం జరిగింది అని వారు వాపోయారు. మా తల్లి గారు మరణించారని జిపి ట్రాక్టర్ పంపియవలసిందిగా కోరగా ఆమె గ్రామపంచాయతీ లోని ఒకటే ట్రాక్టర్ ఉన్నందున చెత్తాచెదారం తరలించడానికే సరిపోతుంది ఆమె చెప్పడం జరిగిందని బాధితులు వాపోయారు. ఇదివరకే గ్రామ పంచాయతీలోని రెండు ట్రాక్టర్లు ను కొనుగోలు చేస్తే ఇట్టి కార్యక్రమాలకు కూడా ఉపయోగపడు కాదని బదిలిచరని బాధితుడు అన్నారు. ఇట్టి విషయంపై పంచాయతీ కార్యదర్శి కి నిజం పత్రిక ప్రతినిధి వివరణ కోసం ఫోన్ చేయగా ఫోన్ రింగ్ అవుతున్నా గాని ఫోన్ లిఫ్ట్ చేయలేదు,తదుపరి ఎంపీడీవోకి ఈ విషయంపై ఫోన్ చేయగా ఎంపీఓ గారు కొత్త వచ్చారు అని వారికి ఫోన్ చేసి వెంటనే విషయం మీకు తెలియజేస్తానని బదిలిచ్చారు.

# ఘనంగా ప్రపంచ ఆటో డ్రైవర్స్ దినోత్సవం




చెన్నరావుపేట్ రిపోర్టర్ ఆగష్టు 1(నిజం న్యూస్ )చెన్నారావుపేట మండల కేంద్రంలో ఈ రోజు ప్రపంచ ఆటో డ్రైవర్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ల యూనియన్ గౌరవ అధ్యక్షులు కంది క్రిష్ణ రెడ్డి యూనియన్ అధ్యక్షులు బండారి సత్యం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు..అనంతరం మండల కేంద్రంలోని బ్యాంక్ నుండి పాత మొగ్ధుమ్ పురం వరకు ఆటో డ్రైవర్లు భారీ ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో మండలం లోని వివిధ గ్రామాల ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు..

# జెసిబి తో మరమ్మతులు చేయించిన కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం



నర్సంపేట టౌన్ రిపోర్టర్ ఆగష్టు 1(నిజం న్యూస్ ) వర్షాకాలం కారణంగా 1వ వార్డులోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం నుండి కొల్లాపురం రాజేష్ ఇంటి వరకు ఉన్న మట్టి రోడ్డు బురదమయం కావడంతో. 1వ వార్డ్ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం వెంటనే స్పందించి జెసిబి తో మరమ్మతులు చేయించి వాహన రాకపోకలకై ఇబ్బందులు లేకుండా చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు కొల్లాపురం రాజేష్ పాల్గొన్నారు

# ప్రతిపక్ష హెూదాలో బిఆర్ఎస్ విఫలం

**- ప్రజాస్వామ్య వ్యవస్థలో బలమైన ప్రజాపక్షం : ప్రతిపక్షమే.**
**- ఎం సి పి ఐ ( యు ) నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజాసాహెబ్**




నర్సంపేట టౌన్ రిపోర్టర్ ఆగష్టు 1(నిజం న్యూస్ ) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జులై 23 – 2024 రోజు నుండి అసెంబ్లీ సమావేశాలను ప్రారంభించడం,ఈ సమావేశాలలోనే జులై 24న,2024 – 25 ఆర్థిక సంవత్సర రాష్ట్ర బడ్జెట్ ను కూడా ప్రవేశ పెట్టడం జరిగిందని,ఈ సందర్భంగా జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో బలమైన, బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా వ్యవహరించడంలో ప్రతిపక్ష బి. ఆర్.ఎస్ పూర్తిగా విఫలం కావడం జరిగిందని, స్థానిక నర్సంపేట లోని ఓంకార్ భవన్ లో ఏర్పాటు చేసిన డివిజన్ పార్టీ ముఖ్య నాయకత్వ సమావేశంలో ఎం. సి. పి. ఐ (యు ) నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజసాహెబ్ ఆరోపించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారంలోనే ఉండనవసరం లేదని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతిపక్ష హెూదానే సరైన ఆయుధమని, అట్టి ప్రతిపక్ష హెూదాను ఉపయోగించుకోవడంలో ఎంతో నైపుణ్యతను – చతురతను ప్రదర్శించాల్సి ఉంటుందని, అందుకు ప్రజల పట్ల, పేద వర్గాల సంక్షేమం పట్ల నిస్వార్థంతో కూడిన నిబద్ధత అవసరమని, అది ప్రతిపక్ష బి ఆర్ ఎస్ లో కనిపించడం లేదని అన్నారు. శాసనసభ సమావేశాలలో ప్రజా సమస్యలను వదిలేసి, రాజకీయ కక్షతో వ్యవహరిస్తూ నిన్న జరిగిన సమావేశాల నుండి బయటికి వచ్చి, రాష్ట్రవ్యాప్త నిరసనలకు పిలుపునివ్వడం చాలా విడ్డూరంగా ఉందని, ప్రజా సేవ చేయడానికి అధికారంలోనే ఉండనవసరం లేదనే సత్యాన్ని ప్రతిపక్ష బి ఆర్ ఎస్ గమనించి వ్యవహరించాలని కోరినారు. లేనిపక్షంలో అధికార కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలే ప్రమాదం ఉందని, అందుకు పూర్తి బాధ్యత ప్రతిపక్షమే వహించాలని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ డివిజన్ సహాయ కార్యదర్శి కొత్త కొండ రాజమౌళి, జిల్లా కమిటీ సభ్యులు, కుసుంబ బాబురావు, జన్ను రమేష్, కేశెట్టి సదానందం, కలకొట్ల యాదగిరి, నాగెల్లి కొమురయ్య, మార్త నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులను అరికట్టాలని , ఉపాధి హామీ కూలీలకు రావలసిన కూలీ డబ్బులను వెంటనే చెల్లించాలి



నర్సంపేట టౌన్ రిపోర్టర్ ఆగష్టు 1(నిజం న్యూస్ ) తెలంగాణ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులను అరికట్టాలని మరియు ఉపాధి హామీ కూలీలకు రావలసిన కూలీ డబ్బులను వెంటనే చెల్లించాలని కోరుతూ నర్సంపేట మండల తహసిల్దార్ గారికి మరియు ఎంపీడీవో గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి ఈర్ల పైడి పాల్గొని క్రింది విధంగా మాట్లాడినారు. సీజనల్ వ్యాధులను అరికట్టాలని మరియు ఉపాధి హామీ కూలీలకు రావలసిన కూలీ డబ్బులను వెంటనే చెల్లించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రతి గ్రామంలో హెల్త్ క్యాంపులు నిర్వహించి ప్రజలకు అన్ని రకాల మందులు అందజేసి వారి ప్రాణాలను రక్షించాలన్నారు. ప్రతి గ్రామంలో దోమ నివారణకు దోమల మందును స్ప్రే చేయాలన్నారు. అలాగే ఆరోగ్య కార్యకర్తల ద్వారా గ్రామంలో ఇంటింటికి తిరిగి సిజనల్ గా వస్తున్న వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు వృద్ధులకు, వితంతువులకు, బీడీ,చేనేత కార్మికులకు, గీత కార్మికులకు నెలకు 4000 రూపాయలు ఇస్తానన్న హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. అలాగే వికలాంగులకు నెలకు 6000 రూపాయల పెన్షన్ పెంచి ఇవ్వాల న్నారు. బి సి , ఎస్ సి , ఎస్ టి కార్పొరేషన్ ద్వారా అరుహులైన నిరుపేద యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి వారిని ఆర్థికంగా ఆదుకోని వారి కుటుంబాలకు బాసటగా నిలవాలన్నారు. కుటుంబంలో ఉండబడిన ప్రతి మహిళకు12000రూ"లు వెంటనే చెల్లించాలన్నారు. ప్రతి ఆటో కార్మికునికి నెలకు 15000/-రూపాయలు ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నర్సంపేటమండల తహసిల్దార్ మరియు ఎంపీడీవోలకు వినతిపత్రం సమర్పించడం జరిగినది . ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఈర్ల పైడి, జిల్లా నాయకులు శివరాత్రి కుమారస్వామి, అజ్మీర పుల్యా, అజ్మీర శివరాం పి వై ఎల్ నాయకులు ఈర్ల అనిల్ కుమార్, నూకాలమరి మహేందర్, గొర్రె రాజు, భర్తీపాక మధు, గొర్రె మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇన్నర్ రింగ్ రోడ్డు సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన కూడా ఛైర్మన్ ఇనగాల వెంకటరామ్ రెడ్డి



వరంగల్ ప్రతినిధి ఆగస్టు 1 నిజ%శీ% న్యూస్ వరంగల్ హనుమకొండ కాజీపేట ట్రై సిటి లలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కూడా ప్రతిపాదించిన ఇన్నర్ రింగ్ రోడ్డు ( ఐ ఆర్ ఆర్ ) గురించి ఈరోజు కూడా కార్యాలయంలో కూడా చైర్మన్ ఈనగాల వెంకటరామిరెడ్డి అధ్యక్షతన సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వరంగల్ కలెక్టర్ సత్య శారద దేవి వరంగల్ మున్సిపల్ కమిషనర్ కూడా పైచేర్మిన్ అశ్విని తానాజీ వాకాడే అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి మరియు ఆర్డిఓ ఎమ్మార్వోలు సంబంధిత మున్సిపల్ అధికారులు కూడా అధికారులు పాల్గొన్నారు


# సీఎం రేవంత్ రెడ్డి కి ధన్యవాదములు

**- రూపిక శ్రావణ్ కుమార్ యువజన కాంగ్రెస్ నర్సంపేట నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్**



నర్సంపేట రిపోర్టర్ ఆగష్టు 1(నిజం న్యూస్ )నాడు 1994 ప్రకాశం జిల్లా నాగులపాడు మండలం ఈదుముడు గ్రామంలో ప్రారంభించిన ఎస్సీ ఎస్టీ వర్గీకరణ రిజర్వేషన్ పోరాట సాధనకై నేటికీ 30 సంవత్సరాల సందర్భంగా ఈ చరిత్రకమైన విజయాన్ని సుప్రీంకోర్టు ఏడుగురు జడ్జిల ధర్మసానం ద్వారా సంచలనమైన తీర్పు ఇవ్వడం ఉద్యమకారులకు ఎస్సీ వర్గీకరణ పై మాదిగ ఉప కులాలకు ఎంతో సంతోషకరమైన విషయం దేశంలోనే వర్గీకరణ విషయంలో దళితులు అంటే తన సోదరులుగా భావించే మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఏ బి సి డి వర్గీకరణను అసెంబ్లీలో అమలు చేయడం మరియు సంపూర్ణమైన మద్దతు రాష్ట్ర%శీ% నుండి ప్రకటించడం మాదిగ ఉప కులాలకు ఏరాష్ట్ర ముఖ్యమంత్రి చేయలేని పనిని ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి దళిత శాసనసభ్యులందరి సమక్షంలో ఏబిసిడి వర్గీకరణ బిల్లుకు ఆమోదు తెలపడం సంతోషకరమైన విషయం దీనికి యావత్తు దేశం ఎస్సీ ఎస్టీ ప్రజలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులకు రుణపడి ఉంటామని ఉద్యోగ నియామకాల్లో కూడా ఏబిసిడి వర్గీకరణ చేస్తామని అసెంబ్లీ సాక్షిగా చెప్పడం సంతోషకరమైన విషయమని యూత్ కాంగ్రెస్ నర్సంపేట అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ రూపిక శ్రావణ్ కుమార్ అన్నారు

# ఎన్ సీ పీ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ గా.. గోలివాడ ప్రసన్న కుమార్ నియామకం



రామగుండం ఆగస్టు 1, నిజం న్యూస్. పెద్దపెల్లి జిల్లా:గురువారం నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సునిల్ జాదవ్ హైదరాబాద్ పార్టీ కార్యాలయం నుండి గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర ని ఎన్ సీ పీ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షునిగా.. రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ గా నియమిస్తూ.. నియమకపు ఉత్తర్వులను జారీచేశారు. ఈ సందర్భంగా గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర మాట్లాడుతూ.. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షునిగా, రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ గా నా నియామకానికి సహకరించిన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ కి, రాష్ట్ర అధ్యక్షులు సునిల్ జాదవ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ.. పెద్దపల్లి జిల్లాలో బూత్ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయడానికి కృషిచేస్తానని,పార్టీలో అన్ని కమిటీలను వీలైనంత త్వరగా పూర్తిచేస్తానని, ప్రజా సమస్యలపై ఎన్సీపీ పార్టీ తరపున ప్రభుత్వం పై పోరాడతామని అన్నారు. గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర ఎన్ సీ పీ పార్టీ జిల్లా అధ్యక్షునిగా నియమితులు కావడం పట్ల ఎన్ సీ పీ నాయకులు చల్లా ప్రవీణ్, సుంకె రాజు, గర్రెపెల్లి పరుశురాం, తాడిషెట్టి ప్రవీణ్, గడ్డం వెంకటేష్, సునిల్ , తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పక్షం

**- రైతులకు వ్యవసాయానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీఠ.**
**- రెండు లక్షల రుణమాఫీకి శ్రీకారం చుట్టిన సీఎం.**
**- మాట ఇచ్చి రైతు రుణమాఫీ చేసిండు.**
**- మండల యూత్ నాయకులు దడిగల శరత్.**



కురవి,నిజంచెపుతాం,జూలై,01:తెలంగాణ రాష్ట్రంలో రైతులు రుణమాఫి పై హర్షం వ్యక్తం చేస్తూ,కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మాట ఇచ్చి మాట నిలబెట్టుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని మండల యూత్ నాయకులు దడిగల శరత్ అన్నారు. కురవి మండల కేంద్రంలోని నిజం పత్రిక విలేకరితో మాట్లాడుతూ... మొదటిగా రైతు రుణమాఫీ ఒక లక్ష నుండి 1,50,000 వరకు చేసినారు.,పంద్రాగస్టు లోపు మొత్తం రుణమాఫీ చేసే దిశగా రూపకల్పన చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట తప్పలేదు అని,కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం అని స్పష్టం చేశారు. మాట ఇచ్చి మాటమీద నిలబడ్డ ఉన్నారంటే అది కేవలం సీఎం రేవంత్ రెడ్డి అని దానికి నిదర్శనం అని తెపినారు,.భారతదేశం గర్వించే విధంగా రైతు రుణమాఫీ చేస్తున్న ఘనుడు సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. భారతదేశం చరిత్రలోనే కనివిని ఎరగని రైతుల రుణమాఫీ చేయడం అంటే సామాన్య విషయం కాదని,ఇచ్చిన మాట ఇచ్చి మడవ తిప్పకుంట నెరవేర్చిన మహనీయుడు రేవంత్ రెడ్డి అని అన్నారు. రైతులకు వ్యవసాయానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీఠ వేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు లక్షల రుణమాఫీ చేసునందుకు రైతులందరూ ధన్యవాదములు తెలుపుతున్నారన్నారు.

# రైల్వే మినిస్టర్ అశ్వినివైష్ణవ్ ని కలిసిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి మహా-బాద్ పార్లమెంట్ సభ్యులు మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్



చెన్నరావుపేట్ రిపోర్టర్ ఆగష్టు 1(నిజం న్యూస్ ) కేంద్ర రైల్వే మినిస్టర్ అశ్విని వైష్ణవ్ ని కలిసి నెక్కొండ రైల్వే స్టేషన్లో ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అలాగే ఇంటర్సిటీ ఏక్స్ ప్రెస్ రైలును తిరిగి పునరుద్ధరించి శాశ్వతంగా ఆల్టింగ్ ఇవ్వాలని నెక్కొండ రైల్వే స్టేషన్ ఏడు మండలాల ప్రజలకు అందుబాటులో ఉండే ఏకైక రైల్వే స్టేషన్ కావడంతో నూతనంగా శాతవాహన,చార్మినార్,నవజీవన్, షిరిడి,కరీంనగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ లను నెక్కొండ లో హాల్టింగ్ ఇవ్వాలనీ కొరకు వినతి పత్రం అందించిన నర్సంపేట ఎమ్మెల్యే శ్రీ దొంతి మాధవరెడ్డి మరియు మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ ఈ సందర్భంగా కేంద్ర రైల్వే మంత్రివర్యులు అశ్విని వైష్ణవ్ సానుకూలంగా స్పందిస్తూ జిఎం కి ఫోన్ చేసి వివరాలు తెలుసుకొని పరిష్కరించాలని చెప్పడం జరిగింది. అదేవిధంగా నెక్కొండ రైల్వే స్టేషన్ లోని పలు సమస్యలపై స్పెషల్ ఆఫీసర్ నియమించాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావు గపర్వతగిరి మాజీ జెడ్పిటిసి సింగులాల్ తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలి: ఐ ఎఫ్ టి యు రమేష్



రామగుండం ఆగస్టు 1, నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా: రామగుండం పారిశ్రామిక కేంద్రంలోని, జీవో నెంబర్ 22 ను గెజిట్ చేసి, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలి. పి ఎస్ సి డబ్ల్యూ యు ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్ అన్నారు. గోదావరిఖనిలో కార్మికులతో గురువారం సమావేశం నిర్వహించిన అనంతరం, ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నెలలు గడుస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలపై ఇంతవరకు నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరమని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో.. ఈ విషయాన్ని మాట్లాడీ వెంటనే తగు నిర్ణయాన్ని తీసుకోవాలని వారు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుని స్వాగతిస్తున్నాం



**- వరంగల్ జిల్లా బీజేపీ నాయకులు రాణా ప్రతాప్ రెడ్డి**

నర్సంపేట టౌన్ రిపోర్టర్ ఆగష్టు 1(నిజం న్యూస్ )అణగారిన వర్గాల దశాబ్దాల పోరాటానికి న్యాయం జరిగింది. అలుపెరుగని పోరాటం చేసిన మంద కృష్ణ మాదిగ తో పాటు ప్రతి ఒక్కరికీ పేరుపేరునా శుభాకాంక్షలు అని .వరంగల్ జిల్లా బీజేపీ నాయకులు రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. వర్గీకరణకు మన ప్రధాని నరేంద్ర మోడీ పూర్తి మద్దతు ప్రకటించారు అని కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు మాయమాటలు చెప్పాయే తప్ప వర్గీకరణ చేయలేదు అని వారు అన్నారు అలాగే వారు మాట్లాడుతూ బిజెపితోనే సామాజిక న్యాయం సాధ్యం అని రామ మందిరం, కాశ్మీర్ సమస్య 370 ఆర్టికల్ రద్దు అన్నిటిని సామరస్యంగా పరిష్కారం చేసిన ఘనత బిజెపి ప్రభుత్వానిది అని ఎస్సీ వర్గీకరణ కూడా సామరస్యంగా అమలవుతుంది అని వారు అన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

**- నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

నర్సంపేట టౌన్ రిపోర్టర్ ఆగష్టు 1(నిజం న్యూస్ )ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం అని నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.మొదటి నుంచి ఈ అంశంపై టిఆర్ఎస్ చిత్తశుద్ధితో కృషి చేసింది.ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా అసెంబ్లీలో తీర్మానం చేశాం.జాతీయ పార్టీలైన టిఆర్ఎస్ బిజెపి వల్లనే వర్గీకరణ ఆలస్యం అయింది.మా పార్టీ అధినేత రేవంత్ రెడ్డి సీఎం హెూదాలో వర్గీకరణకు మద్దతుగా ప్రధానికి లేఖ స్వయంగా ఇచ్చారు.ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలు చేసిన పోరాట విజయమిదన్నారు.సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఆధారంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే వర్గీకరణ ప్రక్రియ ను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ తరపున ప్రభుత్వానికి మా సహకారం ఉంటుందన్నారు.తెలంగాణా ఉద్యమం కన్న ముందుగా ప్రారంభమైన వర్గీకరణ పోరాటం చివరగా విజయం సాధించడం సంతోషం అని వారు అన్నారు.

## సీజనల్ వ్యాధుల పైన అవగాహన



చెన్న రావుపేట రిపోర్టర్ ఆగష్టు 1(నిజం న్యూస్ )గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులకు సీజనల్ వ్యాధుల పట్ల, అవగాహన కార్యక్రమాన్ని చెన్నారావుపేట, పాపయ్యపేట, అమీనాబాద్, గ్రామాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ దయాకర్ హెచ్ఆర్ఏపియం ధర్మేంద్ర, మండల ప్రాజెక్ట్ మేనేజర్ ముక్కెర ఈశ్వర్, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు కట్టయ్య సుజాత, మంజుల, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భద్రయ్య, వివిధ గ్రామాల ఏఎన్ఎంలు, ఆశాలు, మహిళా సంఘాల నాయకులు, మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎం దయాకర్ గారు మాట్లాడుతూ..ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మొదటగా మన చేతుల్లోనే ఉందని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, ద్వారా సగం రోగాలు దూరం అవుతాయని, ఆరోగ్యశాఖ వారు, పత్రికలు మీడియా ద్వారా వచ్చే సందేశాలను పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు.%ఎతీ ఖజూఎ% ధర్మేంద్ర మాట్లాడుతూ వర్షాకాలం కారణంగా దోమల ఈగల ద్వారా వచ్చే రకరకాల జబ్బుల నుండి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, వేడివేడి ఆహార పదార్థాలు తినడం ద్వారా ఆరోగ్యం కాపాడుకోవచ్చు అని తెలిపారు. హెల్త్ ఆఫీసర్ భద్రయ్య గారు మాట్లాడుతూ డెంగ్యూ జ్వరాలు ప్రబలకుండా ఉండాలంటే ఇళ్లలో నీరు పేరుకుపోకుండా చూసుకోవాలని, రెండు మూడు రోజులు నిల్వ ఉన్న నీటిలో డెంగ్యూ దోమలు ఉత్పత్తి కావడానికి అవకాశం ఉన్నదని,, దోమలను నివారించడం ద్వారా, వివిధ జబ్బుల పట్ల అవగాహన పెంచుకోవడం ద్వారా, ప్రాథమిక స్థాయిలో అరికట్టుకుని ఆరోగ్యాలను కాపాడుకోవచ్చని దీనికోసం గ్రామస్థాయిలో ఆశాలు, ఏఎన్ఎంల సేవలు అందరికి అందుబాటులో ఉన్నవని తెలపడం జరిగింది. మండల ప్రాజెక్టు మేనేజర్ ముక్కెర ఈశ్వర్ మాట్లాడుతూ.. మహిళా సంఘాల ద్వారా ఆరోగ్య అవగాహన పెంపొందించడం ద్వారా.. ప్రజలలో వేగంగా చైతన్యం వస్తుందని, సీజనల్ వ్యాధుల పట్ల అందరం ఒక్కతాటిగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా, జబ్బుల పట్ల అవగాహన పెంచుకోవడం ద్వారా, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండడం ద్వారా ఆదాయాన్ని, ఆరోగ్యాన్ని, కాపాడుకోవచ్చని ఏపిఎం ఈశ్వర్ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల గ్రామ సంఘాల నాయకులు మహిళలు ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీకి రూ:10 వేలు డొనేషన్



**- ఎంపీడీవో పి విజయ**

డోర్నకల్ నియోజకవర్గం ప్రతినిధి మరిపెడ ఆగస్టు 01 నిజం న్యూస్ మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం తాళ్ల ఉకల్లు గ్రామపంచాయతీ పరిధిలోని చిత్తలూరి మల్లయ్య అలియాస్ ఎర్రోళ్ల మల్లయ్య సహకారంతో గ్రామపంచాయతీ అభివృద్ధికి తన వంతు సహాయంగా పదివేల రూపాయలను డొనేషన్ చేశారని మరిపెడ ఎంపీడీవో, ఆ గ్రామ .ప్రత్యేక అధికారి పి విజయ తెలిపారు. గురువారం తాళ్ల ఉకాల్ గ్రామాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్పంచుల పరిపాలన పూర్తయిపోయిన తర్వాత ప్రత్యేక అధికారుల పాలన రావడంతో నిధులు లేక గ్రామపంచాయతీలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో మల్లయ్య లాంటి వ్యక్తులు ముందుకొచ్చి ఆర్థిక సాయం అందించడం అభినందనీయమన్నారు. సానిటేషన్, ఖర్చుల నిమిత్తం కోసం పదివేల రూపాయలు ఖర్చు చేయాలని ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శికి ఆదేశించారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎర్ర రవి, చిత్తలూరి మల్లయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ దేవయ్య, మల్టీపర్పస్ వర్కర్లు తదితరులు ఉన్నారు.

## కొండ మురళి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్పొరేటర్లు



వరంగల్ ప్రతినిధి ఆగస్టు 1 నిజం న్యూస్ వరంగల్ మాజీ ఎమ్మెల్సీ రాష్ట్ర నాయకులు కొండ మురళీ ఆధ్వర్యంలో ఓ సిటీ క్యాంప్ ఆఫీసులో కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకున్న గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు సోమి శెట్టి ప్రవీణ్ పల్లం పద్మ రవి భోగి సువర్ణ సురేష్ తదితరులు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది

## ఆకవరం శ్రీనివాస్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ స్టేట్ పెన్షన్స్ అసోసియేషన్



వరంగల్ ప్రతినిధి 1 నిజం న్యూస్ ఆకవరం శ్రీనివాస్ కుమార్ డిప్యూటీ డైరెక్టర్ ట్రెజరిస్ (ఒ /ఒ డిటిఓ ) హనుమకొండ కార్యాలయంలో బాధ్యతలు తీసుకున్న సందర్భంగా ఆకవరం శ్రీనివాస్ కుమార్ ను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ తెలంగాణ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ హనుమకొండ వరంగల్ రాష్ట్ర పెన్షనర్ల సంఘం సన్మానం చేయడం జరిగింది

## గిరిజనుల భూముల సమస్యలను పరిష్కరించాలి..

**- మెడికల్ కాలేజ్ పేరుతో మాజీ ప్రజా ప్రతినిధులు భూకబ్జాలకు పాల్పడ్డారు**

**- గిరిజనులకు న్యాయం చేయాలని జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ ను కోరిన బోడ రమేష్ నాయక్**

**- లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు మహబూబాబాద్**



మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 01 (నిజం న్యూస్) మహబూబాబాద్ కలెక్టర్ సమీకృత కార్యాలయంలో ఏర్పాటు చేసిన రివ్యూ మీటింగ్ లో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ను కలిసి మహబూబాబాద్ గిరిజన జిల్లాలో ఉన్నటువంటి గిరిజనుల సమస్యలను పరిష్కరించాలని కోరారు ఈ సందర్భంగా రమేష్ నాయక్ మాట్లాడుతూ బాబు నాయక్ తండ సాక్రియ తండా కు చెందిన గిరిజన లంబాడీల భూములను గతంలో మెడికల్ కాలేజ్ పేరుతో వారికి ఉండబడిన వ్యవసాయ భూములు ఆక్రమించుకొని కొంత భూమిలో మెడికల్ కాలేజీ నిర్మించారు మిగతా భూమిలో మాజీ ప్రజా ప్రతినిధులు వేరే సర్వే నెంబర్లతోటి ఆక్రమించుకుని కబ్జాకు పాల్పడ్డారు. కానీ వారికి ఇప్పటివరకు నష్టపరిహారం కానీ భూమి బదులు, భూమి గానీ ఇప్పించలేదు. కనీసం సర్వే కూడా చేయడానికి రెవెన్యూ అధికారులు ముందుకు రావడం లేదు ఆ తండా వాసులు జిల్లా కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్న కూడా ఫలితం లేకపోయింది. ఇకనైనా వారికి నష్టపరిహారం తో పాటు జీవనాధారం కోసం వారికి భూమిని కేటాయించాలని కోరారు.

**భూక్య శ్రీను భూమిని సర్వే చేయాలి**

శనిపురం రెవిన్యూ శివారులోని సర్వేనెంబర్ 275, 278, 279 లలో మరియు వారి కుటుంబ సభ్యులకు చెందిన భూములపై ఒక గిరిజన లంబాడి కుటుంబానికి చెందిన వ్యక్తి భూక్య శ్రీను హైకోర్టుకు వెళ్లి భూమి సర్వే చేయాలని ఆర్డర్ తీసుకువచ్చిన కూడా ఈ జిల్లాలో ఉండే కొంతమంది అవినీతి అధికారులు సర్వే చేయడానికి తాత్సారం చేస్తున్నారు. సాధారణంగా తెల్ల పేపర్ పై భూమిని సర్వే చేయాలని రాసి తాసిల్దార్ కార్యాలయంలో ఇస్తే సర్వే చేయాల్సింది పోయి ఒక గిరిజన లంబాడి వ్యక్తి హైకోర్టు నుండి రెండుసార్లు సర్వే చేయాలని ఆర్డర్ తీసుకొచ్చిన కూడా అధికారులు సహకరించడం లేదంటే అధికారులు ఏ విధంగా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారో దీన్ని ద్వారానే తెలుస్తుంది అన్నారు. ఇకనైనా భూక్య శ్రీను కు సంబంధించిన భూమిని హైకోర్టు ఆదేశానుసారం సర్వే చేపించి, హద్దులు ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా వి ఎస్ లక్ష్మీపురం హజారియా తండా చెందిన గిరిజన లంబాడీలకు ఐ టి డి ఏ ఏటూరు నాగారం ద్వారా భూమి కొనుగోలు పథకం కింద గిరిజనులకు వచ్చిన భూములకు వారికి కేటాయించాలి అని కోరారు పై సమస్యలన్నింటికీ గాను జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ సానుకూలంగా స్పందించి తక్షణమే మహబూబాద్ జిల్లాలో గిరిజనులకు ఉండబడిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ కు జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ ఉపాధ్యక్షుడు భూక్య బాలాజీ నాయక్, టౌన్ అధ్యక్షుడు ధరావత్ హాతీరాం నాయక్, అనసూర్య, వినోద్, భూక్య శ్రీను, రవీందర్, బాబు సింగ్ తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ వర్గీకరణ న్యాయ బద్ధమైనది సంచలన తీర్పు ఇచ్చిన సుప్రీంకోర్టు

**- మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల సుదీర్ఘ ఉద్యమ పోరాటానికి పాదాభివందనాలు తెలియజేసిన మండల నాయకత్వం**

**- తెలంగాణలో ఎస్సి రిజర్వేషన్ వెంటనే అమలు చేస్తాను ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి.**



వెంకటాపురం(నూగూరు) ఆగస్టు /01 గురువారం సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ పై సంచలన తీర్పు ఇచ్చింది. ఎస్సీ ఏ బి సి డి వర్గీకరణ సమర్థనియమని దీనిపై రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కలిపిస్తూ ఆదేశాలు జారీ చేసింది. విద్యా ఉద్యోగాలు రిజర్వేషన్ కోసం ఎస్సీ వర్గీకరణ అవసరమని జస్టిస్ చంద్ర చూడ్ నేతృత్వంలో ఏడుగురు సభ్యుల ధర్మాసనం 6:1 నిష్పత్తిలో తీర్పు విలువరించింది. అదేవిధంగా తెలంగాణలో ఎస్సీ ఏబిసిడి వర్గీకరణను వెంటనే అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఎస్సీ ఎస్టీ ఉప వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పును ఆయన స్వాగతించారు. అవసరమైతే ఇప్పటికే ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్ లలో వర్గీకరణ అమలు చేసేలా ఆర్డినెన్స్ తెస్తామన్నారు. మాదిగ ఉప కులాలకు న్యాయం చేస్తామని అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా నూగురు వెంకటాపురం మండల కేంద్రంలోని మెయిన్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, టపాసులు కాల్చి, మిఠాయిలు తింటూ, సంబరాల జరుపుకున్న ఎమ్మార్పీఎస్ మండల నాయకులు. సుప్రీంకోర్టు తీర్పు పై హర్ష వ్యక్తం చేసిన ఎమ్మార్పీఎస్ మండల నాయకులు. ఈ విధంగా రాష్ట్ర అధ్యక్షులు మందకృష్ణ మాదిగకి కృతజ్ఞతలు తెలియజేసిన మండల అధ్యక్షుడు శివ, ఉపాధ్యక్షులు కోగిల ఆనంద్, గ్రామ అధ్యక్షుడు గుద్దేటి చంటి, ఎం ఎస్ పి మండల అధ్యక్షుడు యాసం మహేష్, సీనియర్ నాయకులు కోగిల మల్లికార్జున్, గుగ్గిలా నరేందర్,వేల్పుల మల్లేష్, తోకల నవీన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రామగుండం రైల్వే స్టేషన్ లో ఘనంగా ఆటో డ్రైవర్స్ డే దినోత్సవ వేడుకలు




రామగుండం ఆగస్టు 1, నిజం న్యూస్. రామగుండం రైల్వే స్టేషన్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో.. రామగుండం పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ సమ్మయ్య ను ఆటో యూనియన్ నాయకులు సన్మానించి, ఆటో డ్రైవర్స్ డే దినోత్సవ సందర్భంగా కేక్ కటింగ్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో రామగుండం ఎస్సై సమ్మయ్య మాట్లాడుతూ.. ఉద్యోగాలు లభించని పక్షంలో నిరుత్సాహపడకుండా ఆటో డ్రైవర్లుగా సిద్ధపడి తమ కుటుంబాలను పోషించుకున్న ఆటో డ్రైవర్ కు అభినందనలు తెలిపారు. రామగుండం పరిశ్రామిక ప్రాంతాల్లో ఆటోలు నడిపే ఆటో డ్రైవర్లు ఎంతో నీతి నిజాయితీ వంతులుగా ఉన్నట్లు తాను తెలుసుకున్నానని, అదే విధంగా భవిష్యత్తులో మరింత మంచితనంతో నమ్మకం తెచ్చుకునేలా.. ఆటో డ్రైవర్లు ఉండాలని ఆయన ఆటో డ్రైవర్లకు సూచించారు. అలాగే ఆటో డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్ లో మరియు ఇన్సూరెన్స్ మరియు ఇతర డాక్యుమెంట్స్ కచ్చితంగా చేయించుకోవాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు మరియు ఆటో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా, వైద్యం పై హ్యూమన్ రైట్స్ పోరాటం

**- హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ హమీద్:**




తంగళ్లపల్లి, ఆగస్టు 1, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం కేంద్రంలో గల జిల్లా నవీన్ పంతులు ఇంటి వద్ద హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షుడు మొహమ్మద్ హామీద్, వర్కింగ్ ప్రెసిడెంట్ అక్బర్, జనరల్ సెక్రటరీ హనీఫ్, అడ్వైజర్ జిల్లా నవీన్ హ్యూమన్ రైట్స్ మహిళా అధ్యక్షురాలు షాహిదా బేగం, యూత్ అధ్యక్షుడు రాగుల ప్రశాంత్, జిల్లా కార్యదర్శి దాసరి వెంకటేశం, జిల్లా కోఆర్డినేటర్ మంత్రి రాంప్రసాద్, ఆర్గనైజర్ సెక్రటరీ కోడం మైసయ్య, జిల్లా ఇన్చార్జి కైరం కొండ బాలకిషన్, జాయింట్ సెక్రటరీ జక్కుల అన్వేష్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ హమీద్ మాట్లాడుతూ, హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ తరుపున ప్రజలకు సరైన విద్య, వైద్యం అందించే విదంగాను క్రుషి చేస్థామని, ప్రజలు యొక్క ఆరోగ్యాన్ని దృష్టిలో వుంచుకొని ప్రతి నేలకు ఒక్క సారి గ్రామ గ్రామాల్లో మేడికల్ క్యాంపులను వైద్యులచే నిర్వాహిస్తామని, జిల్లాల్లోని, జిల్లా పరిధిలోని వివిధ ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నా ప్రతి విద్యార్థుకి సరైన, న్యాయమైన విద్యను అందించె విధంగా హ్యూమన్ రైట్స్ సభ్యుల కార్యాకలాపాలు కోన సాగుతాయని, తీర్మానం తీసుకున్నామని అన్నారు. విద్యా, వైద్య పరంగా ఎలాంటి సమస్యలున్నా ప్రజలు మా దృష్టికి తీసుకు రావాలని, ప్రజల హక్కులుకై పోరాడేదే హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ యొక్క ముఖ్య వుద్దేశం అని, తేలిపారు. అనంతరం మీటింగ్ కు హాజరై విజయ వంతం చేసిన సభ్యులకు ధన్యవాదాలు తెలియ జేశారు.

## ఎస్సీ,ఎస్టీ వర్గీకరణ పై సుప్రీం తీర్పు చారిత్రాత్మకం



తొర్రూర్ ఆగస్టు 01(నిజం న్యూస్) ఎస్సీ ఎస్టీ ఉప వర్గీకరణ కు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ ఈరోజు సుప్రీం కోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పు ను స్వాగతిస్తూ బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద మిఠాయిలు పంచిపెట్టి సంబురాలు చేయడం జరిగింది.అనంతరం ఎస్సీ వర్గీకరణకు ప్రత్యేక చొరవ చూపి సమస్య పరిష్కారం కోసం క్రుషి చేసిన ప్రధాని నరేంద్ర మోడీ మరియు ఎస్సీ వర్గీకరణ కోసం గత ముప్పై ఏళ్ళుగా ఉద్యమిస్తున్న పోరాట యోధుడు మందక్రిష్ణ మాదిగ చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్సీ మోర్చా తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు మంగళపల్లి యాకయ్య మాట్లాడుతూ గత ముప్పై ఏళ్ళుగా ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి ఈరోజు సుప్రీం కోర్టు ధర్మాసనం చారిత్రాత్మక తీర్పునిచ్చింది అని తెలిపారు.ఈతీర్పు కారణంగా ఎస్సీ ఎస్టీ వర్గాలకు మేలు జరుగుతుందని తెలిపారు.ఎస్సీఉప వర్గీకరణ కోసం గత ముప్పై ఏళు ్లగా అలుపెరుగని పోరాటం చేసిన యోధులు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని,భావి తరాల భవిష్యత్తు కోసం వారు చేసిన పోరాటం అద్వితీయమైనదని, ప్రధాని నరేంద్ర మోడీ స్వయంగా హైదరాబాద్ కు వచ్చి ఎస్సీ వర్గీకరణకు మద్దతు పలికి, వర్గీకరణ కోసం గత ముప్పై ఏళ్ళుగా ఉద్యమిస్తున్న మందక్రిష్ణ మాదిగ తో భారీ బహిరంగ సభ లో పాల్గొని వర్గీకరణ కోసం క్రుషి చేస్తానని,ఎన్ని అడ్డంకులు సృష్టించినా వర్గీకరణ ఆగదు అని, వర్గీకరణకు బీజేపీ కట్టుబడి ఉందని ఇచ్చిన మాట ప్రకారం ప్రత్యేక చొరవ చూపి వర్గీకరణ కల సాకారం కావడం లో కీలక భూమిక పోషించారు అని తెలిపారు.మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు , కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి లు కూడా వర్గీకరణ కోసం క్రుషి చేశారు అని వారికి ఎస్సీ ఎస్టీ వర్గాల తరుపున ధన్యవాదాలు తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సుప్రీం కోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పు ను అనుసరించి పోటీ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన వారికి నియామకాలు చేపట్టాలని కోరారు.ఈకార్యక్రమంలో బీజేపీ,బీజేవైఎం నాయకులు పల్లె కుమార్,పైండ్ల రాజేష్,గట్టు రాంబాబు, గట్ల భరత్, కాగు నవీన్, గంధం రాజు,చెన్నోజు విజయ్ కుమార్, నడిగడ్డ సందీప్,శీలం శ్రీనాథ్,నర్కుటి ఛలపతి రాజ్, భూక్యా నాగేష్ నాయక్,వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## రిలే నిరాహార దీక్షలకు సంఘీభావం తెలిపిన సిఐటియు నేతలు



రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్ట్1, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల పవర్లూమ్ వస్త్ర పరిశ్రమలో నెలకొన్న సంక్షోభాన్ని నివారించి వస్త్ర పరిశ్రమపై ఆధార పడ్డ వారందరికీ వెంటనే ఉపాధి కల్పించాలని పలు డిమాండ్లతో (జెఏసి) ఆధ్వర్యంలో సిరిసిల్లలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద గత11రోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు గురువారం సిఐటియు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎగమంటి ఎల్లారెడ్డి, కోడం రమణలు సంఘీభావం, (మద్దతు) తెలియజేసి ప్రభుత్వం వెంటనే జెఎసి ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలని లేకుంటే జిల్లాలోని అన్ని రంగాల కార్మికులను ఐక్యం చేసి పోరాటాలలో భాగస్వామ్యం అవుతామని హెచ్చరించారు.

## వృద్ధురాలు పై వీధి కుక్కలు దాడి

**- వృద్ధురాలు మృతి**



ముస్తాబాద్, ఆగస్ట్1, (నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం సేవాళాల్ తండాలో వీధి కుక్కలు ఓ వృద్ధురాలి చావుకు కారణం అయ్యాయి.పిట్ల.రాజ్యలక్ష్మి అనే వృద్ధురాలు, అనారోగ్యం వల్ల మంచానికి పరిమితమైంది. రాజ్యలక్ష్మి కుటుంబ సభ్యులు వ్యవసాయ పనులు చేసుకుని నిద్రలోకి జారుకున్నారు. ఇంటి పెద్ద దిక్కు అయిన రాజ్యలక్ష్మి కి ఇంటి పక్కన ఒక గది కేటాయించారు. ఈ గదిలోని ఆమె గత నాలుగు సంవత్సరాలుగా ఉంటుంది. రోజు మాదిరిగానే తన పాత ఇంట్లో నిద్రలోకి జారుకుంది. ఈ క్రమంలో గ్రామంలోని వీధి కుక్కలు రాజ్యలక్ష్మి ఇంట్లో కి చొరబడి, రాజ్యలక్ష్మి శరీర భాగాలను పీక్కు తిన్నాయి. దీంతో రాజ్యలక్ష్మి అక్కడికక్కడే మృతి చెందింది. దీంతో గ్రామంలో ఒక్క సారిగా విషాద ఛాయలు అలుము కున్నాయి.గత కొంతకాలంగా పిచ్చి కుక్కల దాడులు జిల్లా వ్యాప్తంగా అధిక మయ్యాయి.పిచ్చి కుక్కల నివారణకు ప్రత్యేక బలగాలను ఏర్పాటు చేసి కుక్కల భారీ నుండి తమను కాపాడాలని జిల్లా ప్రజలు వేడుకుంటున్నారు.

## తెలంగాణ లో రాష్ట్ర ఆటో డ్రైవర్ల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



జనగాం జిల్లా ఆగస్టు 1( నిజం చెప్పుతా %శీ%): జె ఎ డి యు జండా ఆవిష్కరించిరాష్ట్రంలో ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించడం కోసం ఆటో డ్రైవర్ల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని జేర్పుతుల కుమార్ ఈ సందర్భంగా అన్నారు ఆటో డ్రైవర్ల సమస్యలపై జనగామ జిల్లా అడిషనల్ కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జె ఎ డి యు వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా నాయకులు

# ఎస్సీ ఎస్టీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పుపై బీజేపీ నాయకుల సంబరాలు




కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం ఆగస్టు 1 (నిజం చెపుతాం న్యూస్)సుప్రీం తీర్పుపై మందకృష్ణ మాదిగ బహుద్వేగం ఎస్సీ ఎస్టీల ఉప వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పును మందకృష్ణ మాదిగ స్వాగతించారుకామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సంబరాలు బాన్సువాడ పట్టణంలో భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ 30 సంవత్సరాలు ఎదురు చూస్తున్న ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడుతున్న మందకృష్ణ మాదిగ కష్టం ఫలించిందని అన్నారు ఎస్సీ వర్గీకరణ చేయాలంటూ సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పును వెలువరించడం బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు హైదరాబాదులో జరిగిన ఓ బహిరంగ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎస్సీ వర్గీకరణ చేసి తీరుతామని వెల్లడించారు అంతేకాకుండా మందకృష్ణ మాదిగ తన సోదరుడు అంటూ అలింగణం చేసుకున్నారు త్వరలోనే నీ శ్రమ ఫలిస్తుందని నరేంద్ర మోడీ చేసిన వాక్యాలు నేడు ఫలించాయని అన్నారు బాన్సువాడ లో ఎమ్మార్పీఎస్ బాబు జగ్జీవన్ రాయి సంఘం ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ ఫోటోకు క్షీర అభిషేకం చేశారు దీనికి కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు రావడం ఆనందంగా ఉంది అన్నారు ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్ బిజెపి జిల్లా కార్యదర్శి పయ్యాల శంకర్ గౌడ్ అనిల్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# రైల్వే బడ్జెట్‌లో గ్రాంట్‌ల డిమాండ్ పై లోక్ సభ లో మాట్లాడిన నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి

**- తెలంగాణ లోని 10 జిల్లాలకు తొమ్మిది జిల్లాలను వెనుకబడిన జిల్లాలుగా అప్పటి కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.**

**- వెనుకబడిన ప్రాంత అభివృద్ధి పథకం కింద ప్రత్యేక కేసుగా తీసుకోవాలి, తద్వారా ప్రాంతం అభివృద్ధి పదంలో నడుస్తుంది.**



నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి సిద్ధిక్ ఆగష్టు 01 (నిజం చెపుతాం ):-కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో కొత్తగా ఏర్పాటు చేయబోతున్న రైల్వే లైన్ల పై ప్రత్యేకంగా దృష్టి సారిస్తూ లోక్సభలో రైల్వే బడ్జెట్ ల పై చర్చలో డాక్టర్ మల్లు రవి ఎంపీ నాగర్‌కర్నూల్ లోక్ సభలో మాట్లాడుతూ రైల్వే బడ్జెట్‌లో గ్రాంట్‌ల డిమాండ్ పై మాట్లాడేందుకు నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు. నేను తెలంగాణా రాష్ట్రంలోని అత్యంత వెనుకబడిన పార్లమెంటరీ నియోజకవర్గం, నాగర్‌కర్నూల్ నుండి ఎన్నికయ్యాను.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ సమయంలో, తెలంగాణలోని పది జిల్లాలకు తొమ్మిది జిల్లాలను వెనుకబడిన జిల్లాలుగా అప్పటి కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.నా పార్లమెంటరీ నియోజకవర్గం నాలుగు జిల్లాలు - నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగులాంబ-గద్వాల్,రంగారెడ్డి జిల్లాల పరిధిలోకి వస్తుంది.నాగర్‌కర్నూల్ పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలోకి వచ్చే ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒక్క గద్వాల్ అసెంబ్లీ నియోజకవర్గం మాత్రమే రైల్వే లైన్‌తో అనుసంధానించబడి ఉంది.దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డిమాండ్లు :- (1) గద్వాల్ నుండి వనపర్తి, నాగర్ కర్నూల్ , అచ్చంపేట మీదుగా ముచ్చర్ల వరకు కొత్త రైల్వే లైన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ చాలా కాలంగా పెండింగ్‌లో ఉంది.ఈ లైన్ ఒకటి కంటే చాలా సార్లు సర్వే చేయబడింది. రిటర్న్‌లు వేతనంగా ఉండవు అనే కారణంతో నిలిపివేయబడింది.(2) జడ్చర్ల నుండి నంద్యాల మధ్య నాగర్ కర్నూల్ , కొల్లాపూర్ మీదుగా మరో కొత్త లైన్‌ను 2006లో సర్వే చేసి రిటర్న్‌లు చెల్లించడం లేదన్న కారణంతో నిలిపివేశారు.(3) ప్రస్తుతం సర్వేలో ఉన్న సూర్యాపేట, నక్రేకల్, నల్గొండ, కల్వకుర్తి, నాగర్ కర్నూల్ , వనపర్తి మీదుగా డోర్నకల్ నుండి గద్వాల్ వరకు ఒక కొత్త రైల్వే లైన్ ఉంది.సర్వే పూర్తయిన వెంటనే ఈ కొత్త లైన్‌ను ప్రాధాన్యత పై చేపట్టాలి.(4) చాలా ముఖ్యమైన డోర్నకల్ నుండి గద్వాల్ వరకు, పైన పేర్కొన్న లైన్లను (పాయింట్ నెం. 1, 2) కూడా వెనుకబడిన ప్రాంత అభివృద్ధి పథకం కింద ప్రత్యేక కేసుగా తీసుకోవాలి, తద్వారా ప్రాంతం అభివృద్ధి కి తలుపులు తెరవబడుతుంది.(5) ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం వాగ్దానం చేసినట్లు కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ని చేపట్టాలి.(6) గద్వాల్‌లో రైల్వేకు చెందిన భారీ మొత్తంలో భూమి అందుబాటులో ఉంది, ఇక్కడ పాలిటెక్నిక్ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల, సూపర్ స్పెషాలిటీ రైల్వే ఆసుపత్రిని ఏర్పాటు చేయాలి.చైర్‌పర్సన్, ఇప్పుడు నేను నా నియోజకవర్గం కాకుండా తెలంగాణ రాష్ట్రం మొత్తానికి వచ్చాను. వికారాబాద్ నుంచి కొడంగల్, నారాయణపేట, మక్తల్ మీదుగా కృష్ణాకు ఒక రైల్వే లైన్ సర్వేలో ఉంది.వికారాబాద్, కొడంగల్, నారాయణపేట, మక్తల్ నగరాల అభివృద్ధికి కూడా ఈ లైన్ ఎంతో కీలకం.అందువల్ల, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ మార్గాలను చేపట్టాలని రైల్వే మంత్రిని కోరుతున్నాను.పటాంచెరీరు నుంచి నిజామాబాద్ మీదుగా ఆదిలాబాద్ వరకు కొత్త లైన్ సర్వేలో ఉంద.రామగుండం నుంచి మునుగూరు వరకు మరో కొత్త లైన్ సర్వే కొనసాగుతోంది.అలాగే కరీంనగర్ నుంచి హసన్‌పర్తి వరకు కొత్త రైల్వే లైన్ సర్వే కొనసాగుతోంది.సర్వేలో ఉన్న మూడు ప్రతిపాదిత కొత్త లైన్లను ప్రస్తుత రైల్వే బడ్జెట్‌లో చేపట్టవచ్చని పైన పేర్కొన్నది, ఈ వెనుకబడిన ప్రాంతాల కనెక్టివిటీ మరియు అభివృద్ధిని మెరుగుపరచడానికి ఇది సహాయపడుతుంది.నేను కూడా సలహా ఇస్తున్నాను. ప్రయాణీకులకు సమయపాలన, భద్రత సౌకర్యాలను తీసుకురావడానికి మంత్రి.ఈ రైల్వే బడ్జెట్‌లో మనం చూపుతున్న ప్రగతి ప్రగతికి చిహ్నం మాత్రమే కాకూడదు. ఇది ఇతర పరిణామాలకు ఉత్ప్రేరకం చిహ్నంగా ఉండాలి.ఇంధనం, ఖనిజాలు, సిమెంట్, పోర్ట్ కనెక్టివిటీ కోసం మూడు ఆర్థిక రైల్వే కారిడార్‌లను.అనుసంధానించడానికి ఆసక్తి చూపుతున్న పీఎం గతి శక్తి మిషన్‌ను కూడా రైల్వే బడ్జెట్ హైలైట్ చేస్తోంది. దేశానికి రైల్వేలకు ఆర్థిక ప్రయోజనం చేకూర్చడం కోసమే ఇది.దీనికి నేను అంగీకరిస్తున్నాను సార్, వెనుకబడిన రాష్ట్రాలు వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి రైల్వే మంత్రికి పీ.ఎం గతి శక్తి మిషన్ ఉంది.మీరు ఆ మిషన్ వర్క్ తీసుకుంటే, చాలా వెనుకబడిన రాష్ట్రమైన మన తెలంగాణ రాష్ట్రం చాలా కాలంగా రైల్వే కనెక్షన్లు లేని నగరాలను కలుపుతూ రైల్వే ప్రయోజనం పొందుతుంది. ఆ తర్వాత వెనుకబడిన ప్రాంతాలకు అభివృద్ధి తలుపులు తెరుస్తారు.తెలంగాణా వంటి వెనుకబడిన రాష్ట్రాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి చెందాలని నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎంపీ డాక్టర్.మల్లు రవి కోరారు.

# హాస్పిటల్ వెళ్లి ఆర్థిక సాయం చేసిన డాక్టర్ పైడి ఎల్లారెడ్డి



కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం ఆగస్టు 1 (నిజం చెపుతాం న్యూస్) హైదరాబాద్ యశోద హాస్పిటల్ లో చద్మల్ తండా బాలు మెకానిక్ గారికి నిన్న రాత్రి బైక్ యాక్సడెంట్ అయిందని తెలుసుకున్న వెంటనే...లిడా. పైడి ఎల్లారెడ్డి శాస్త్రవేత్త హాస్పిటల్ కు వచ్చి బాలు మెకానిక్ గారి ఆరోగ్య గురించి తెలుసుకొన్ని మరియు వారి అన్న బర్ధవాల్ దేవిసింగ్ ని మరియు కుటుంబసభ్యులకు పరామర్శించి, దేవుడు ఆశీర్వాదము వుంటాదని, ధైర్యంగా వుండాలని ధైర్యం ఇవ్వడం జరిగింది మరియు తన వంతు ఆర్థిక సహాయం 10,000=00రూపాయలు అందించిన్నారు వారితో పాటు గాంధారి సోసైటీ డైరెక్టర్ రాథోడ్ నెహ్రూ , బిర్మల్ తండా మాజీ సర్పంచ్ ధర్బార్ నాయక్ , నాగ్లూర్ సాయిలు , ఇంద్రజిత్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# తెలంగాణ ఆయుర్వేద విజ్ఞాన సదస్సులో సిరిసిల్ల వాసికి అరుదైన గౌరవం




రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్ట్ 1, (నిజం చెపుతాం) యాదగిరి గుట్ట అఖిల భారత పద్మశాలి సత్రంలో పారం పర్య వైద్య మహా సంఘం సంప్రదాయ ఔషధ విజ్ఞాన సదస్సులో సిరిసిల్ల వాసికి అరుదైన గౌరవం లభించింది. తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల వివిధ ప్రాంతాల నుండీ 250 మంది ఆయుర్వేద వైద్యుల హాజరు కాగా రాజన్న సిరిసిల్ల జిల్లా నెహ్రూనగర్ కు చెందిన ఆయుర్వేద వైద్యులు జిందం కమలాకర్ కి అవార్డ్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఇందులో ఆల్ ఇండియా ఆయుష్ ప్రోపిసర్ సురేష్ జేకొటియ జమాల్ కాన్ తెలంగాణ పారంపర్య వైద్య మహా సంగం అద్యక్షుడు దొంత యాత్రి మహా ఋషి బాను ప్రసాద్ శ్రీనివాస్ రామంచి లక్షమన స్వామి నర్సయ్య పారం పర్యా మహా సంఘం అధ్యక్షుడు చెంద్రశేకర్ రాజు అభినందించారు. ఈ సందర్భంగా కమలాకర్ మాట్లాడుతూ, ఎన్నో దీర్ఘకాలిక మొండి వ్యాధులకు మన ఆయుర్వేదంలో వాటికి శాశ్వత పరిష్కారం దొరుకుతుంధని మన చుట్టూ ఉండే చెట్లు మొక్కలు మనకు ప్రాణ వాయువు అని ప్రతి ఒక్కరూ చెట్లను నటి పర్యావరణన్ని కాపాడాలని నిత్య జీవితంలో మనం తినే అలవాట్లు మారడం వల్ల మనకు అనేక రోగాలను తెచ్చి పేడుతున్నాయని అతిగా మందులు వాడటం వల్ల లివర్ కిడ్ని హార్ట్ ఎటాక్ వంటి వ్యాధులు అతి చిన్న వయసులోనే చూస్తున్నామని బాధపడ్డారు. దీనికి కారణం మనా జీవన శైలి లో మార్పు రావడం వల్ల ఇన్ని రోగాలు వచ్చాయని అన్నారు. సహజంగనే వాతావరణంలో మార్పులు రావడం వల్ల జలుబు తల నొప్పి శ్వాస కోశ సంబంధమైన వంటి వ్యాధులు రావడం సాధారనణం అని వాటిని ప్రమాదకరమైనవిగా చూడవద్దు కాస్త జాగ్రత్తగా ఉండడం వల్ల ఎటువంటి సమస్యా ఉండదు సహజంగా మనలో మనో ధైర్యం కోల్పోవడం వంటి సమస్యల వల్ల మనం మరిన్ని జబ్బులు గురైయ్యే అవకాశం ఉందని తెలిపారు. మన ఆయుర్వేదం ఎంతో మొండి దీర్ఘకాలిక వ్యాధులకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని, ప్రకృతిలో చెట్లు మొక్కలు నుండి ఎన్నో ఔషధలు మానవ దీర్ఘకాలిక వ్యాధులను నయం చేసే గుణం ఉందని, ప్రతి ఒక్కరూ మన ఆయుర్వేద విది విదానాలను పాటించాలని ఆయురా ఆరోగ్యాలతో ఉండాలనీ తెలిపారు.

# అధికారులు వారికి కేటాయించిన గ్రామాల్లో పర్యటించాలి, పర్యవేక్షించాలి

**- సమీక్ష సమావేశంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా:**



రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్టు1, (నిజం చెపుతాం)ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన గ్రామాల్లో పర్యటించాలని, నిత్యం పనులను పర్యవేక్షించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని కాన్ఫరెన్స్ హాలులో ఆయా శాఖల ఉన్నతాధికారులతో కలెక్టర్ గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక అధికారులు క్రమం తప్ప కుండా వారికి కేటాయించిన గ్రామాల్లో పర్యటించాలని ఆదేశించారు. ప్రతి శుక్రవారం డ్రై డే గా పాటించాలని, ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్త వేరు చేసి ఇచ్చేలా అవగాహన కల్పించాలని సూచించారు. వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటి సంరక్షించాలని, ఆయా శాఖలకు కేటాయించిన లక్ష్యాన్ని చేరుకోవాలని పిలుపునిచ్చారు. అన్ని శాఖల అధికారులు తమ కార్యాలయాలు శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని, వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నీటిని కచ్చితంగా క్లోరినేషన్ చేయించాలని, నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జడ్పీ సీఈవో ఉమారాణి, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవో లు రమేష్, రాజేశ్వర్, డీ ఆర్డీఓ శేషాద్రి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, డీపీఓ వీర బుచ్చయ్య, జిల్లా వైద్యాధికారి వసంత రావు, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు లావణ్య, అన్వేష్, ఎస్డీసీ రాధాభాయ్, ఎస్సీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, జిల్లా వెటర్నరీ అధికారి, డీఏఓ భాస్కర్, మిషన్ భగీరథ ఈఈలు విజయ్ కుమార్, జానకి, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ లో రాష్ట్ర ఆటో డ్రైవర్ల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



జనగాం జిల్లా ఆగస్టు 1( నిజం చెప్పుతా %శీ%): జె ఎ డి యు జండా ఆవిష్కరించిరాష్ట్రంలో ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించడం కోసం ఆటో డ్రైవర్ల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని జేర్పుతుల కుమార్ ఈ సందర్భంగా అన్నారు ఆటో డ్రైవర్ల సమస్యలపై జనగామ జిల్లా అడిషనల్ కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జె ఎ డి యు వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా నాయకులు

# మహిళలు స్వీయ రక్షణ విధానాలు నేర్చుకోవాలి

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్:**




తంగళ్లపల్లి, ఆగస్టు1, (నిజం చెపుతాం)మహిళలు, విద్యార్థినీలు స్వీయ రక్షణ విధానాలు నేర్చుకోవడం ద్వారా ఆపద సమయాలలో తమను తాము రక్షించుకోవచ్చని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ అన్నారు. జిల్లాలోని మహిళలకు, విద్యార్థినిల రక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తూ గత సంవత్సరం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ జ్వాల (సెల్ఫ్ డిఫెన్స్)తో జిల్లాలో ఉన్న అన్ని పాఠశాలలో సుమారు 2000 మందికి పైగా శిక్షణ ఇవ్వడం జరిగిందని, మరల ఆపరేషన్ జ్వాల -2 పేరుతో సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, అందులో భాగంగా గురువారం తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలోని మోడల్ స్కూల్లో ఏర్పాటు చేసిన ఆపరేషన్ జ్వాల -2 ప్రారంభ కార్యక్రమనికి ఎస్పీ అఖిల్ మహాజన్ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రస్తుత రోజులలో మహిళలకు స్వీయ రక్షణ చాలా అవసరమని, జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ జ్వాల పేరుతో సెల్ఫ్ డిఫెన్స్ కు అధిక ప్రాధాన్యత ఇస్తు జిల్లాలో ఉన్న పాఠశాలలు, కళాశాలల్లో సెల్ఫ్ డిఫెన్స్ పై అనుభవం కలిగిన శిక్షకులచే శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసి గత సంవత్సరం సుమారుగా 2000 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని, ఈ కార్యక్రమానికి మంచి స్పందన రావడంతో ఈ సంవత్సరం ఆపరేషన్ జ్వాల -2 పేరుతో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసి అన్ని పాఠశాలలో, కళశాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇలాంటి సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణలు వలన విద్యార్థినీలు ఆపద సమయాలలో ధైర్యంగా సమస్యలు ఎలా ఎదుర్కొవ్వలో ఉపయోగ పడతాయని, కేవలం ఆకతాయిల బారి నుండే కాకుండా చైన్ స్నాచింగ్, మహిళలపై లైంగిక దాడులు జరిగే క్రమంలో వారిని సమర్ధవంతంగా తిప్పి కొట్టడం లాంటి టెక్నిక్స్ నేర్పించడం జరుగుతుందన్నారు. తెలంగాణ పోలీసులు మహిళలు, విద్యార్థినీల భద్రత, వారి రక్షణ కోసం నిరంతరం పని చేస్తున్నాయని, షీ టీమ్ పోలీసులు జన సంచారం అధికంగా ఉండే ప్రాంతాలు, బస్ స్టాండ్స్, తదితర ప్రాంతాలలో సివిల్ దుస్తులతో సంచరిస్తూ ఆకతాయిల బారి నుండి రక్షణ కల్పించే విధంగా పని చేస్తున్నారని తెలిపారు. మహిళలూ,విద్యార్థినులు ఏలాంటి వేధింపులకు గురైన నిర్భయంగా ముందుకు వచ్చి జిల్లా షీ టీమ్ కి గాని డయల్ 100 కి సమాచారం అందించి సమస్యను పరిష్కరించుకోవాలని అన్నారు. యవత, విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా మంచిగా చదువుకొని ఉన్నత లక్షలను సాధించాలన్నారు. మత్తు పదార్థాలకు మానసిసంగా బానిస కావడం ద్వారా అనుకోకుండా నేరాలు చేసే అవకాశం ఉంటుందని, యువత విద్యార్థులు గంజాయి, మత్తు పదార్థాలను తరిమి కొట్టడంలో భాగస్వామ్యం కావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిఐ మొగిలి, ఎస్ఐ సుధాకర్, ఆదర్శ పాటశాల ఉపాధ్యాయ బృందం, కరేట్ శిక్షకులు, విద్యార్థులు తధితరులు పాల్గొన్నారు.

# సీఎం డిప్యూటీ సీఎంపై చేసిన ఆరోపణలను విరమించుకోవాలి



**- సరూర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు.**

మహేశ్వరం, ఆగస్టు 1 నిజం, న్యూస్ ప్రతినిధి:తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కపై నిరాధారమైన ఆరోపణలు చేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తక్షణమే మేషరతుగా క్షమాపణలు చెప్పాలని సరూర్ నగర్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బేర బాలన్న, శంకర్ యాదవ్, నల్లంకి ధనరాజ్ లు అన్నారు. గురువారం సరూర్ నగర్ పట్టణ కేంద్రంలో వందలాదిమంది మహిళలు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అరుణమ్మ, సంగీత సుశీల, శ్రావణి, రోజాల ఆధ్వర్యంలో సబితా ఇంద్రారెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసి ఆమెకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో సబితా ఇంద్రారెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కను సీఎల్పీ లీడర్ గా కాకుండా అడ్డుకున్నారని వారు ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్నతమైన పదవులను అనుభవించి కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసి కెసిఆర్, కేటీఆర్ తో మంత్రి పదవి కోసం ఒప్పందం చేసుకొని అటు కాంగ్రెస్ పార్టీకి, ఇటు దళిత సమాజానికి తీవ్ర అన్యాయం చేసిందని వారు మండిపడ్డారు. మహేశ్వరం నియోజకవర్గాన్ని మహానగరం గా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి జరుగుతుంటే చూసి ఓర్వలేకనే రాజకీయ కక్షతో నిండు అసెంబ్లీ సమావేశంలో అవాక్కులు చవాకులు మాట్లాడుతున్నారని వారు తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం లో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ కి శంకుస్థాపన సీఎం రేవంత్ రెడ్డి చేస్తుండటంతో ప్రజలకు ముఖం చూపెట్టలేకనే రాజకీయ డ్రామాలకు తెరలేపుతున్నట్లు వారు ఆరోపించారు. రోజురోజుకు మహేశ్వరం నియోజకవర్గంలో పట్టు కోల్పోతున్నామని గ్రహించి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి రాజకీయాలు చేస్తున్నారని వారు పేర్కొన్నారు. గతంలో సరూర్ నగర్ డివిజన్ లో మహిళా అని చూడకుండా దేవుని మీద 12 కేసులు పెట్టించిన మాట మర్చిపోయారని వారు గుర్తు చేశారు. ఇప్పటికైనా మాటిమాటికి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పై ఆరోపణలు మానుకొని నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించాలని వారు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యు ఐ ఉపాధ్యక్షుడు చింతకింది రంజిత్, నాయకులు కిషోర్, సంతోష్, ఇమ్రాన్, యూనస్, అఫ్జల్, చిన్న ముదిరాజ్, నయీమ్, షఫీ, నాగరాజు, సూర్య పాల్ పుష్ప నర్సింగ్, శ్రావణి, మాణిక్యమ్మ, స్వరూప, అలివేలు, రజియా బేగం పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# ఉప్పల్ సిఐ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎలక్షన్ రెడ్డిని సన్మానించిన బి ఆర్ ఎస్ నాయకులు




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 1,( నిజం న్యూస్ ) గురువారం ఉప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎలక్షన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి అభినందించిన ఉప్పల్ బిఆరెస్ నాయకులు, ఈ సందర్భంగా పిల్లి నాగరాజు మాట్లాడుతూ ఉప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎలక్షన్ రెడ్డి ఉప్పల్లో పలు ఏరియాలలో ప్రజలు భయభ్రాంతులను మర్చిపోయి హాయిగా ఉంటున్నారని, ప్రతి విషయంలోనూ చట్టరీత్యా చర్యలు తీసుకొని, ఉప్పల్ భగయత్ లో గంజాయి బ్యాచ్తో, డ్రంక్ అండ్ డ్రైవ్, ఫ్రెండ్లీ పోలీస్ పోలీస్ పబ్లిక్ తో మమేకమై ఉప్పల్ పట్టణ ప్రజలకు సేవలు అందిస్తున్నందుకు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎలక్షన్ రెడ్డి ని అభినందిస్తున్నామని అన్నారు, ఈ కార్యక్రమంలో మేకల హనుమంత్ రెడ్డి , పిల్లి నాగరాజు , రాజవర్ధన్ గుప్తా , గోనె అర్జున్ రెడ్డి , రంగభాస్కర్ గౌడ తదితరులు పాల్గొన్నారు.

# 30 సంవత్సరాల కళ నెరవేరిన వేళ



మాద్గుల ఆగస్టు 01(నిజం చెపుతాం): ఎస్సీ ఉప కులాల వర్గీకరణకు సుప్రీంకోర్టు గురువారం తీర్పు అనుకూలంగా ఇవ్వడంతో తీర్పును గౌరవించి తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే అమలు చేస్తామని అసెంబ్లీలో గురువారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రకటించడం పట్ల మాడ్గుల మాజీ ఉపసర్పంచ్ మిద్దె రాములు,మండల రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్,ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడుజడల అంజయ్య, బావండ్లపల్లి నరసింహ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన గురువారం నిజం న్యూస్ తో మాట్లాడుతు 30 సంవత్సరాల పోరాట ఫలితంగానే వర్గీకరణకు సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడంతో ఆ తీర్పును తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గౌరవించి తక్షణమే అమలు చేస్తానని అసెంబ్లీలో గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడంతో మాడ్గుల మండల రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్ హర్షం వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్యే సబితమ్మ జోలికి వస్తే సహించేది లేదు

**- టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆంగోతు రాజు నాయక్.**



మహేశ్వరం, ఆగస్టు 1 నిజం, న్యూస్ ప్రతినిధి:ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి జోలికొస్తే సహించేది లేదని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆంగోత్ రాజు నాయక్ అన్నారు. గురువారం మహేశ్వరం మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్నారనే సమాచారంతో మహేశ్వరం పోలీసులు అక్కడికి చేరుకొని వారిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ.. ప్రజా పాలనలో దౌర్జన్యాలు, అరాచకాలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయని ఆయన అన్నారు. ఒక మహిళ ఎమ్మెల్యే అని చూడకుండా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సంక్షేమ కార్యక్రమాలను గాలికి వదిలేసి నాయకుల పైన ఎదురుదాడికి దిగుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే పై చేసిన వ్యాఖ్యలను సీఎం రేవంత్ రెడ్డి ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సహకార బ్యాంకు వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, మహేశ్వరం గ్రామ శాఖ అధ్యక్షుడు దుద్దు కృష్ణ యాదవ్, మాజీ సర్పంచ్ మెగావత్ రాజు నాయక్, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ అలీ, నాయకులు దేవ్లా నాయక్, అంబయ్య యాదవ్, రవీందర్ నాయక్, వెంకటేష్ యాదవ్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

**తుక్కుగూడలో..**

సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ముందు జాగ్రత్తగా తుక్కుగూడ టిఆర్ఎస్ పార్టీ నాయకులను పహడి షరీఫ్ పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు సామేల్ రాజు, కౌన్సిలర్ బాదావత్ రవి నాయక్ మాట్లాడుతూ.. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని వారు అన్నారు. సబితా ఇంద్రారెడ్డికి న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుచ్చిరెడ్డి, ప్రవీణ్, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను సన్మానం చేసిన..శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి,01 ఆగష్టు ( నిజాం చెపుతాం ) :- బదిలీ లో భాగంగా వేరే స్కూళ్లకు వెళ్తున్న ఉపాధ్యాయులకు శేరిలింగంపల్లి డివిజన్ లోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వీడ్కోలు సన్మాన మరియు నూతనంగా విచ్చేసిన ఉపాధ్యాయులను స్వాగతిస్తూ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం బృందం ఆహ్వానానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం స్కూల్ హెచ్ఎం కార్పొరేటర్ ని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. బదిలీ అయిన ఉపాధ్యాయులను మరియు నూతనంగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను స్వాగతిస్తూ కార్పొరేటర్ సత్కరించారు. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ..పాఠశాలలో ఉపాధ్యాయ వృత్తిలో భాగంగా విధులు నిర్వహిస్తూ విద్యార్థులకు విద్యాబోధన చేసి ఎంతోమంది విద్యార్థులను ఆదర్శంగా తీర్చిదిద్దారని, ఇప్పుడు ఉద్యోగ బదిలీలలో భాగంగా ఇక్కడి నుంచి బదిలీ కావడం చాలా బాధాకరమన్నారు. వారు ఎక్కడ పని చేసిన విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేస్తూ ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండాలని, పని చేసే పాఠశాలలో మంచి పేరు తెచ్చుకోవాలని కోరుతున్నామన్నారు. నూతనంగా పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులకు కార్పొరేటర్ స్వాగతం పలికారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు వినయ విధేయత కూడిన విద్యాబుద్ధులు చెప్పి వారి ఎదుగుదలకు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు బాగా చదువుకుని పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు మహేందర్ రెడ్డి, శివకుమార్, పరమేష్, చంద్ర ప్రణేష్ రెడ్డి, బలరాం, రాజయ్య, అనంతయ్య, గోపాల్, వెంకటరామిరెడ్డి, యాదమ్మ, షమీం, శారద, స్వర్ణలత, భాగ్యలక్ష్మి రవి యాదవ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ్ వాది పార్టీ మహేశ్వరం గ్రామ శాఖ అధ్యక్షునిగా అల్లే నరసింహ నియామకం



మహేశ్వరం, ఆగస్టు 1 నిజం, న్యూస్ ప్రతినిధి: మహేశ్వరం సమాజ్ వాది పార్టీ గ్రామ శాఖ అధ్యక్షునిగా అల్లే నరసింహ నియమితులయ్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని సమాజ్ వాది పార్టీ మండల అధ్యక్షుడు కాకి అజయ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని ఆయన అందుకున్నారు. సమాజ్ వాది పార్టీ మహేశ్వరం గ్రామ శాఖ అధ్యక్షునిగా నన్ను ఎన్నుకున్నందుకు రాష్ట్ర కార్యదర్శి కటికల శ్రీహరి ముదిరాజ్, మండల అధ్యక్షుడు కాకి అజయ్ ఇతర కార్యవర్గ సభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. సమాజ్ వాది పార్టీ నీ మహేశ్వరంలో బలోపేతం చేసే దిశగా కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# బదిలీపై వెళ్తున్న మాడ్గుల కార్యదర్శి జంగయ్య కు ఘనంగా సన్మానం



మాడ్గుల ఆగస్టు 01(నిజం చెపుతాం): మాడ్గుల మండల కేంద్రంలో విధులు నిర్వహించిన పంచాయతీ కార్యదర్శి జంగయ్య బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన పంచాయతీ కార్యదర్శి ఎండి వజీద్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు శాలువాతో ఘనంగా సన్మానించారు. గురువారం గ్రామపంచాయతీ కార్యాలయంలో తాజా మాజీ ఉపసర్పంచ్ మిద్దె రాములు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మసన విష్ణు తదితరులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో జెల్ల యాదయ్య,అంబల్ల కృష్ణయ్య,అన్నే పాక జంగయ్య, అజ్మద్దీన్, అన్నేపాక లవ కుమార్, అన్నేపాక మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మరో మహానగరంగా మహేశ్వరం

**- ఎయిర్ పోర్ట్ నుండి కందుకూరు వరకు మెట్రో రైల్ పరుగులు.**
**- మూడు నెలల్లోనే రీజినల్ రింగ్ రోడ్ పనులు ప్రారంభం.**
**- ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా తెలంగాణ.**
**- స్కిల్ డెవలప్ మెంట్ యూనివర్సిటీ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి.**



మహేశ్వరం, ఆగస్టు 1 నిజం, న్యూస్ ప్రతినిధి :ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల పరిధిలోని మీర్ ఖాన్ పేట్ లో స్కిల్ డెవలప్ మెంట్ యూనివర్సిటీకి సహచర మంత్రులతో కలిసి ఆయన భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగాలు కల్పించడంలో ఈ స్కిల్ డెవలప్ మెంట్ యూనివర్సిటీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అన్నారు. కందుకూరు ప్రాంత అభివృద్ధికి పెద్దపీట వేయడమే తన లక్ష్యమని ఆయన అన్నారు. ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని మరింత గొప్పగా తీర్చిదిద్దాలనే ఆశయం తో ముందుకు సాగుతున్నామని ఆయన తెలిపారు. యువతకు విద్యతోపాటు నైపుణ్యాలు కలిగించడం కోసమే ఈ స్కిల్ డెవలప్ మెంట్ లో ఏర్పాటు చేస్తున్నామని ఆయన వివరించారు. ఆయకట్టల పైన ఉన్న పంటలు పండుతున్నా యంటే కాంగ్రెస్ ప్రభుత్వం చలువనేనని ఆయన వివరించారు. గోదావరి జలాలను హైదరాబాద్ మహానగరానికి తెచ్చిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాంతాన్ని మెడికల్ హబ్ గా, ఎడ్యుకేషన్ హబ్ గా, వాణిజ్య హబ్ గా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నామని ఆయన అన్నారు. లక్షలు కోట్లు పెట్టి చదివిన స్కిల్ నైపుణ్యాలు లేకపోతే ఉద్యోగాలు రాకపోవడం జరుగుతుందని ఆయన అన్నారు. యువత భవిష్యత్తు కోసమే స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ నుండి మెట్రో రైల్ ని కందుకూరు మండల పరిధిలోని బేగర్ కంచ వరకు పరుగులు పెట్టిస్తామని ఆయన అన్నారు. ప్రజల బాగోగుల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఆయన అన్నారు. స్థానిక ప్రజల సహకారంతో కందుకూరు ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. నాలుగు సంవత్సరాలలోపు స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీని ఎంతో అత్యాధునికంగా అభివృద్ధి చేసి నిర్మిస్తామని ఆయన అన్నారు. యువత భవిష్యత్తు కోసం పక్క ప్రణాళికతో ముందుకు వెళుతున్నామని ఆయన అన్నారు. రంగారెడ్డి జిల్లాతో పాటు చుట్టుపక్క జిల్లాల అభివృద్ధి కోసం రీజనల్ రింగ్ రోడ్డును అతి తొందర్లోనే పనులు ప్రారంభించి, ఈ రంగారెడ్డి జిల్లా ప్రాంత భూముల విలువలు పెంచేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్, ప్రకాష్ గౌడ్, కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎమ్మెల్సీలు పట్నం మహేందర్ రెడ్డి, బల్మూరు వెంకట్, మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, కోదండ రెడ్డి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక, రంగారెడ్డి జిల్లా మాజీ జెడ్పి చైర్పర్సన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి, బడంగ్ పేట్ నగర మేయర్ చిగురింత పారిజాత నర్సింహ్మారెడ్డి, ఐటీ ప్రిన్సిపాల్ సెక్రటరీ జయేష్ రంజన్ వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం





చేవెళ్ల, ఆగస్టు 01 (నిజం న్యూస్) : మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు అసెంబ్లీలో చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బీఆర్ఎస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలోని జాతీయ రహదారిపై బైఠాయించి బీఆర్ఎస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేసి దిష్టిబొమ్మను దహనం చేశారు. నిరసనకు దిగిన బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం పలువురు బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. భారతదేశంలో ఎంతో గౌరవించే ఆడబిడ్డలను నిండు అసెంబ్లీలో అవమానపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలు భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆడబిడ్డలను అవమానించిన వారికి వారి ఉసురు తప్పకుండా తాకుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని అసెంబ్లీ సాక్షిగా సబితా ఇంద్రారెడ్డికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. క్షమాపణ చెప్పే వరకు బీఆర్ఎస్ పార్టీ పక్షాన తమ పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ చేవెళ్ల మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, కనీస వేతనాల సలహా మండలి మాజీ చైర్మన్ పులిమామిడి నారాయణ, బీఆర్ఎస్ నాయకులు దేశమొళ్ళ ఆంజనేయులు, మంగలి బాల్ రాజ్, అంజన్ గౌడ్, వీరాంజనేయులు, ఎల్లయ్య, చందు, కర్నే శివప్రసాద్, మంగలి యాదగిరి, నరేందర్ రెడ్డి, శేరి రాజు, నాగేశ్వర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కొత్త కాపు ప్రభాకర్ రెడ్డి, సురేందర్, భాను తేజ, రాఘవేందర్ రెడ్డి, దండు సత్యం, ఆరిఫ్ మియా, శేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజు, కుమార్, అబ్దుల్ గని, బేగరి నర్సిములు, పృథ్వీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డలపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా బిఆర్ఎస్ కార్యకర్తల రాస్తారోకో



దమ్మపేట ఆగస్ట్ 01(నిజం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల నాయకులు సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ మహిళా శాసనసభ్యులు సబిత ఇంద్రారెడ్డి,సునీత లక్ష్మారెడ్డి పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన నీచమైన వ్యాఖలకు ఈరోజు దమ్మపేట మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మందలపల్లి రింగు సెంటర్ వద్ద హైవే రోడ్ బ్లాక్ చేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ మహిళా శాసనసభ్యులను అగౌరపరిచేలా మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.అనంతరం బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు గారు మరియు అశ్వారావుపేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మాజీఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆదేశాలతో మండలంలోని అన్ని గ్రామాల్లో పట్టణాల్లో పారిశ్యుద్ధ పనులు చేపట్టాలని,అలాగే పంచాయతీలకు రావాలిసిన నిధులను వెంటనే విడుదల చేయాలని,అలాగే పంచాయతీ కార్మికులకు పెండింగులో వున్న జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మెమొరాండం ని ఎంపీడీఓ కు అందజేసారు.మండల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మాజీ జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు రావు జోగేశ్వరరావు,మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దొడ్డా రమేష్,వైస్ ఎంపీపీ ధారా మల్లిఖార్జునరావు,నియోజకవర్గ నాయకులు సోయం వీరభద్రం,మండల నాయకులు అంకత ఉమమహేశ్వరావు,రావుల శ్రీనివాసరావు,చీకటి రామయ్య,కుకలకుంట రవి,మాజీ సర్పంచ్ లు ఊయ్యాల వెంకటేశ్వరావు,తోట రాజు,పాశం ప్రసాద్,మండల ఉపాధ్యక్షుడు గాజుబోయేన యేసు బాబు,ఎస్సీ సెల్ అధ్యక్షులు రావూరి వీరయ్య,కో ఆప్షన్ ఎంపీటీసీ బూడె,మండల మైనారిటీ సెల్ నాయకులు అబ్దుల్ జిన్నా ,మండల యువ నాయకులు పాకనాటి శ్రీను,నాగేంద్ర,ప్రసాద్,బండారుపల్లి ప్రసాద్,కవులూరి నాగయ్య,వాడపల్లినని,ధనరాజు,వెంకటరామయ్య,గోవిందరావు,మడిపల్లిపోలారావు,మహేష్,పుల్లారావు,నరేంద్ర,నాగరాజు ,బుక్యా రాజు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయురాలిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు




దమ్మపేట ఆగస్ట్ 01(నిజం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం ఆర్లపెంట గ్రామంలో తోలెం వరుణ్ అనే 2వ తరగతి విద్యార్థి ఇటీవల పాఠశాల కు వెళ్లిన సమయంలో మూత్ర విసర్జన కొరకు వెళ్లి ప్రమాదావశాస్తూ సీతారామప్రాజెక్ట్ కాలువలో పడి మృతి చెందిన సంగతిపై దమ్మపేట ఎంఈఓ కీసర లక్ష్మి నివేదిక ఇచ్చిన నేపథ్యంలో డీఈఓ శ్రీనివాచారి అక్కడ ఎస్జీటీ గా పనిచేస్తున్న వి. సంధ్యారాణి ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు.

# సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

**- తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ...**



మాడ్గుల ఆగస్టు01( నిజం చెపుతాం):ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ అంశంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల నాగేందర్ మాదిగ అన్నారు.గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో మహనీయులు అంబేద్కర్,జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతు గత 30 ఏళ్లుగా మాదిగ,మాదిగ ఉప కులాల ప్రజలు న్యాయమైన ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ కోసం పోరాటం చేశారని గుర్తు చేశారు.ఎస్సీ వర్గీకరణ కోసం జరిగిన పోరాటంలో అమరులైన, అమరవీరుల త్యాగాలు వేల కట్టలేని అని కొనియాడారు.సుప్రీంకోర్టు తీర్పును మాదిగ,మాదిగ ఉపకులాల విజయంగా పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో సుప్రీం తీర్పును అనుసరించి వర్గీకరణ ఫలాలు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభ సాక్షిగా ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం నేతలు వల్దాస్ ప్రవీణ్, శ్రావణ్ వల్లపట్ల రవి, నాగరాజు,వెంకన్న,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్ నిర్లక్ష్యం ఓ నిండు ప్రాణం బలి...



పటాన్ చెరు ఆగస్టు 01 (నిజం చెపుతాం) క్రేన్ ఆపరేటర్ నిర్లక్ష్యం వల్ల ఒకరు దుర్మరణం చెందిన ఘటన గురువారం పటాన్ చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ప్రత్యక్ష సాక్షులు, పటాన్ చెరు పోలీసుల కథనం ప్రకారం గురువారం ఉదయం 11.15 గంటల సమయంలో హైపర్ మార్ట్ లో విధులు నిర్వహించే ఇద్దరు మహిళలు హైపర్ మార్ట్ ఎదురుగా నడుచుకుంటూ వెళుతున్న క్రమంలో వెనక నుండి వచ్చిన క్రేన్ (ఏపీ 28 బిఎన్ 3860) అదుపుతప్పి ఒక్కసారిగా ఆ ఇద్దరి మహిళల మీదికి దూసుకెళ్లింది. ఈ ఘటనలో సంగారెడ్డి కి చెందిన అఖిల (20) అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. ప్రమాదాన్ని పసిగట్టిన మరో మహిళ అప్రమత్తం అవ్వడంతో త్రుటిలో ప్రమాదం తప్పించుకున్నారు. సమాచారం అందుకున్న పటాన్ చెరు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పటాన్చెరులోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# శ్రీ జగదాంబికా మహంకాళి (ఎల్లమ్మ తల్లి) అమ్మవారికి 8వ పూజ...



గండిపేట్, ఆగస్టు 1(నిజం చెపుతాం): చారిత్రాత్మకమైన గోల్కొండ కోట శ్రీ జగదాంబిక మహంకాళి (ఎల్లమ్మ తల్లి) అమ్మవారికి ఎనిమిదవ పూజ ఘనంగా జరిగింది. బోనాల జాతరలో భాగంగా అమ్మవారికి తొమ్మిది పూజలు కొనసాగుతాయి. అందులో గురువారం ఎనిమిదవ పూజ కావడంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మహిళలు బోనాలను సమర్పించారు. కాగా ఉదయం ఆలయ కమిటీ చైర్మన్ అరవింద్ మహేష్ కుమార్ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి అమ్మవారికి తొట్టెల ఊరేగింపు తో పాటు భక్తులు బోనాలను సమర్పించారు. కాగా శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయంలో పూజారి సాయిబాబా చారి, శ్రీకాంత్ చారి, సురేష్ చారి, ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోల్కొండ కోటకు వచ్చిన భక్తులకు మంచినీటి సదుపాయాన్ని కల్పించినట్లు జలమండలి అధికారి నర్సింగరావు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దశ దిన ఖర్మలకు బి ఆర్ ఎస్ పార్టీ 50కె జి లబియ్యంవితరణ



పినపాక రిపోర్టర్ ఉమా ఆగష్టు 01(నిజం చెపుతాం )భద్రాద్రి కొత్తగూడెంజిల్లాపినపాకమండలం పొట్లపల్లి గ్రామం లో గత కొన్ని రోజుల క్రితం పొట్లపల్లి పెద్ద వాగులో పాయం నగేష్ చేపల వెళ్లి ప్రమాదం శాతం వాగులోపడిపోయిచనిపోవడం జరిగింది, ఈ రోజు వారి యొక్క దిశ దిన కర్మలకు 50కేజీ ల బియ్యం పొట్లపల్లి పంచాయతీ %దీ=ూ% పార్టీ నాయకులు వితరణ గా ఇవ్వడం జరిగింది, ఈ యొక్క కార్యక్రమం లో, పూనెం వెంకట్ నర్సయ్య,చర్పవెంకన్న, పడిగానగేష్,బడేకృష్ణ,పవన్,శరత్ తదితరులు పాల్గొన్నారు,

## బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్యం పై పంచాయతీ అధికారులకు మెమోరాండం



పినపాక రిపోర్టర్ ఉమా జులై 01(నిజం చెపుతాం )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం గడ్డంపల్లి గ్రామం ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు అవుచున్నా గ్రామాలలో ప్రజాపాలన పేరుతో పాలనను గాలికి వదిలి ప్రయాణం చేస్తుంది ఇప్పటి వరకు గ్రామాలలో మున్సిపాలిటీ బస్తీలలో ఎక్కడి చెత్త అక్కడే పేరుకు పోయింది కనీసం వర్షాకాల సీజన్ లో కనీసం తుఫాను వలన బురద పేరుకు పోతే అక్కడ బురద నీళ్లు బావులలోకి వెళ్లి నీళ్లు కలుషితం అయితే బ్లీచింగ్ చల్లే పరిస్థితి లేదు ఇటువంటి కలుషిత నీళ్లు త్రాగడం వలన విష జ్వరాలు మలేరియా డెంగీ చికెన్ గున్యా లతో పాటు డయేరియా లాంటి అంటువ్యాదులు ప్రబలే ప్రమాదం ఉన్నందున మనం ప్రజల పక్షాన పోరాటానికి బి ఆర్ ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపు మేరకు గ్రామ పంచాయితీలలో పంచాయితీ ఆఫీసు ముందు ధర్నా నిర్వహించి సెక్రెటరీకి మరియ అధికారులకు మెమోరాండం ఇవ్వడం జరిగింది గ్రామాలలో స్థానిక నాయకులు అదే విదంగా నాయకులు నాయకత్వం వహించి అందరి సంతకాలతో మెమోరాండం సమర్పించాము 1. పేరుకుపోయినచెత్తాచెదారం వెంటనేతొలగించాలి2. ?గ్రామాలు / బస్తీలలో బురద పేరుకు పోయినకలుషితమైనప్రాంతాలలోబ్లీచింగ్వెంటనేచల్లిశు భ్రపర్చాలి3. ?వీధిదీపాలు వెంటనేవేయించాలి4. ?గ్రామాలకురావలసినబకాయిలనువెంటనే విడుదల చేయాలి 5. ?గ్రామ పంచాయితీవర్కర్లపెండింగ్జీతాలువెంటనే విడుదల చేయాలని %దీ=ా%పార్టీ డిమాండ్చేస్తుంది ఈ కార్యక్రమం లో సర్పంచ్ కలి వేటి సునీల్ కలివేటి రాము రేగా భద్రయ్య పడిగా అశోక్ రేగా వెంకటేశ్వర్లు కలివేటి సుమన్ పాల్గొన్నారు

## ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల నిరంతర పోరాటం, అనుకూలమైన తీర్పు



బోనకల్,ఆగస్టు1 నిజం చెపుతాం మంద కృష్ణ మాదిగ ఎస్సీలుగా ఉన్నటువంటి ఉమ్మడి రిజర్వేషన్లను వర్గీకరణ చేయాలని లక్ష్యంతో గత 30 సంవత్సరాల నుండి అలుపెరుగని పోరాటం కొనసాగిస్తున్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం వివిధ రూపంలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలపై వర్గీకరణను డిమాండ్ తో ప్రభుత్వాలు వివిధ కమిషన్లు వర్గీకరణకు అనుకూలత తెలపటం అయినా ప్రభుత్వాలు అమలులో నిర్లక్ష్యాలు వహించడం కృష్ణ మాదిగ తీవ్రమైన ఉద్యమాన్ని ఉద్యమా రూపంలో పోరాటం చేసి, ఎస్సీ వర్గీకరణ అంశం సుప్రీం కోర్టులో ఉండటం ఆ యొక్క అంశం ఏడుగురు సభ్యులు గల తీర్పు ఎస్సీలు ఎస్టీలు వర్గీకరణకు వర్గీకరణను రాష్ట్రాలు చేసుకోవచ్చు అనుకూలమైన తీర్పురావడంతో, ఎమ్మార్పీఎస్ శ్రేణులు బోనకల్ మండల పరిధిలో మందకృష్ణ మాదిగ కు పాలాభిషేకం నిర్వహించి టపాసులు పేల్చి హార్షం వ్యక్తం చేయడం జరిగింది. ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల నిరంతర పోరాటం అనుకూలమైన తీర్పురావటం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి చిలక నాగరాజు మాదిగ,జిల్లా సీనియర్ నాయకులు తాటికొండ వెంకటరత్నం మాదిగ,కోట హనుమంతరావు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తోటపల్లి చిన్న సైదులు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి బలవంతపు నరసింహారావు మాదిగ,మర్రికంటి గంగాధర్ మాదిగ, మండల నాయకులు మంద అశోక్ మాదిగ, మర్రి కరణం మాదిగ,వేల్పుల అర్జున్, తాళ్లూరి ప్రకాశం, పాటిబండ్ల నవీన్ మరియు ఎమ్మార్పీఎస్ శ్రేయోభిలాషులు గద్దల వెంకటేశ్వర్లు, చిలక నాగభూషణం, కోట కొండ, వెంగళ కనకయ్య, తాళ్లూరి సురేష్, తోటపల్లి సాల్మన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితుల సేవలో ఇంద్ర క్రాంతి పదం



**- పునరావాస కేంద్రాలలో వరద బాధితులకు ఆహారాన్ని అందిస్తున్న మహిళా సమాఖ్య సభ్యులు**

భద్రాచలం జులై 1 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఇటీవల గోదారి వరదలతో ముంపు గురైన భద్రాచలం పట్టణంలోని కొత్త కాలనీ ఏఎంసీ కాలనీ వరద బాధితులకు ఇందిరా క్రాంతి పదం మండలం మహిళా సమైక్య సభ్యులు బాసటగా నిలుస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం వరద బాధితులు కేంద్రాలకి తరలించగా రెవిన్యూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ భద్రాచలం పట్టణంలోని రిక్షా కాలనీ మండలం మహిళా సమైక్య సభ్యులు వరద బాధితులకు గత నెల 27 నుండి ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజనం తో పాటు సాయంత్రం భోజన సదుపాయాన్ని కూడా పునరావాస కేంద్ర ఆవరణలోనే నాణ్యమైన భోజనాలను తయారుచేసి వరద బాధితులకు అందిస్తున్నారు. వరద బాధితులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు రెవిన్యూ పంచాయితీ అధికారులతో పాటు సేఫ్ ఉద్యోగులు అంగనవాడి టీచర్లు సమన్వయంతో ప్రతిరోజు పురావస కేంద్రాలను సందర్శించి వరద బాధితులకు కావలసిన అన్ని సదుపాయాలను కల్పిస్తున్నారు. వరద బాధితులకు ఆహారాన్ని అందించే బాధ్యతను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డి ఆర్ డి ఓ అధికారులు మండల మహిళా సమైక్యకు అప్పజప్పటం పట్ల ఇటు వరద బాధితులతో పాటు మండల మహిళ సమైక్య సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బదిలీపై వెళ్తున్న వెటర్నరీ డాక్టర్ రవీంద్ర బూర్గంపహాడ్ ప్రెస్ క్లబ్ మీడియా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం





భద్రాచలం జులై 1 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రికొత్తగూడెంజిల్లా:బూర్గంపాడుమండలంలోగతపదిసం వత్సరాలుగావెటర్నరీ డాక్టర్ గా విధులు నిర్వర్తిస్తూ మండలంలోని రైతులకు, ప్రజలకు వారి పశువుల ఆరోగ్య సమస్యలపై అత్యుత్తమమైన సేవలందించి బదిలీపై వెళ్తున్న డాక్టర్ రవీంద్ర నుగురువారం బూర్గంపాడు ప్రెస్ క్లబ్ మీడియా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని మాట్లాడుతూడాక్టర్ రవీంద్ర బూర్గంపాడు మండలం తో పాటు పాల్వంచ,చర్ల,దుమ్ముగూడెం తదితర మండలాల్లో ఎంతోకాలంగా ఉత్తమమైన సేవలందించారని కొనియాడారు.ఇప్పటివరకు ఎటువంటి రిమార్కులేకుండా ప్రజల్లో గుర్తింపు మంచి పేరును ఆయన సంపాదించుకున్నారని అన్నారు. ప్రతి సంవత్సరం గోదావరి పరివాహక ప్రాంతాల్లోని వరదల సమయంలో సైతం వెటర్నరీ డాక్టర్ రవీంద్ర తన సిబ్బందిని అప్రమత్తం చేస్తూ పశువులకు ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా విధులు నిర్వర్తించారని కొనియాడారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చెన్నం హనుమంతరావు, సెక్రటరీ యడారి శివ, సభ్యులతో పాటు శాలువాతో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన రానున్న రోజుల్లో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు రాజు, పులి రాజు, రాజేష్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, వంశీ, మదర్ ఎన్జీవో మాగంటి వెంకటేశ్వరరావు, సౌత్ ఇండియన్ హెచ్ ఆర్ సి చైర్మన్ రావులపల్లి తిరుపతి, వలదాసు సాలయ్య, జయ, మనీ, కుసుమ, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: ఆగస్టు 1 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం గ్రామపంచాయతీ, మున్సిపాలిటీలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టి అధికారులకు వినతి పత్రాలు అందజేయడం జరిగింది. సమితి సింగారం గ్రామపంచాయతీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాలు మేరకు మణుగూరు జడ్పిటిసి పోశం నరసింహారావు ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టి ఎంపీవో వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో వేల కోట్ల రూపాయలు గ్రామ పంచాయతీలకు వెచ్చించి మౌలిక వసతుల కల్పన, పారిశుద్ధ్యం, వీధిలైట్ల ఏర్పాటు నిత్యం కొనసాగేదని కానీ నేడు ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను గాలికి వదిలేసి ప్రతిపక్షంపై ఆరోపణలు చేయడమే పనిగా పెట్టుకుందన్నారు. ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు గడిచిన గ్రామాల్లో సమస్యలు పరిష్కరించడం లేదని మండిపడ్డారు. పారిశుద్ధ్య పనులు నిర్వహించక దోమలు పెరిగి ప్రజలు మలేరియా, డెంగ్యూ వంటి భయంకరమైన రోగాలతో ఆసుపత్రుల పాలవుతున్నారని ఇది కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరుకు నిదర్శనమని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజా సమస్యలను విస్మరించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా కాంగ్రెస్ నాయకులు అసెంబ్లీలో ప్రతిపక్షం పై తప్పుడు ఆరోపణలతో విరుచుకుపడుతూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని అన్నారు. గ్రామాలలో వీధిలైట్లు ఏర్పాటు చేయకపోవడంతో రాత్రిపూట ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామపంచాయతీ లకు ప్రభుత్వం వీధిలైట్లు కూడా సరఫరా చేయకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందన్నారు. పంచాయతీ కార్మికులకు జీతాలు చెల్లించకపోవడంతో వారు ఆందోళన బాటపట్టారని ఇదే నా ప్రజాపాలన అంటూ ప్రభుత్వం పై మండిపడ్డారు. వెంటనే గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేసి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో దొండేటి మోహన్ రావు, వీరపనేని చెన్నకేశవులు, రామిరెడ్డి, బర్మావత్ నరసింహారావు, కర్ల వెంకన్న,బుద్దుల ప్రసాద్, రాజ్ కుమార్, బీరమ్మ, సూతారి వెంకన్న, ప్రవీణ్, సుజాత, యెగ్గడి నరసింహారావు, లీలావతి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పును స్వాగతిస్తున్నాం

**- దశాబాల పోరాట ఫలితమే సుప్రీం తీర్పు**
**- మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్దెల తిరుమలరావు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: ఆగస్టు1 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు, ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు తీర్పునివ్వడంపై మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్దెల తిరుమలరావు హర్షం వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పును స్వాగతిస్తున్నామన్నారు.తొలుత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ..మాదిగ జే.ఏ.సి.వ్యవస్థాపకులు డా.పిడమర్తి.రవి నాయకత్వంలో అనేక మార్లు ఢిల్లీ కేంద్రంగా పాలకులకు చేరే విధంగా చేసిన నిరసనలు, ఉద్యమాల ఫలితంగా ఈ రోజు సుప్రీం కోర్టులో యస్సి. వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వ చ్చిందన్నారు.తీర్పు సమ న్యాయం, సమ ధర్మంగా ఉందన్నారు. అణగారిన వర్గాలకు న్యాయం చేయాలని చేసిన పోరాటంలో న్యాయం, ధర్మం గెలిచిందన్నారు. ఈ తీర్పు ఒక వర్గానికి వ్యతిరేకం కాదని గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం జరిగిన పోరాటంలో ఎంతో మంది అమరులయ్యారని తెలిపారు. అమరులైన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఎస్సీ వర్గీకరణ కోసం ఏళ్లుగా తెలం గాణ మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో మాదిగ, మాదిగ ఉపకులాల యువకులు దశాబ్దాలుగా పాటు పోరాటం చేశారని తిరుమలరావు గుర్తు చేశారు. దశాబ్దాలుగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం డాక్టర్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో జరిగిన పలు ఉద్యమాలలో ఉద్యమ కణిక ఆరినివ్వలేదన్నారు.మాదిగల చిరకాల స్వప్నం సుదీర్ఘ పోరాటం సుప్రీం కోర్టు తీర్పుతో సఫలమైంద న్నారు.సుప్రీంకోర్టు లో అనుకూల తీర్పు వచ్చిందన్నారు. ఈ తీర్పును ఇచ్చిన రాజ్యాంగ ధర్మాసనానికి ధన్యవాదాలు తెలిపారు.సుప్రీం కోర్టు తీర్పు మాదిగల, ఉప కులాల సంపూర్ణ విజయన్నారు. వర్గీకరణ కోసం సాగిన పోరుబాటలో ప్రాణాలొదిలిన కార్యకర్తలకు ఈ విజయం అంకితం చేస్తున్నట్లు తెలిపారు.ఎస్సీ లకు సంబంధించిన ఉప కులాల జనాభా ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా ఉంటుందని, దానికి అనుగుణంగా ఎస్సీ వర్గీకరణ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కల్పించటం శుభపరిణామన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఆధారంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే వర్గీకరణ ప్రక్రియ ను ప్రారంభించాలని తిరుమల రావు కోరారు.

## ఎస్సీ వర్గీకరణ పై ఆనాడే చంద్రబాబు మద్దతు

**- ఎస్.కె అజీమ్ టిడిపి మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి**



భద్రాచలం జులై 1 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్సీ వర్గీకరణపై ఆనాడే చంద్రబాబు మద్దతు తెలిపారని టిడిపి మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎస్.కె అజీమ్ తెలిపారు. రాజకీయ ప్రత్యర్థులు మాలలను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకున్నా,మొక్కవోని ఆత్మస్థైర్యంతో తను తీసుకున్న వర్గీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకుండా,రాజకీయంగా నష్టం జరిగినా కూడా అదే మాట మీద నిలబడ్డ నిజాయితీ కలిగిన నాయకుడు చంద్రబాబు నాయుడు అని గుర్తు చేశారు.ఎస్సీ వర్గీకరణ అంశం ఈ ఘనత తెలుగుదేశం పార్టీకి నారా చంద్రబాబు నాయుడు దక్కుతుందని,చిరస్మరణీయ పోరాటానికి ఒక సామాజిక వర్గంలో కుమ్ములాటలను అరికట్టి వారి మధ్యన రాగద్వేషాలు లేకుండా ఇటువంటి సాధన మొదలుపెట్టిన చంద్రబాబు నాయుడు మాదిగ సోదరులు ఎల్ల వేళల వెన్నంటి ఉండివారి రాజకీయ అభివృద్ధికి తోడ్పాటు అందించి తోడ్పాటు అందించి రుణం తీర్చుకుంటారని ఆశిస్తున్నట్లు తెలిపారు ఈ ప్రకటన తెలిపిన వారిలో సీనియర్ టిడిపి నాయకులు కొడాలి శ్రీనివాస్ కుంచాల రాజారాం అభినేని శ్రీనివాసరావు ఖమ్మం పాటి సురేష్ కుమార్ కోనేరు రాము తాళ్లూరి చిట్టిబాబు తదితరులు ఉన్నారు.

## అదనపు ఎంపీడీవో గా వివి సుబ్రమణ్య శాస్త్రి బాధ్యతలు



బోనకల్, ఆగస్టు 01, నిజం చెపుతా%శీ%:బోనకల్ మండలం పరిషత్ అదనపు అభివృద్ధి అధికారిగా(ఎంపిడిఓ )మండల పంచాయతీ అధికారి(ఎంపీఓ) గా పనిచేస్తున్న వి వెంకటసుబ్రమణ్య శాస్త్రి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఎంపీడీవోగా విధులు నిర్వహించిన లకావత్ రాజు తన యొక్క పదవి విరమణ దృష్ట్యా తాను వ్యక్తీ గత సెలవులపై వెళ్లడంతో ఎంపీఓ వి సుబ్రహ్మణ్య శాస్త్రిని మండల అదనపు పూర్తిస్థాయి ఎంపీడీవో గా కలెక్టర్ అదనపు బాధ్యతలు అప్పగించారు. నీ విషయం, తెలుసుకున్న ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది హర్షంవ్యక్తంచేశారు, శుభాకాంక్షలు తెలియజేశారు.

## అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముమ్మరంగా సేవా కార్యక్రమాలు



మధిర ఆగస్టు 1 నిజం చెపుతాం అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ట్రై సైకిళ్లను మధిర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయంలో అమ్మ ఫౌండేషన్ చైర్మన్ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి చేతులమీదుగా వికలాంగులకు అందజేశారులి. ఈ సందర్భంగా మల్లు నందిని మాట్లాడుతూ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 18 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు ఆమె తెలిపారు. కరోనా సమయంలో అమ్మ ఫౌండేషన్ మధిర ప్రజలకు అండగా ఉండి నిరుపేదలకు నిత్యవసర సరుకులు అందించడం జరిగిందన్నారు. వికలాంగులకు అమ్మ ఫౌండేషన్ ద్వారా ట్రై సైకిల్ అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో అమ్మ ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మధుర మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ సి సెల్ అధ్యక్షులు ధార బాలరాజు, రంగ బ్రదర్స్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం కొరకు స్థల పరిశీలన



బోనకల్ : ఆగస్టు 1 నిజం చెపుతాం మండల కేంద్రంలోని 117 రైల్వే గేటు పై ప్లై ఓవర్ నిర్మించడంతో బోనకల్ స్టేషన్ లో నివసిస్తున్న ప్రజలతోపాటు ఇటువైపు ఉన్న గ్రామాల ప్రజలు అవతల వైపు ఉన్న ప్రభుత్వ వైద్యశాల, తహసిల్దార్ కార్యాలయం ఎంపీడీవో కార్యాలయం, పలు ప్రభుత్వ కార్యాలయాలకు, ఖమ్మం బస్సు కొరకు వెళ్ళుటకు పలు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా గత కొన్ని రోజుల క్రితం బోనకల్ రైల్వే స్టేషన్ కు తనిఖీల నిమిత్తం వచ్చిన డిఆర్ఎమ్ వారికి బోనకల్ మండల అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో కు రైల్వే అండర్ బ్రిడ్జి కొరకు వినతి పత్రం ఇవ్వడం జరిగినది. దీనిపై స్పందించిన డిఆర్ఎం సంబంధిత అధికారులకు అండర్ బ్రిడ్జి నిర్మాణం పై ప్రతిపాదనలు పంపించవలసిందిగా ఆదేశించగా గురువారం మధిర ఐఓడబ్ల్యు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అధికారులు సర్వే నిర్వహించడం జరిగింది.

## సిపిఐ సీనియర్ నాయకులు ముత్తారెడ్డి గారి అకాల మరణం సిపిఐ పార్టీకి తీరనిలోటు

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: ఆగస్టు 1 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం బిజీ కొత్తూరు గ్రామానికి చెందిన, సిపిఐ మండల సీనియర్ నాయకులు, ఆకిటి ముత్తారెడ్డి మరణించిన విషయం తెలుసుకుని వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి అరుణ పతాకం కప్పి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు, ఈ కార్యక్రమం లో సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు, గణేశుల కోటేశ్వరరావు, సిపిఐ అశ్వాపురం మండలం కార్యదర్శి అనంతనేని సురేష్, సిపిఐ మండల సహాయ కార్యదర్శులు, కమటం సురేష్, దంతాల జగదీష్, దండి నాగేష్,మేలపుర సురేందర్ రెడ్డి, రాయపూడి రాజేష్, ఈనపెల్లి పవన్ సాయి, అక్కినపల్లి నాగేంద్రబాబు, మొండికుంట బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు, సర్వ కృష్ణ, పశుల ప్రభాకర్, ప్రజాప్రతినిధులు,సిపిఐ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా.. ఎన్ నరేంద్ర



చర్ల జూలై 31 (నిజం న్యూస్) సాధారణ చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా. ఎన్. నరేంద్ర మంగళవారం పదవీ బాధ్యతలు చేపట్టారు లైబ్రరీ ఎంగా మీ నవీన్ కామర్స్ అధ్యాపకులుగా జయశ్రీ రికార్డు అసిస్టెంట్ గా ఆర్ గిరిప్రసాద్ నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టారు ఇక్కడ ఎంత కాలం ప్రిన్సిపాల్ గా పనిచేసిన బండి సత్యనారాయణ బదిలీపై వెళ్లారు గతంలో ఎన్ నరేంద్ర ఇక్కడ ఇంగ్లీష్ అధ్యాపకులుగా పనిచేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చర్ల చరిత్రను తెలియజేస్తూ కళాశాలలో అత్యధికంగా ప్రవేశాలను పెంచాలని విద్యార్థులకు నాణ్యత మైన విద్యను అందించాలని సిబ్బందికి సూచించారు కళాశాల అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు